Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| తిరుపతి | సంపుటి : 01 | సంచిక : 251 | శనివారం | మే 30, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| TIRUPATHI | Vol.No : 01 | Issue No : 251 | Saturday | 30 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |


Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## కాలుష్య రహితంగా గోదావరి పుష్కరాలు

- కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి
- స్వచ్ఛ గోదావరిపై జూన్ 25 నాటికి పూర్తిస్థాయి నివేదిక
- అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : 'స్వచ్ఛ గోదావరి- పవిత్ర పుష్కరాల' నేపథ్యంలో అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. - మిగతా 2లో..



# ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్

**18 గిగావాట్లను ప్రధాన గ్రిడ్‌కు కనెక్ట్ చేసేలా సుమారు రూ.22 వేలకోట్లతో ప్రతిపాదనలు**

- ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు త్వరితగతిన చేపట్టాలి
- 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలారైజేషన్
- నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు
- విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి: రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి.. ఆ మేరకు విద్యుత్ నెట్ వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖపై సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ-డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈపీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు.

గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్ ను... అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్ ను ప్రధాన గ్రిడ్ కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. 2 లో



## ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్‌లో రికార్డు వృద్ధి..

- రూ. 91.97 లక్షల కోట్లకు చేరిన ఆస్తులు
- ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్‌లో 20.6 శాతం భారీ వృద్ధి
- రూ. 91.97 లక్షల కోట్లకు చేరిన ఆస్తి-అప్పుల పట్టీ
- దేశీయ పెట్టుబడులు, పసిడి నిల్వలు పెరగడమే ప్రధాన కారణం
- కేంద్ర ప్రభుత్వానికి రూ. 2.87 లక్షల కోట్ల రికార్డు డివిడెండ్

న్యూఢిల్లీ : భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ఆస్తి-అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో వృద్ధి చెందింది. దేశీయ పెట్టుబడులు, పసిడి నిల్వలు, విదేశీ పెట్టుబడులు భారీగా పెరగడంతో, ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్ పరిమాణం 20.6 శాతం పెరిగి రూ. 91.97 లక్షల కోట్లకు చేరింది. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన వార్షిక నివేదికలో ఆర్బీఐ వివరాలను వెల్లడించింది. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో రూ. 2.87 లక్షల కోట్ల డివిడెండ్‌ను ప్రకటించింది.

## చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్

- మహిళా సాధికారతకు టిడిపీ చారిత్రాత్మక నిర్ణయం
- మహిళలను ఓటర్లుగా కాదు... నాయకత్వ శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే కట్టుబడి పనిచేస్తోందని, మహిళలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా చట్టసభల్లో 33 శాతం టికెట్లు కేటాయించాలని మహానాడు వేదికగా పార్టీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. 2 లో..





## మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం

- ఏపీ మంత్రి నారాయణ
- గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయన్న నారాయణ
- 107 మున్సిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడి
- వైసీపీ ప్రభుత్వం 150 లక్షల చెత్తను వదిలిపోయిందని విమర్శ

## ధరల స్థిరీకరణకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది

- బహిరంగ మార్కెట్ ధరలను నిత్యం సమీక్షించేలా సూచనలు
- రాబోయే త్రైమాసిక సన్నద్ధతపై ప్రణాళిక
- ఖరీఫ్ సన్నద్ధతపై వ్యవసాయశాఖ, పౌర సరఫరాల శాఖల సమన్వయం
- ప్రాధాన్యం ఉన్న వరి రకాలు పండించేలా రైతులకు అవగాహన
- ధరల స్థిరీకరణ మంత్రుల కమిటీ 8వ సమావేశంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



2 లో

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ప్రజలకు నిత్యావసర ధరలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం బహిరంగ మార్కెట్ ధరలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి.. నిత్యం సమీక్షించుకోవాలి. ఏ మాత్రం హెచ్చతగ్గులు వచ్చినా నిశితంగా గమనించండి. దానికి అనుగుణంగా చర్యలు తీసుకుందాం. వచ్చే త్రైమాసికానికి ధరల స్థిరీకరణ సన్నద్ధతపై దృష్టి సారించాలని ధరల స్థిరీకరణపై ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీ సభ్యులు, రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ అధికారులకు సూచించారు.



## కల్తీ మద్యం తాగి 12 మంది మృతి

ముంబై: మహారాష్ట్ర పూణెలో తీవ్ర విషాదం నెలకొంది. కల్తీ మద్యం తాగి 12 మంది మృతి చెందారు. ముగ్గురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన పూణే జిల్లాలో జరిగింది. గత రెండు రోజులుగా పూణె, పింప్రి-చించ్వాడ్‌లలో కల్తీ మద్యం సేవించడం వల్ల 12 మంది మృతి చెందారు. పింప్రి-చించ్వాడ్‌లోని ఫుగెవాడి ప్రాంతంలో ఏడుగురు, హడప్సర్ చెందిన ఐదుగురు మృతి చెందారు. హడప్సర్‌లో మరణించిన వారిలో రాహుల్ శరద్ క్షీరసాగర్, విజయ్ భూకుర్‌లాల్ శర్మ, అరుణ్ దాదర్, అశోక్ రమేష్ చవాన్‌లుగా పోలీసులు గుర్తించారు. ఫుగేవాడిలో మరణించిన వారిలో రాజేష్ రాజ్‌పుత్, పాండురంగ్ ఫుగే, ఆనంద్ దేశాయ్, అక్బర్ పఠాన్, ఆనంద్ నికల్జే తదితరులు ఉన్నారు.

- మిగతా 2లో..

## చేసేపనిలో బహుముఖ ప్రజ్ఞాశాలి

**సర్వీసు రూల్స్ పై అపార అనుభవం ఆయన సొంతం**

- సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలు అందించిన పి. కిరణ్ కుమార్ శాఖకు ఒక ఆదర్శమని డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ అన్నారు. శుక్రవారం విజయవాడ ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు పి. కిరణ్ కుమార్ పదవీ విరమణ కార్యక్రమానికి సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ... 33 ఏళ్లపాటు ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ శుక్రవారం సమాచార పౌర సంబంధాల శాఖలో ఆయన పదవీ విరమణ సందర్భంగా శాఖ తరపున ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.




ఒకే సమయంలో విభిన్న విభాగాల బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేవారని ఆయన తెలిపారు. అవుట్‌డోర్ పబ్లిసిటీ, అడ్మినిస్ట్రేషన్, ఢిల్లీ విభాగాలు, ఫోటోగ్రఫీ, క్యాబినెట్ మీటింగ్ బ్రీఫింగ్స్, రిపబ్లిక్ డే శకటాల (Tableau) రూపకల్పనతో పాటు అసోసియేషన్ బాధ్యతలను కూడా ఆయన ఏకకాలంలో విజయవంతంగా నిర్వహించి తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. శాఖకు సంబంధించిన ప్రతి జీవో (G.O.), రూల్స్ పూర్తి హిస్టరీని ఆయన వేళ్లపై ఉంచుకునేవారన్నారు. అనేక చట్టాలు, నిబంధనల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని, నిబంధనలపై ఆయనకున్న పట్టు శాఖకు ఎంతో

మిగతా 2లో..



# సంపాదకీయం

## కాలంతో పోరాడలేక చతికిల పడ్డ కమ్యూనిస్టులు

కేరళ సిఎంగా ఉండగానే పినరయ్ విజయ్‌పై ఆరోపణలు వచ్చాయి. కూతురికి లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశారన్న అభియోగాలు వచ్చాయి. ఇందులో ఆనాటి నుంచే కేసు నడుస్తోంది. తాజాగా ఇప్పుడు ఇడి రంగంలోకి దిగడంతో ఇది కాంగ్రెస్, బిజెపిల కుట్ర అని, లెఫ్ట్ పార్టీని దెబ్బతీసే కుయుక్తి అంటూ విమర్శలు చేస్తున్నారు. చాలా విచిత్రంగా ఈ రెండు పార్టీలు కలుస్తాయా అన్నది కమ్యూనిస్టులే చెప్పాలి. మరో విషయమేమంటే ఎన్నికల సందర్భంగా రాహుల్ తన ప్రచారంలో బిజెపి లెఫ్ట్‌తో కుమ్మక్కయిందని ఆరోపించారు. కాంగ్రెస్- బిజెపి రెండూ కూడబలుక్కొని కేరళంలో సిపిఎం ప్రతిష్టను దెబ్బతీయటానికి బరి తెగించాయని విమర్శలు చేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇడి నోటీసులు ఇవ్వటంతో వ్యవహారం మొదలైంది. దేశంలో ప్రతిపక్ష పార్టీలపైనా, నాయకులపైనా అవినీతి ఆరోపణలు గుప్పించడం, ఆ తరువాత తన గుప్పిట్లో పెట్టుకున్న దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయించడం కేంద్రంలోని మోడీ-షా ప్రభుత్వం చాలాకాలంగా అనుసరిస్తున్న విధానం అని దాదాపు అన్ని పార్టీలు చేస్తున్న ఆరోపణలే. ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ల మీద సాగించిన దాష్టీకం, ఇందులో భాగమని సిపిఎం ఆరోపణ. అవినీతి పంకిలం అంటించి రాజకీయ లబ్ది పొందాలనే బిజెపి కుట్రపూరిత వ్యూహం అత్యంత దిగజారుడుతనానికి నిదర్శనంగా ఇప్పడు సిపిఎం ఆరోపిస్తోంది. కేరళంలో అధికారం కోల్పోయాక సిపిఎం బహుశా కనుమరుగైనట్లుగానే భావించాలి. కేరళంలో కొంత ఙుకుమిణుకుమంటున్నా,దేశంలోని అనేక రాష్ట్రాల్లో అసలు ఉనికి లేకుండా పోయింది. ముఖ్యంగా కమ్యూనిస్టులు నేలవిడిచి సాము చేయడం, పడికట్టు సిద్ధాంతాల నుంచి బయటపడక పోవడం, గతంలో లాగా పోరాటలకు దూరంగా ఉండడం వంటివన్నీ వారిని తుడిచిపెట్టేలా చేశాయి. కేరళంలో విజయన్ కుమార్తె నిర్వహణలోని సంస్థ అందించిన సేవల నిమిత్తం పొందిన ప్రతిఫలాన్ని వివాదాస్పదం చేసి, మనీ లాండరింగ్ సెక్షన్లు బనాయించిందన్నది సిపిఎం ఆరోపణగా ఉంది. రాహుల్ గాంధీ ఇంకో రెండడుగులు ముందుకేసి, పినరయి విజయన్‌ను ఎందుకు అరెస్టు చేయరంటూ ప్రశ్నించాడట. కేరళంలో అధికారంలోకి వచ్చిన మరు క్షణం నుంచి ఒకపక్క కాంగ్రెస్, మరోపక్క సంఘ్ పరివార్ శక్తులూ సిపిఎంపై దాడులకు తెగబడుతున్నాయన్న వాదనను సిపిఎం తెరపైకి తెచ్చింది. విజయన్ ఇంటిపై కుట్రపూరిత దాడుల గురించి తెలిసిన వెంటనే దేశమంతా వెల్లువెత్తిన నిరసనలే ఎర్రజెండా పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం అంటోంది. నిజానికి ఈ కేసు చాలా చిన్నది. దీనిని కోర్టులో తేల్చుకోవచ్చు. కానీ అలా చేయడం లేదు. లెఫ్ట్ రాజకీయాలకు వస్తే బెంగాల్లో 35 ఏళ్లపాటు అధికారంలో ఉండి చేసిందేమీ లేదు. కేరళలోనూ ప ఎద్దగా అభివృద్ది జరిగిన దాఖలాలు లేవు. తరిపురలోనూ అలాగే చేశారు. అందుకే ప్రజలు వీరిని ఇంటికి పంపించారు. ఈ దెబ్బతో దేశంలో ఇక లెఫ్ట్ పార్టీలకు కాలం చెల్లినట్లే. అభివృద్ధి చెందిన దేశాల్లో, అంటే సంపన్న, వలసవాద, పారిశ్రామిక దేశాల్లో కమ్యూనిస్టు భావజాలం అంతగా విస్తరించలేక పోయింది. వలస విముక్తి ఉద్యమాలు జోరందుకున్న లేదా నవస్వతంత్ర దేశా ల్లో మాత్రం దండిగా మార్మోగింది. అలాంటి దేశాల్లో భారత్ మొదటి వరుసలో ఉంటుంది. సాంప్రదాయిక భావజాల ప్రతినిధి అయిన ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిన 1925లోనే కమ్యూనిస్టు పార్టీ ఊపిరిపోసుకుంది. ఆర్ఎస్ఎస్ కుటుంబానికి చెందిన బీజేపీ తన అధికారాన్ని పటిష్టపరచుకుంటున్న తరుణంలో కమ్యూనిస్టులు కనుమరుగైపోతుండటం ఓ వైచిత్రి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత 1951 -52 నాటి తొలి ఎన్నికల్లో వారు గణనీయమైన విజయాలు సాధించారు. నల్గొండ నుంచి కమ్యూనిస్టు నేత రావి నారాయణరెడ్డి, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజారిటీ సాధించడం గురించి అప్పట్లో గొప్ప గా చెప్పకొన్నారు. తాజాగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో కమ్యూనిస్టుల పలుకుబడి అడుగంటిన సూచనలు కనిపిస్తు న్నాయి. సు మారు 50 ఏండ్లలో ఏ రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు ప్రభుత్వం లేని పరిస్థితి వచ్చింది. కేరళలో పినరయి విజయన్ ప్రభుత్వ ఓటమి కీలక పరిణామమే. దీంతో దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టుల శకం అంతరించినట్టేననే వ్యాఖ్యానాలు వినిపిస్తుండటం గమనార్హం. ఒకప్పుడు కమ్యూనిస్టులు ప్రజల కోసం ఉద్యమాలు చేసేవారు. ఇప్పడా పరిస్థితులు లేకుండ పోయాయి. కేరళ తర్వాత బెంగాల్, త్రిపుర ఇలా మొత్తం మూడు రాష్ట్రాల్లో వామపక్ష ప్రభుత్వాలు సుదీర్ఘకాలం కొనసాగాయి. కానీ ఇప్పడదంతా గత వైభ వం. మారిన పరిస్థితుల్లో దానిని తిరిగి రాబట్టుకోవడం అంత సులభం కాదని మాత్రం చెప్పవచ్చు. కేంద్రంలో కాంగ్రెస్ ఆధిపత్యం వీగిపోయి, సంకీర్ణ ప్రభుత్వాల కాలంలో కమ్యూనిస్టులు హస్తినలో మంత్రి పదవులూ చేపట్టారు. ఓ దశలో కమ్యూనిస్టు సీనియర్ నేత జ్యోతిబసును ప్రధాని పదవి చేపట్టే అవకాశమూ తలుపు తట్టింది. అంతటి ఉన్నతస్థితి నుంచి, నేడు ఏమాత్రం ప్రాముఖ్యం లేని స్థాయికి కమ్యూనిస్టులు పడిపోయారు. కేరళంలో తమను ఓడించిన కాంగ్రెస్‌తో తెలంగాణలో అంటకాగడం, ఒకటి రెండు స్థానాల కోసం వెంపర్లాడటం వారి దైన్యాన్ని కండ్లకు కడుతున్నది. భారత్‌లో పార్లమెంటరీ పంథాలో వెళ్లిన కమ్యూనిస్టులు కనుమరుగవుతుంటే, మరోవైపు సాయుధ పోరాటాన్ని ఎంచుకున్న కమ్యూనిస్టులు కగార్ ధాటికి నేలకొరుగుతున్నారు. కమ్యూనిస్టుల 'చారిత్రిక తప్పిదాలు', ప్రజల్లో పెరిగిన వినిమయతత్వం అందుకు దారితీశాయి అనేది అక్షరసత్యం. ప్రజలిప్పడు డబ్బు సంపాదించటం, ఖర్చు పెట్టటం గురించి తప్ప విప్లవాలు, ఉద్యమాల గురించి ఎక్కువగా ఆలోచించటం లేదు. కాలం చెల్లిన వ్యూహాలు, ఎత్తుగడలూ కమ్యూనిస్టుల మహాప్రస్థానానికి బ్రేకులు వేశాయి. మొత్తంగా ఇప్పడు కమ్యూనిస్టుల భవిష్యత్ ఏంటన్నది కాలమే చెప్పాలి. పినరయ్ విజయ్ లాంటి వారు కూతురుకు మేలు చేయడం కోసం అవినీతి బురద తొక్కడం కూడా కాల వైచిత్రమే.

## ధరల స్థిరీకరణకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది



ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ 8వ సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ.. " పప్పులు, బియ్యం, వంట నూనెలు, టమోటో, ఉల్లిపాయలు బహిరంగ డిమాండు ఎంత..? ధరలు ఎలా ఉన్నాయి..? రిటైల్, హోల్ సేల్ మార్కెట్ ధరల పరిస్థితిని అధికారులు వివరించారు. దీనిపై మార్కెట్ డిమాండుకు అనుగుణంగా ధరలను సమీక్షించేలా సూచనలు ఇచ్చాం. గత కొద్దికాలంగా ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ వాతావరణం నెలకొన్న పరిస్థితుల్లో కొంతమేర ధరలు పెరిగాయి. వాటిని నియంత్రించడానికి ప్రభుత్వం తగిన విధంగా సన్నద్ధంగా ఉంది. దేశమంతటా వంటనూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో కూడా వాటిని ప్రజలకు అందుబాటు ధరల్లో ఉంచేలా నియంత్రించే ఏర్పాట్లు చేస్తాం.

**ఖరీఫ్ సీజన్ కు ముందస్తుగా సన్నద్ధత**

రాబోయే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖలు ముందస్తుగా సన్నద్ధం అవుతాయి. రైతులు ప్రాధాన్యత కలిగిన వరి వంగడ రకాలను పంటకు వేసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నాం. రైతులకు మేలు జరిగేలా రెండు శాఖలు తగిన సమన్వయంతో పనిచేస్తాయి. ప్రాధాన్యత కలిగిన పంట రకాలు రైతులు వేస్తే వారికి వచ్చే ప్రయోజనాలను వివరిస్తాం. తగిన విధంగా ప్రొత్సహిస్తాం. అప్రాధాన్య రకాలను రైతులు వేయడం వల్ల ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఇబ్బందులు వస్తున్నాయి. ముఖ్యంగా 1010, పీఆర్ 126 వంటి రకాలకు రైసు మిల్లుల్లో 42 శాతం పైబడి నూక వస్తోంది. దీంతో పాటు వాటిని ప్రజలు వినియోగించేందుకు అవకాశం ఉండటం లేదు. దీనిపై క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అవగాహన కలిగించేలా యంత్రాంగానికి సూచలను ఇస్తాం. వచ్చే మూడు నెలలకు ధరలను అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం ఏ విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలనే దానిపై అధికారులకు సూచనలు చేశాం. ఎప్పటికప్పుడు ధరల్లోని వ్యత్యాసాలను తెలుసుకొని, దానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ధరలు పెరగకుండా, సామాన్యులకు ఇబ్బందులు లేకుండా చూసూందుకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది" అని చెప్పారు. సమావేశంలో మంత్రుల కమిటీ సభ్యులు పయ్యావుల కేశవ్ కింజారపు అచ్చెన్నాయుడు అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్

ఈ మేరకు 2,261 కిలో మీటర్ల మేర కొత్త ట్రాన్స్ మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగా వాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశించుకున్నామని.. దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే.. రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు ఈ నెట్ వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ మౌళిక సదుపాయాలు పెరిగితే.. ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు. ఈ ప్రాజెక్టును మొదలు పెట్టడంతోపాటు... టైమ్ బౌండ్ కార్యక్రమంగా పెట్టుకుని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

**పీఎం సూర్య ఘర్ అమలులో వేగం పెరగాలి**

సమీక్షలో భాగంగా పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుపై సీఎం అధికారులతో చర్చించారు. అలాగే ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 మెగా వాట్ల సామర్థ్యంతో ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టినట్టు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియలో భాగంగా రెస్కో మోడల్ అనుసరిస్తున్నామని అధికారులు తెలిపారు. నెట్ మీటరింగ్ విధానంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ఎంపిక చేసినట్టు చెప్పారు. అలాగే నెట్ జీరో విధానంలో హెల్తీ క్యాంపస్ లను తీర్చిదిద్దేలా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేందుకు 2,898 హాస్టళు ,, స్కూళ్లల్లో గుర్తించినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో సోలార్ వినియోగం పెరిగితే.. ప్రభుత్వంపై విద్యుత్ భారం తగ్గుతుందని సీఎం చెప్పారు. ఈ విషయంలో అధికారులు పూర్తిగా ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉందని... అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని.. మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇక బీసీ వర్గాలకు రూ. 20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లను బిగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని... వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఇక రాష్ట్రంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించినట్టు అధికారులు వెల్లడించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన 'ప్రవాహ' సంస్థ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సహకారంతో, ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకుంటున్న విధానాన్ని అధికారులు ప్రజెంట్ చేశారు. ఈ తరహాలో విద్యుత్ సరఫరా కోసం దేశంలోనే మొదటిసారిగా డిజిటల్ ట్విన్ గ్రిడ్ రూపొందిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ సమీక్షలో భాగంగా విద్యుత్ డిమాండ్ ఏ మేరకు ఉందనే విషయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. జూన్ 2026 నుంచి నవంబర్ 2026 వరకు రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరి, రోజువారీ డిమాండ్ 226 నుంచి 261 మెగా యూనిట్లు వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని చెప్పారు. మే 27 వరకు 7,060 మెగాయూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అధికారులు వెల్లడించారు. 2025తో పోలిస్తే ఏప్రిల్--మే 2026 కాలంలో గరిష్ట డిమాండ్ 14.48 శాతం నుంచి 16.77 శాతానికి విద్యుత్ వినియోగం పెరిగిందని అధికారులు చెప్పారు. రైతులకు ఆర్థికంగా లబ్ధికలిగే సీబీజీ(కంప్రెస్డ్ బయో గ్యాస్)ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా పాలసీ చేశామని, సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు విషయంలో అధికారులు చొరవ తీసుకుని త్వరితగతిత ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**సీఎంను కలిసిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం :** వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రీయల్ రెవెల్యూషన్- జ4×= అమలు చేయాల్సిన కార్యాచరణపై ఈ బృందం చర్చించింది. జ4×= ఏర్పాటుపై ఏపీ ట్రాన్స్ కో-వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో గతంలోనే ఒప్పందం కుదిరింది. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి రంగాలపై జ4×= అధ్యయనం చేయనుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. వివిధ రకాల విద్యుత్ ఉత్పత్తి మోడళ్లను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి బెస్ట్ మోడల్ తయారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జ4×= కార్యాచరణతో అనుసంధానం చేయాలని సూచించారు. రిజల్ట్ ఓరియేంటేషనుతో జ4×= పని చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లాలని జ4×=కు సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ సాయిప్రసాద్, విద్యుత్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కంలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చేసేపనిలో బహుముఖ ప్రజ్ఞాశాలి




మేలు చేసిందని కొనియాడారు. 2023 తో పోలిస్తే, ఆ తర్వాత జరిగిన అతిపెద్ద 'పార్టనర్‌షిప్ సమిట్' అని, మీడియా మేనేజ్‌మెంట్, కవరేజ్ బాధ్యతలను ఎలాంటి లోపాలు లేకుండా కిరణ్ కుమార్ విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక బ్రాండ్‌గా నిలబెట్టడంలో ఈ సమ్మిట్ విజయం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ (=వజాబఎశ్రీఅష ఋఎ) వేడుకల్లో దేశ రాజధాని వేదికగా ఎంతో ఆకట్టుకున్న ఆంధ్రప్రదేశ్ 'ఏటికొప్పాక' శకటం డిజైన్, ప్రదర్శన వెనుక కిరణ్ కుమార్ నిరంతర శ్రమ, సృజనాత్మకత దాగి ఉన్నాయని ప్రశంసించారు. సుదీర్ఘ సర్వీస్‌లో ఉంటూనే ఆయన నిరంతరం కొత్త విషయాలను నేర్చుకునేందుకు ఆసక్తి చూపేవారన్నారు. అందులో భాగంగానే లా (Law), క్రిమినాలజీ వంటి మరెన్నో కోర్సులు చేస్తూ నిరంతరం తన నైపుణ్యాలను అప్‌స్కిల్లింగ్ (Upskilling) చేసుకున్నారని డైరెక్టర్ గుర్తుచేశారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కుటుంబం కంటే పనికే మొదటి ప్రాధాన్యత ఇచ్చి, శాఖ ఉన్నతి కోసం ఆయన నిరంతరం శ్రమించారన్నారు. 33 ఏళ్లపాటు ఆయన అందించిన అద్భుతమైన సేవలు శాఖ చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. కిరణ్ కుమార్ లోని సినియారిటీ, సిన్సియారిటీని, మల్టీ టాస్కింగ్ నైపుణ్యాలను శాఖలోని యువ సిబ్బంది అందరూ అలవర్చుకోవాలని డైరెక్టర్ పిలుపునిచ్చారు. అధికారిక బాధ్యతల నుండి విరమణ పొందుతున్న ఆయన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె. ఎస్ విశ్వనాథన్ తెలియజేశారు. పదవీ విరమణ చేస్తున్న అదనపు సంచాలకులు (ఇంచార్జి) పోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ... డెడికేషన్, డివోషన్, డిటర్మినేషన్ అనే సూత్రాలతోనే తాను పనిచేశానని, పీఆర్వోలకు జర్నలిజం పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. బోధన, చట్టంపై ఆసక్తి ఉన్నా, అనుకోకుండా జర్నలిజం పూర్తి చేసి ఈ శాఖలోకి వచ్చానని.. ఇక్కడ పనిచేయడం వల్లే నలుగురు రాష్ట్రపతులు, ముగ్గురు ప్రధానమంత్రులను కలిసే అరుదైన అవకాశం దక్కిందని గుర్తుచేసుకున్నారు. పుట్టపర్తి వేడుకలు, పుష్కరాల వంటి సమయాల్లో వివిధ ప్రణాళికలతో ట్రాఫిక్, మీడియా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు వివరించారు. వైఎస్సార్ హయాంలో కేజీ బేసిన్ కేసు కోసం తన సేవలను ప్రత్యేకంగా ఉపయోగించుకున్నారన్నారు. విధి నిర్వహణలో నిరంతరం నిమగ్నమవ్వడం వల్ల కుటుంబానికి సమయం ఇవ్వలేకపోయానని, తండ్రిని కూడా కోల్పోవాల్సి వచ్చిందని భావోద్వేగానికి లోనయ్యారు. తన విజయాలన్నీ టీమ్ వర్క్ వల్లే సాధ్యమయ్యాయన్నారు. శాఖలో 'పాసింగ్ క్లౌడ్' లా కాకుండా, వెళ్ళిన ప్రతిచోటా చెరగని ముద్ర వేసే 'రైనీ క్లౌడ్' లా ఉండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఈ వింగ్‌ను నడపడానికి అందిపుచ్చుకునేలా ఉత్తమమైన వారు శాఖలో ఉన్నారన్నారు. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసినవారిలో జాయింట్ డైరెక్టర్లు ఐ. సూర్యచంద్రరావు, సీఐఈ ఓ. మధుసూధన, ఆర్ఐఈ కృష్ణా రెడ్డి, డాక్టర్ టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేశ్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, పి. రాజశేఖర్, డాక్టర్ కె. తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, గణాంక విభాగం ఏవో పి. సుదర్శనరావు, జేఏవో ఎమ్. నాగరాజు, సీనియర్ పాత్రికులు, వివిధ జర్నలిస్టుల సంఘాలు, పలువురు పబ్లిషర్స్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్

శుక్రవారం అమరావతిలో పాత్రికేయులతో మాట్లాడిన ఆమె, మహిళలను కేవలం ఓటర్లుగానే కాకుండా, సమాజ నిర్మాణంలో కీలక భాగస్వాములు, నిర్ణయాధికారులు, నాయకత్వ శక్తిగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. భారతీయ సంస్కృతిలో మహిళలకు అత్యున్నత స్థానం ఉన్నప్పటికీ, ఒక దశలో మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే సంకుచిత భావజాలం సమాజంలో పెరిగిందని ఆమె పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో మహిళలకు సమాన హక్కులు, గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు మహానేత నందమూరి తారక రామారావు గారు చారిత్రాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తుచేశారు. మహిళలకు కుటుంబ ఆస్తుల్లో సమాన హక్కులు కల్పించిన తొలి నాయకుడు ఎన్టీఆర్ గారేనని, అనంతరం దేశవ్యాప్తంగా అదే దిశగా చట్టాలు రావడానికి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. మహిళా విద్యాభివృద్ధికి ప్రత్యేక మహిళా విశ్వవిద్యాలయాల ఏర్పాటు వంటి నిర్ణయాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే రాజకీయాల్లో కూడా వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఎన్టీఆర్ గారు ఎంతో ముందుగానే గుర్తించారని హోంమంత్రి పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా వేలాది మంది మహిళలు ప్రజాప్రతినిధులుగా ఎదిగే అవకాశాలు లభించాయని తెలిపారు. తదుపరి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక సాధికారతకు మరింత బలం చేకూర్చారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా డ్వాక్రా సంఘాల ద్వారా గ్రామీణ మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దారని అన్నారు. నేడు ఏ ప్రభుత్వం వచ్చినా డ్వాక్రా వ్యవస్థను కొనసాగించకుండా ఉండలేని పరిస్థితి ఏర్పడిందంటే, ఆ వ్యవస్థ బలాన్ని అర్థం చేసుకోవచ్చన్నారు. మహిళలు కేవలం ఉద్యోగాలు కోరుకునే స్థాయిలో కాకుండా, ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని సీఎం చంద్రబాబు సంకల్పంతో పనిచేస్తున్నారని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అదే విధంగా మహానాడు వేదికగా ప్రకటించిన చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ నిర్ణయం మహిళల రాజకీయ సాధికారతకు కొత్త దిశను నిర్దేశించిందని హోంమంత్రి స్పష్టం చేశారు. మహిళలు కేవలం ఓటు హక్కు వినియోగించుకునే స్థాయిలోనే కాకుండా, ప్రజా విధానాలను రూపొందించే స్థాయికి ఎదగాలని తెలుగుదేశం పార్టీ ఆకాంక్షిస్తోందన్నారు. మహిళలకు సరైన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే వారు రాజకీయాలు, పరిపాలన, విద్య, వ్యాపారం సహా అన్ని రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరచగలరని ఆమె పేర్కొన్నారు. మహానాడు కేవలం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదని, అది కార్యకర్తల భావోద్వేగాలకు ప్రతీక అని హోంమంత్రి తెలిపారు. తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా భారీ సంఖ్యలో మహిళలు మహానాడులో పాల్గొనడం పార్టీపై మహిళలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. మహిళల గౌరవం, భద్రత, ఆర్థికాభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో కూడా కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

## కాలుష్య రహితంగా గోదావరి పుష్కరాలు

నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు చేరకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.

దీని కోసం జూన్ 25 లోపు పూర్తి స్థాయి నివేదికతో 'స్వచ్ఛ గోదావరి' ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఆరు జిల్లాల పరిధిలో 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. వీటిని మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని, మురుగునీరు నేరుగా గోదావరిలో కలవకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. మురుగు నీటి నిర్వహణ, పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంపై పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశ్రమల వ్యర్థాలు నదిలో కలవకుండా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కఠినంగా వ్యవహరించాలని, మురుగు నీటిని శుద్ధి చేశాకే నదిలోకి వదలాలని పవన్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ సామర్థ్యానికి తగిన విధంగా మురుగు శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పీసీబీ మంజూరు చేసిన రూ.100 కోట్ల నుంచి కూడా నిధుల వినియోగించాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. రోజువారీ 104 మిలియన్ లీటర్ల మురుగు నీరు జీవనదిని కలుషితం చేస్తోందన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల నుంచి 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు గోదావరిలో కలుస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక వ్యర్థాల్లో ఆంధ్ర పేపర్ మిల్లు వెదజల్లే రోజువారీ కాలుష్యమే 32 మిలియన్ లీటర్లు ఉంటుందన్నారు. నిత్యం గోదావరిలో కలిసే 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనమని పేర్కొన్నారు. పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ద్వారా నిరంతరం ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ టాస్క్ ఫోర్స్‌కి కంట్రోల్ రూం నిర్వహణ బాధ్యతలను అప్పగించారు.

## కల్తీ మద్యం తాగి 12 మంది మృతి

ఈ ఘటనలో పుగేవాడిలోని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు సోదరులు ఈ విషాదంలో మరణించారని అధికారులు తెలిపారు. అనారోగ్యానికి గురైన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్సనందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని పూణే, పింప్రి-చించ్వాడ్ పోలీస్ కమిషనర్లను ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. కల్తీ మద్యం నెట్‌వర్క్‌ను అధికారులు గుర్తించారని, దీంతో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశమున్నదని ఆయన వివరించారు.

## మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను డంపింగ్ యార్డులు లేని పట్టణాలుగా మార్చేందుకు యత్నిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పబోతున్నామని వెల్లడించారు. ఈలోగానే 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చెత్తను బయోగ్యాస్, కంపోస్ట్ గా మారుస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేసిందని... అయినా 150 లక్షల చెత్తను వదిలిపోయిందని నారాయణ విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వదిలేసిన చెత్తను తాము తొలగిస్తున్నామని చెప్పారు. మున్సిపాలిటీల చెత్తను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వ్యర్థాల నుంచి కూడా సంపద సృష్టించడం కూటమి ప్రభుత్వ విధానమని చెప్పారు.

## ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్‌లో రికార్డు వృద్ధి...

నివేదిక ప్రకారం 2026 మార్చి 31 నాటికి ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్, అంతకుముందు ఏడాదితో పోలిస్తే రూ. 15.72 లక్షల కోట్ల మేర పెరిగింది. గత ఏడాది ఇదే సమయానికి బ్యాలెన్స్ షీట్ విలువ రూ. 76.25 లక్షల కోట్లుగా ఉంది. ఈ వృద్ధిరేటు గత ఆర్థిక సంవత్సరం (FY25) నాటి 8.2 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. తాజా వృద్ధితో ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్ పరిమాణం దేశ జీడీపీలో 26.4 శాతానికి సమానంగా ఉండటం గమనార్హం. ఈ భారీ వృద్ధికి ప్రధాన కారణాలను నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. దేశీయ పెట్టుబడులు 44.9 శాతం, పసిడి నిల్వలు 63.8 శాతం, విదేశీ పెట్టుబడులు 7.9 శాతం పెరిగాయి. దీనివల్ల మొత్తం ఆస్తులలో దేశీయ ఆస్తుల వాటా గతేడాది 25.7 శాతం నుంచి 29.1 శాతానికి పెరిగింది. అదే సమయంలో, విదేశీ ఆస్తుల వాటా 74.3 శాతం నుంచి 70.9 శాతానికి తగ్గింది. విదేశీ ఆస్తుల కన్నా దేశీయ ఆస్తులు వేగంగా పెరిగినట్లు ఇది సూచిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ తన ఎకనామిక్ క్యాపిటల్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా రూ. 1.09 లక్షల కోట్లను కంటింజెన్సీ ఫండ్‌కు బదిలీ చేసింది. అదేవిధంగా కేంద్రానికి ప్రకటించిన రూ. 2.87 లక్షల కోట్ల డివిడెండ్, ప్రస్తుతం పశ్చిమాసియా సంక్షోభం వల్ల ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వానికి ఎంతగానో దోహదపడనుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్ క్రమంగా పెరుగుతూ వస్తోంది. FY23లో రూ. 63.45 లక్షల కోట్లుగా ఉన్న బ్యాలెన్స్ షీట్, FY24లో రూ. 70.47 లక్షల కోట్లకు, FY25లో రూ. 76.25 లక్షల కోట్లకు పెరిగి, ఇప్పుడు రూ. 91.97 లక్షల కోట్ల మైలురాయిని దాటింది.

# పలుగు పారపట్టి.. జలధారను నిలబెట్టి..





- ఉపాధి హామీ శ్రామికులతో చేయికలిపిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- జిల్లాలో విజయవంతంగా జలధార కార్యక్రమం
- 445 చెరువుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ
- రూ. 87 కోట్ల ఉపాధి నిధుల అనుసంధానంతో 1,300 పనులు
- భూగర్భ జలాల వృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి
- మండల, గ్రామ స్థాయి క మిటీల నిరంతర పర్యవేక్షణ
- పర్యావరణ పరిరక్షణకు, ఆర్థిక అభివృద్ధికి టీమ్ ఎన్‌టీఆర్ చొరవ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో నీటి వనరుల సంరక్షణ, సుస్థిర జల వ్యవస్థ నిర్మాణం, భూగర్భ జలాల పెంపు, పర్యావరణ సమతౌల్యం కోసం చేపడుతున్న జలధార-జలహారతి కార్యక్రమం విజయ వం తంగా అమలవు తోందని.. జలవనరుల సంరక్షణను కేవలం అభివృద్ధి కార్యక్రమంగా కాకుండా భవిష్యత్ తరా లకు భద్రమైన పర్యావరణాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ రూపొందించి అమలుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడు జోడిచింతల చెరువులో శుక్రవారం జరుగుతున్న జలధార-జలహారతి పనులను కలెక్టర్ లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. తానుకూడా పలుగు పార పట్టి చెరువు పనిలో భాగస్వామిగామారి ఉపాధి శ్రామికులను ప్రోత్సహించారు. శ్రామికులతో కలిసి భోజనం చేస్తూ క్షేమసమాచారాన్ని తెలుసుకున్నారు. పనుల పురోగతి, నాణ్యత, శ్రామి కులకు అందుతున్న వేతనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సీఎం, డిప్యూటీ సీఎం దార్శనికత, దిశానిర్దేశానికి అనుగుణంగా జిల్లాలో జలధార కార్యక్రమాలను చేపట్టామని... జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 445 చెరువుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి, దశల వారీగా పనులు చేపడుతున్నామని తెలిపారు. వీటి పూర్తిస్థాయి సామర్థ్యం 10.4 టీఎంసీలు కాగా ప్రస్తుతం వీటి సామర్థ్యం 5.5 టీఎంసీలు మాత్రమేనని.. వచ్చే వర్షాకాలం నాటికి అన్ని చెరువులను పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం ఉన్న చెరువులుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. చెరువుల పూడిక తొలగింపు, నీటి నిల్వ సామర్థ్య పెంపు, ఫీడర్ ఛానళ్ల పునరుద్ధరణ, గట్ల నిర్మాణం, చెరువు కట్టల బలోపేతం వంటి పనులను విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ చెప్పారు. జిల్లాలో జలధార కింద ఉపాధి హామీ పథకం అనుసంధానంతో రూ. 87 కోట్లతో చేపట్టేందుకు 1,300 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన పనులు వడివడిగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఫీడర్ ఛానళ్లు, ఎగ్జిట్ కెనాళ్ల అభివృద్ధికి, అనుసంధానానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**ఆర్థిక వృద్ధికి, పర్యావరణ పరిరక్ష ణకు:** చెరువుల పునరుద్ధరణ ద్వారా వర్ష జలాలు భూమిలోకి ఇంకి భూగర్భ జలాల మట్టం పెరగడంలో గణనీయ ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. దీని వల్ల వ్యవసాయానికి నీటి అందుబాటు మెరుగుపడటంతో పాటు తాగునీటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయని చెప్పారు. జలధార కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నా మని, మండల, గ్రామ స్థాయిలో ఏర్పాటైన కమిటీలు చెరువుల పరిరక్షణ, పనుల పర్య వేక్షణ, అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నాయని తెలిపారు. అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలిస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపల పెంపకం, పశుసంవర్ధక రంగం, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు కూడా ఈ కార్యక్రమం మేలు చేస్తోందని తెలి పారు. ఈ విధంగా జలధార-జలహారతి కార్యక్ర మం ద్వారా డ్వామా, ఇరిగేషన్, అటవీ, భూగర్భ జలవనరులు తదితర శాఖల అధికారుల సమన్వయంతో టీమ్ ఎన్టీఆర్ కృషిచేస్తోందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, డీఎఫ్‌వో జి.సతీష్, ఎంపీడీవో డి.శకుంతల, ఏపీవో ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని జౌళి రంగ హబ్ గా మారుస్తాం: కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్



## రూ.11 వేల కోట్ల పీఎల్ఐ నిధుల్లో రాష్ట్రానికి సింహభాగం

### మల్లవల్లి స్పిన్ టెక్స్ పరిశ్రమ సందర్శన..

### పుంగనూరు గోవుల ప్రత్యేక ఆకర్షణ

### రెండు రోజుల పర్యటనలో భాగంగా ఏపీకి విచ్చేసిన కేంద్ర జౌళి శాఖ మంత్రి

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జౌళి (టెక్స్‌టైల్) రంగంలో దేశంలోనే అత్యంత ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు శుక్రవారం ఉదయం గన్నవరం విమానాశ్రయం చేరుకున్న ఆయనకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, స్పిన్ టెక్స్ ఇండియా ఎండి వల్లభనేని సుధాకర్ చౌదరి ఘనస్వాగతం పలికారు. అనంతరం బాపుల పాడు మండలం మల్లవల్లి పారిశ్రామిక వాడలోని స్పిన్ టెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను కేంద్ర మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలతో సమావేశమై, అనంతరం మీడియాతో మాట్లాడారు. పీఎల్ఐ పథకంలో ఏపీకి పెద్ద పీటకేంద్ర ప్రభుత్వం జౌళి రంగానికి రూ.10,860 కోట్ల (సుమారు రూ.11 వేల కోట్లు) పీఎల్ఐ (ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్) పథకాన్ని ప్రకటించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ అత్యధిక వాటా పొందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుతో చర్చించ నున్నట్లు మంత్రి తెలిపారు.కాటన్ దిగుబడి పెంచడమే లక్ష్యంప్రపంచవ్యాప్తంగా హెక్టారుకు 2000 కిలోల పత్తి దిగుబడి వస్తుంటే, భారతదేశంలో మాత్రం సగటున 450 కిలోలు మాత్రమే వస్తోంది. ఈ పరిస్థితిని మార్చడానికి, ఏపీలో పత్తి ఉత్పత్తిని భారీగా పెంచడానికి ప్రత్యేక విత్తన విధానంపై చర్చిస్తున్నాం. గిరిరాజ్ సింగ్, కేంద్ర మంత్రి చేనేత క్లస్టర్ల అభివృద్ధిఆంధ్రప్రదేశ్ చేనేత రంగానికి ప్రపంచఖ్యాతి ఉందన్న మంత్రి, ఇటీవల రాష్ట్రానికి ఒక క్లస్టర్‌ను ఆమోదించామని, త్వరలోనే మరో క్లస్టర్‌ను కూడా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఆధునిక సాంకేతికత వైపు అడుగులుశనివారం విశాఖపట్నంలో గ్లాస్ ఫైబర్ యూనిట్‌ను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. జౌళి రంగంలో గ్లాస్ ఫైబర్, కార్బన్ ఫైబర్, గ్రాఫీన్ వంటి ఆధునిక విభాగాల్లో ఏపీకి అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. 12 ఏళ్ల మోదీ పాలన - దేశ ప్రగతిపై ప్రశంసలుప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 12 ఏళ్ల పాలన దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని గిరిరాజ్ సింగ్ కొనియాడారు.ఆర్థిక స్థిరత్వం కరోనా సంక్షోభంలో ప్రపంచ దేశాల ఆర్థిక వృద్ధి ఆగిపోయినా, భారత్ మాత్రం దూసుకుపోయిందన్నారు. అమెరికా, చైనా, జపాన్ వంటి దేశాల్లో ఇంధన ధరలు 44% పైగా పెరిగినా, భారత్‌లో మోదీ గారు సమర్థంగా ధరలను నియంత్రించారన్నారు.భవిష్యత్తు లక్ష్యం 2047 నాటికి భారతదేశాన్ని ప్రపం చంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా మోదీ ప్రభు త్వం ముందుకు సాగుతోందని ధీమా వ్యక్తం చేశారు.స్పిన్ టెక్స్‌లో సందడి చేసిన పుంగనూరు గోవులుమల్లవల్లి స్పిన్ టెక్స్ పరిశ్రమ ప్రాంగణంలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ మొక్కలు నాటారు. అనంతరం అక్కడ ఉన్న పుంగనూరు ఆవులను, దూడలను ఎంతో ఆప్యాయంగా నిమురుతూ కాలక్షేపం చేశారు. ప్రతి ఇంట్లోనూ చిన్న పరిమాణంలో ఉండే ఈ పుంగనూరు ఆవులను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఒంగోలు గిత్తలను, పుంగనూరు ఎద్దులను పరిశీలించి, జౌళి యూనిట్ తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, కేంద్ర సిల్క్ బోర్డ్ సీఈఓ శివకుమార్, కాటన్ కార్పొరేషన్ ప్రతినిధి నీరబ్ కుమార్, గన్నవరం డీఎస్పీ శ్రీనివాస్, స్పిన్నింగ్ మిల్ అసోసియేషన్ మాజీ చైర్మన్ పున్నయ్య చౌదరి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# గన్నవరం ఒంటరి మహిళ హత్యా కేసు ఛేదింపు

## ఇద్దరు నిందితుల అరెస్ట్

## రూ.56 లక్షల విలువైన బంగారం, నగదు స్వాధీనం

## వివరాలు వెల్లడించిన కృష్ణాజిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు

మచిలీపట్నం/క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా గన్నవరం సబ్‌డివిజన్ పరిధిలో సంచలనం సృష్టించిన ఒంటరి మహిళ హత్య కేసును గన్నవరం పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి భారీ మొత్తంలో సొత్తును స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు కేసు వివరాలను వెల్లడించారు. అర్ధరాత్రి దారుణం.. పనిమనిషి ద్వారా వెలుగులోకి..గన్నవరం దావాజీగూడెం రోడ్డులోని జీకేఆర్ పారడైజ్ అపార్ట్మెంట్‌లో నివసిస్తున్న కాజ రజిత కుమారి (55) భర్త మరణానంతరం ఒంటరిగా ఉంటోంది. ఆమె కుమార్తెలు అమెరికాలో స్థిరపడగా, ఆమె శ్రీనగర్ కాలనీలో పిండి మర నడుపుకుంటూ జీవిస్తోంది.ఈ నెల 24న రాత్రి సమయంలో రజిత కుమారి తన కుమార్తెతో ఫోన్‌లో మాట్లాడుతుండగా ఎవరో కాలింగ్ బెల్ కొట్టడంతో ఫోన్ కట్ చేసింది. ఆ తర్వాత తిరిగి ఫోన్ చేయకపోవడంతో కుమార్తెకు అనుమానం వచ్చింది. మరుసటి రోజు ఉదయం పనిమనిషి వచ్చి చూసేసరికి రజిత కుమారి బెడ్‌రూమ్‌లో మృతి చెంది ఉంది. సమాచారం అందుకున్న గన్నవరం పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.సీసీ కెమెరాల్లో దొరికిన నిందితులుఅపార్ట్మెంట్లోని సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులకు కీలక ఆధారాలు లభించాయి. మృతురాలికి పరిచయస్తురాలైన పోలవరపు సుష్మ, ఆమె కుమారుడు పోలవరపు అజయ్ కుమార్ రాత్రి 10:07 గంటలకు ఫ్లాట్‌లోకి వెళ్లి, తిరిగి 11:17 గంటలకు బయటకు వచ్చినట్లు సీసీ ఫుటేజీలో రికార్డయ్యింది. దీంతో దీనిని మర్డర్ ఫర్ గెయిన్(దోపిడీ కోసం హత్య) కేసుగా మార్చి ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.కోనయ్య చెరువు సమీపంలో అరెస్ట్ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు గన్నవరం ఇన్‌చార్జ్ డీఎస్పీ పాల శ్రీనివాస్ పర్యవేక్షణలో, గన్నవరం సీఐ ఎల్. రమేష్ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందాలు నిందితుల కోసం గాలింపు చేపట్టాయి. నమ్మదగిన సమాచారంతో గన్నవరం కోనయ్య చెరువు సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు నేరాన్ని అంగీకరించారు.స్వాధీనం చేసుకున్న సొత్తు390 గ్రాముల బంగారంరూ.1,60,000 నగదునేరానికి ఉపయోగించిన సుజుకి యాక్సెస్ వాహనం (AP40 KF8842)(మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.56 లక్షలు) హత్యకు కారణం వివాహేతర సంబంధం, ధనాశప్రధాన నింది తురాలు పోలవరపు సుష్మకు ఓ వ్యక్తితో ఉన్న వివాహేతర సంబం ధానికి మృతురాలు అడ్డుగా ఉందనే భావన ఒకటైతే.. ఆర్థిక ఇబ్బం దుల నుండి గట్టెక్కడానికి రజిత కుమారి వద్ద ఉన్న బంగారం, నగదును దోచుకోవాలనే దురాశతోనే ఈ హత్య కు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ కుట్రలో ఆమె కుమారుడు అజయ్ కుమార్ పూర్తిగా సహకరించాడు.నిందితుల వివరాలుపోలవరపు సుష్మ (43) - నివాసం తాడిగడప (ప్రస్తుతం శ్రీనగర్ కాలనీ, గన్నవరం) పోలవరపు అజయ్ కుమార్ (25) - (ఈయనపై గతంలో పలు క్రిమినల్ కేసులు ఉన్నాయి, ఉ య్యూ రు టౌన్ పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్ కూడా ఉంది).పోలీస్ బృందానికి అభినందనలుకేసును అత్యంత వేగంగా ఛేదించిన డీఎస్పీ పాల శ్రీనివాస్, సీఐ ఎల్. రమేష్, ఎస్సైలు కె. శ్రీధర్, ఎం. నాగరాజు, ఎన్. ప్రశాంతి మరియు హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బందిని ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.



# కృష్ణాజిల్లాకు గర్వకారణం షేక్ షాహిద్ బాబుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధికారి అవార్డు



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సీ ఫలితాల్లో కృష్ణా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు సాధించిన ఈ అసాధారణ విజయానికి వెనుక ఉండి, విశేష కృషి చేసిన కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూ టీ డైరెక్టర్ షేక్ షాహిద్ బాబును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి ఉత్తమ అధికారి అవార్డుతో సత్కరించింది.తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఘనంగా పురస్కార ప్రదానం శుక్ర వారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధా నోత్సవ ఫెసిలిటేషన్ కార్యక్రమంలో షేక్ షాహిద్ బాబు ఈ అవార్డును అందుకున్నారు.ప్రముఖుల ప్రశంసల జల్లుఈ సందర్భంగా షేక్ షాహిద్ బాబు ప్రతిభను, విద్యా ప్రమాణాల పెంపునకు ఆయన చేసిన నిరంతర కృషిని పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు కొనియాడారు.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామిశాఖ ప్రధాన కార్యదర్శి ఎం.ఎం. నాయక్,డైరెక్టర్ లావణ్య వేణి,ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్,వీరందరూ షేక్ షాహిద్ బాబును ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యున్నతికి ఇలాగే పునరంకితం కావాలని ఆకాం క్షించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినందుకు ఆయనపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు ఘన స్వాగతం

### రెండు రోజుల ఏపీ పర్యటనకు విచ్చేసిన కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి

### గన్నవరం విమానాశ్రయంలో పుష్పగుచ్ఛాలతో స్వాగతించిన ఉన్నతాధికారులు



గన్నవరం/ప్రజాభూమి ప్రతినిధి

కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు గిరిరాజ్ సింగ్ రెండు రోజుల ఆంధ్రప్రదేశ్ పర్యటన నిమిత్తం తొలిరోజు శుక్రవారం ఉదయం రాష్ట్రానికి చేరుకున్నారు. న్యూఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో కృష్ణాజిల్లా గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఘనంగా, మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.అధికారుల మర్యాదపూర్వక భేటీవిమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌ను పలువురు ఉన్నతాధికారులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. రాష్ట్రంలో ఆయన పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ స్వాగతం పలికిన వారిలో ప్రముఖులు:ఆర్.పి. శిసోడియా – రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిరేఖా రాణి – చేనేత జౌళి శాఖ కమిషనర్డీ.కే. బాలాజీ – కృష్ణా జిల్లా కలెక్టర్పి. శివకుమార్ – కేంద్ర సిల్క్ బోర్డ్ సభ్య కార్యదర్శి & సీఈఓ గిరీష – కేంద్ర సిల్క్ బోర్డ్ డైరెక్టర్సమన్వయంతో ఏర్పాట్లుకేంద్ర మంత్రి పర్యటనకు సంబంధించి విమా నాశ్రయంలో అన్ని ఏర్పాట్లను అధికారులు అత్యంత ప్రతిష్టాత్మకంగా పర్యవేక్షించారు.పర్యటనలో పాల్గొన్న ఇతర ప్రముఖులుఈ ఘన స్వాగత కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం (DIC) జన రల్ మేనేజర్ వెంకటరావు, ఏపీఐఐసీ (APIIC) డిప్యూటీ జోనల్ మేనేజర్ జ్యోతితో పాటు పలు వురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, అనధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రెండు రోజుల పాటు రాష్ట్రంలో జరగబోయే ఈ పర్యటనపై చేనేత, జౌళి రంగాల వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోరం.. తల్లి లేని అనాథలైన ఇద్దరు చిన్నారులు

### బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కలెక్టర్‌తో మాట్లాడిన డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ బాలింత మృత్యువాత పడటం అత్యంత బాధాకరమని జనసేన పార్టీ నగర ఇంచార్జ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వాసవి భవన్ వద్ద నివసిస్తున్న ఇనగడప హరిత అనే మహిళ కాన్పు కొరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆమె ఒక ఆడపాపకు జన్మనిచ్చిన అనంతరం, వైద్యుల నిర్లక్ష్యం కార ణంగానే మృతి చెందిందని మృతురాలి తండ్రి వత్తిమిల్లీ చంద్రశేఖర్ రావు కన్నీరుమున్నీరయ్యా రు.ఈ విషాద ఘటనపై 49వ డివిజన్ ఇన్చార్జి వడ్డీ చిరంజీవి కుమార్ సమాచారం అందించడంతో, బండి రామకృష్ణ వెంటనే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోయి అనాథలుగా మారడం అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది. స్పాట్ లోనే కలెక్టర్‌కు ఫోన్.. సమగ్ర విచారణకు ఆదేశంబాధిత కుటుంబం వ్యక్తపరిచిన ఆవేదనపై డీసీ ఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తక్షణమే స్పందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఈ దారు ణ ఘటనపై ఆయన అక్కడి నుండే జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీకి చరవాణి (ఫోన్) ద్వారా వివ రాలు తెలియజేశారు. దీనిపై సాను కూలం గా స్పందించిన కలెక్టర్.. ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అండగా ఉంటాం.. రూ. 10,000 తక్షణ ఆర్థిక సహాయంమృతురాలి తండ్రి చంద్రశేఖర్ ఆవేదనను చూసి చలించిన బండి రామకృష్ణ.. బాధిత కుటుంబానికి వ్యక్తిగ తంగా రూ. 10,000/- తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి రావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా తాను ప్రత్యేకంగా కృషి చేస్తాన ని, కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో...ఈ పరామర్శ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, జనసేన పార్టీ నాయ కులు, డివిజన్ ఇన్చార్జిలు వడ్డి నాగబాబు, రామస్వామి, మూర్తి, తులసి, చలమలశెట్టి రమేష్, కొల పల్లి గణేష్, ఏసు, నాగేశ్వర రావు, కూటమి నాయకులు మరియు బాధిత కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

సంక్షేమ పథకాల అమలుతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని బడేటి చంటి తెలిపారు. శుక్రవారం స్థానిక పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు పెన్షన్లు మంజూరు చేయాలని, మరికొందరు హౌసింగ్ లోన్లు అందించాలని కోరారు. సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో ఇళ్ల కోసం రూ.35 వేల డీడీలు చెల్లించిన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో తిరిగి ఆ మొత్తాలు జమ చేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయనందమూరి తారకరామా రావు (ఎన్టీఆర్) జయంతిని పురస్కరించుకొని ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మండలంలోని కొమ్ముగూడెంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు యాండ్రప్రగడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా కూలీల దాహార్తిని తీర్చేం దుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇం చార్జ్, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు ఆలపాటి ఫణికిషోర్, దొమ్మేటి శంకరం, ఆలపాటి శ్రీధర్, పైదా వసంతరావు, మానికల శ్రీను, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు, తదితరులు పాల్గొన్నారు.

## గాలివానలకు చిందరవందరమైన కొత్తూరు గ్రామం

### -యుద్ధ ప్రాతిపదికన చెట్లు తొలగింపు

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట



కామవరపుకోట మండలం లో గురువారం సాయంత్రం పలు గ్రామాలలో భారీ గాలులు వీచాయి. చిన్నపాటి వాన జల్లులు కురిచాయి. గాలి దాటికి అనేక ప్రాంతాలలో చెట్టుకొమ్మలు విరిగి పడ్డాయి. దీంతో అనేక ప్రాంతాలలో కరెంటు కోత ఏర్పడింది. కొత్తూరు సుబ్రహ్మణ్య స్వామి ఆలయం సమీపంలో చెట్టుకొమ్మలు విరిగిపడ్డాయి. దీంతో కరెంటు తీగలు తెగి పడటంతో పాటు కేబుల్ వైర్లు కూడా తెగిపోయాయి. స్థానికుల అప్రమత్తమై ఎప్పటికప్పుడు చెట్లు తొలగించారు.

## మామిడికుదురు మండల
## వై. ఎస్. ఆర్. సి. పి. బి.సి. సెల్ అధ్యక్షుడిగా కట్టా హరీష్

ప్రజాభూమి ప్రతినిధి-మామిడికుదురు



మామిడికుదురు మండల శాఖ బి.సి. సెల్ అధ్యక్షునిగా మామిడికుదురు గ్రామానికి చెందిన కట్టా హరీష్ ను నియమించారు. దీనికి సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లి నుంచి అదేశాలు వచ్చాయి. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ నియామకం చేపట్టామని ఆదేశాల్లో పేర్కొన్నారు. బి.సి. సెల్ విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని హరీష్ తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ఆదిత్య కుమార్ మరియు పార్టీ సీనియర్ నాయకులు నయినాల శివ కుమార్, పినిశెట్టి నాగబాబు, మహమ్మద్ రఫీ, మొల్లేటి సత్యనారాయణ మరియు పార్టీ నేతలు హరీష్ ని అభినందించారు.

# జిల్లాలో మహానాడు గ్రాండ్ సక్సెస్

- రాష్ట్రంలో రెండో స్థానం దక్కింది
- టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

బడేటి చంటి మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు, ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనవిజయం సాధించాయని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసికట్టుగా కార్యక్రమాలను విజయవంతం చేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఏలూరులోని పవర్‌పేటలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఇంధన పొదుపులో భాగంగా హైబ్రిడ్ వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈసారి మహానాడు ప్రతి ఒక్కరికీ కొత్త అనుభూతిని కలిగించిందన్నారు. క్లస్టర్ స్థాయిలో కూడా కార్యక్రమాలు నిర్వహించడంతో పార్టీ శ్రేణులందరికీ పాల్గొనే అవకాశం లభించిందని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మహానాడు వేడుకలకు జిల్లాలో అనూహ్య స్పందన లభించిందని, అత్యధిక సంఖ్యలో టిడిపి కుటుంబ సభ్యులు హాజరుకావడంతో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా రెండో స్థానం సాధించిందని వెల్లడించారు. మహానాడు విజయంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొందని



తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విభేదాలను పక్కన పెట్టి అందరూ ఐక్యంగా పనిచేసి కూటమికి మరో విజయాన్ని అందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే, నారా లోకేష్ తొలిసారిగా పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో మహానాడుకు హాజరై, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించడం స్వాగతించదగ్గ పరిణామమని బడేటి చంటి అన్నారు. భవిష్యత్తు మహిళలదేనని, వారు అన్ని రంగాల్లో రాణించేలా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, పలువురు క్లస్టర్ ఇంచార్జులు, డివిజన్ ఇంచార్జులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జలధార - జలహారతితో నీటి వనరులకు పునర్జీవం

- రైతులలో చిగురిస్తున్న సాగునీటి ఆశలు
- భూగర్భ జలాల పెంపు
- సాగులోకి బీడు భూములు
- జిల్లాలో 82. 22 కోట్లతో 1929 జలసంరక్షణ పనులు

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

ఏలూరు జిల్లాలో "జలధార జలహారతి" కార్యక్రమంతో పంట కాల్వలు, చెరువులు, ఫీడర్ చానెల్స్ వంటి నీటి వనరులు పునర్జీవం పోసుకుంటున్నాయి. వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం జిల్లాలో సత్ఫలితాలను ఇస్తోంది. దీంతో అడుగంటిన భూగర్భ జలాలు పెరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జల సంరక్షణ పనులతో కురిసిన ప్రతీ నీటి చుక్కని ఒడిసిపట్టాలని, జిల్లాలో చెరువులు, కాల్వలలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలన్న జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాలతో అధికారులు జలధార-జలహారతి కార్యక్రమాన్ని చేపట్టారు. వెను వెంటనే డ్వామా, జలవనరుల శాఖల అధికారులు 100 రోజుల సమగ్ర ప్రణాళికను రూపొందించి అమలులోకి తీసుకువచ్చారు. జిల్లాలో రూ. 82. 22 కోట్లతో 1929 పనులు చేపట్టారు. సాగునీటి సంఘాల సహకారంతో చెరువులు, కాల్వల మరమ్మతులు, పూడికతీత పనులను చేపట్టారు. జలధార జలహారతితో ఫీడర్ కాల్వలు జల కళను సంతరించుకోనున్నాయి. భూగర్భ జలాలు మరింత పెరిగే అవకాశం ఉంది. అగిరిపల్లి మండలం బొద్దనపల్లిలోని మైనర్ ఇరిగేషన్ చెరువు పూడికతీసి నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచారు. ఇందుకోసం ఉపాధిహామీ కూలీలకు 1981 దినాలు కల్పించి 5 లక్షల 71 వేల 552 రూపాయలను వేతనంగా చెల్లించారు. పనులు పూర్తి ఐన అనంతరం మంచినీటి చెరువు సిద్ధమైంది. దెందులూరు మండలం గాలయగూడెం



లోని ఫీడర్ ఛానల్ కు మరమ్మత్తులు చేసి, ముళ్ల చెట్లు తీసివేసి, నీటిపారుదల అనువుగా చేశారు. ఇందుకు ఉపాధి హామీ కూలీలకు 852పనిదినాలు కల్పించి 2 లక్షల 31 వేల 478 రూపాయలు వేతనంగా చెల్లించారు. ఈ పనులతో తమ గ్రామానికి మేలు జరుగుతుందని తెలుసుకున్న గ్రామస్థులు తాము సైతం జలధార పనులలో భాగస్వాములయ్యారు. కామవరపుకోట మండలం ఉప్పలపాడు లోని ఫీడర్ ఛానల్ కు మరమ్మత్తులు చేసి, ముళ్ల చెట్లు తీసివేసి, నీటిపారుదల అనువుగా చేశారు. ఇందుకు ఉపాధి హామీ కూలీలకు 1083 పనిదినాలు కల్పించి 122486 లక్షా 22 వేల 486 రూపాయలు వేతనంగా చెల్లించారు. ఈ పనులలో స్థానిక గ్రామస్తులు పాలు పంచుకున్నారు. జలధార-జలహారతి కార్యక్రమం నిజంగా ఏలూరు జిల్లాలోని రైతుల పాలిట వరమైంది ప్రభుత్వం చేపట్టిన కాల్వ పునరుద్ధరణతో వర్షం నీటి నిల్వ సామర్థ్యం పెరగనుంది. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంతో మాకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందంలో ఉన్నారు. వర్షం నీరు భద్రం చేయడం, భూగర్భ జలాలు పెరగడం, ఎన్నడు అందని చివరి భూములకు సాగునీరు అందించే అవకాశం ఉందని ప్రభుత్వానికి రైతులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలి

### ఎస్ఎస్ సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు స్థానిక అశోక్ నగర్ కెపిడిటి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్ఎస్ సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పరీక్ష గదుల్లోకి ఇన్విజిలేటర్లు, సిబ్బంది, విద్యార్థులు సేల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకూడదన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరీక్ష సెంటర్లో ఎంతమంది హాజరు కావాల్సి ఉంది,



ఈ రోజు ఎంతమంది హాజరయ్యారని జిల్లా కలెక్టరు ఆరా తీశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలు పరిధిలో 144 సెక్షన్ ఖచ్చితంగా అమలు చెయ్యాలని, పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో జీరాక్స్ కేంద్రాలను, ఇంటర్ నెట్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలు వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లను, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి రూమ్ వద్ద చల్లటి త్రాగునీటి సౌకర్యాన్ని తప్పనిసరిగా ఏర్పాట్లు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపర్డెంటు, అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినిలకు విద్యా సహాయము



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

2026 - 2027 సంవత్సరమునకు గిరిజన విద్యార్థినిలకు అండగా వ్యవసాయ మరియు సాంఘిక అభివృద్ధి సంస్థ (ఏ.ఎస్.డి.ఎస్.), రేఖపల్లి, ఉంటుందనీ, ఏ.ఎస్.డి.ఎస్ ఫౌండర్ డైరెక్టర్ వి గాంధిబాబు అన్నారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ పాసైన గిరిజన విద్యార్థినిలకు, బలహీన ఆర్థిక పరిస్థితుల వలన చదివించుకోలేని గిరిజన కుటుంబములు లేదా తల్లితండ్రి లేని వారు లేదా తల్లితండ్రులలో ఒకరు ఉన్న లేదా దివ్యాంగులు అయిన గిరిజన విద్యార్థినిలను మరియు ఆర్థికముగా బలహీనమైన ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినిలను మాత్రమే దీనికోసం అర్హులు అని, అలాంటి బాలికలకు విద్యకోసం ఆర్థిక సహాయం అందిస్తుందనీ, కావునా మీ గ్రామములలో ఎవరైనా చదువుకోవాలని ఉండి పైన పేర్కొన్న వాటిలో ఉంటే వారి పూర్తి వివరాలు ఏ.ఎస్.డి.ఎస్ కార్యాలయంలో అందించిన వారికి సహాయం అందుతుందనీ, కాల్ నెంబర్ 8977603631 ఫోన్ చేసి తెలపాలని పేర్కొన్నారు.

## ఓటర్ల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఎస్ఐఆర్ కార్యక్రమం

- రావులపాలెంలో వైసీపీ ఆధ్వర్యంలో భారీ అవగాహన సభ.
- ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలి : చిర్ల జగ్గిరెడ్డి.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రావులపాలెంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న టీఎస్ఎన్‌బీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా



అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా పార్టీ శ్రేణులు గ్రామ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేపట్టాలని సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటర్ల వివరాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై నాయకులకు సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, ప్రజాస్వామ్య పరిరక్షణలోనూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని, రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని చిర్ల జగ్గిరెడ్డి సూచించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# వైసీపీ వల్లే పాలకొల్లు ప్రజలకు తాగునీటి ఎద్దడి

- ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటిని అందించాం.
- రెండు మూడు రోజుల్లో కాలువలకు నీటి విడుదలం
- మంత్రి నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

వైసీపీ వల్లే పాలకొల్లు ప్రజలకు తాగునీటి ఎద్దడి ఏర్పడిందని ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 2018లో పాలకొల్లు లో నిరంతరం రక్షత మంచినీళ్లు విజ్జేశ్వరం నుండి పైప్ లైన్ ద్వారా సరఫరా చేసే ప్రాజెక్టు కు రూ. 200 కోట్లు మంజూరు చేయిస్తే ఆ ప్రాజెక్ట్ వైసీపీ ప్రభుత్వం నిలిపివేశారు అన్నారు. అదికొనసాగుస్తే నేడు ఈ దుస్థితి ఉండేది కాదన్నారు. పాలకొల్లు పట్టణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటినిఅందించామని. మరో రెండు మూడు రోజుల్లో కాలువలకు నీటిని విడుదల చేస్తుండడంతో రెండు పూటలా తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది ఉండదని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో కాలువల్లో నీటిని కట్టివేసినప్పుడు ఒకపూట మంచినీటి సరఫరా అనేది ఎప్పటి నుంచో వస్తుందంటూ డాక్టర్ బాబ్జి, బంగారు ఉషారాణి , తన హయాంలోనూ జరిగిందని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వం లోను రెండేళ్లు వరుసగా ఒక పూట మాత్రమే మంచినీటి సరఫరా జరగగా మిగిలిన మూడేళ్లు కాలువల్లో ఎటువంటి పనులు జరగకపోవడం వలన కాలువల్లో ఉన్న నీటితో రెండు పూటలా తాగునీటి సరఫరా జరిగిందన్నారు. మున్సిపాలిటీకి చెందిన 20 ఎకరాల మంచినీటి చెరువు లో నీరు రెండు పూటలా గంట చొప్పున సరఫరా చేస్తే ప్రజలకు 20 రోజులు మాత్రమే సరిపోతుందని, కాలువలో నీరు ఉంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈసారి కాలువల్లో కొట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతుండడంతో 45 రోజులు కాలువలను కట్టివేయాల్సి వచ్చిందని, ప్రజలకు తాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకూడదనే ఉద్దేశంతోనే యాక్షన్ ప్లాన్ తో ముందస్తు చర్యలు చేపట్టి ఒక పూట మంచినీటి సరఫరాతో సర్దుబాటు చేశామన్నారు. కాలువలకు వచ్చే జూన్ ఒకటో తేదీన నీటిని విడుదల చేయాలని అనుకున్న ముందుగానే ఈనెల 31వ తేదీన గాని, అవసరమైతే ఇంకా ముందుగానే చేయమని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి నిమ్మల వెల్లడించారు. కాలువల్లో నీరు వస్తే ఇక ఎటువంటి ఇబ్బంది ఉండదు అన్నారు. గత వైసిపి హయాంలో రెండు పూటలా తాగునీరు అందించామని వైసిపి శ్రేణులు చెబుతున్నారని గత ఐదేళ్లు కాలువలను పట్టించుకోలేదని, కనీసం తట్ట పని కూడా నోచుకోలేదన్నారు . ఫలితంగా రైతులు సాగునీటి ఇబ్బందులు అనుభవించారన్నారు. మున్సిపాలిటీలో 10 ఎంఎల్ నీటి సరఫరా సామర్థ్యం ఉండగా పెరుగుతున్న జనాభా గనుగుణంగా గత టిడిపి ప్రభుత్వంలో రూ 15 కోట్లతో మరో 11 ఎంఎల్ నీటి సామర్థ్యం పెరిగేలా ఓవర్ హెడ్ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్, సంపు, మంచి నీటి పైపులైన్ విస్తరణ పనులు వంటివి చేపట్టామన్నారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దశగా రూ 200 కోట్లతో విజ్జేశ్వరం నుంచి నేరుగా పైపులైన్ ద్వారా స్వచ్ఛ గోదావరి జలాలు చెరువులోకి వచ్చేలా ప్రాజెక్టుకు టెండర్లు పిలిచిన తర్వాత ప్రభుత్వం మారడంతో ఒక్క అడుగు ముందు కదల లేదన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వంలో అధికారంలోకి రాగానే మళ్లీ ప్రాజెక్టు పనుల్లో కదలిక వచ్చింది అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రజలకు సురక్షిత తాగునీరు అందడం తోపాటు వేసవిలో సైతం రెండు పూటలా తాగునీటి సరఫరా తాగునీటి సరఫరా కు అవకాశం కలుగుతుందన్నారు. అటువంటి ప్రాజెక్టుకు వైసిపి అడ్డుపడిందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో ప్రజలకు సంబంధించి అన్ని అవసరాలు తానే గుర్తించి తీరుస్తుంటానని అధికారపక్షం, ప్రతిపక్షం కూడా తానేనని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

**మహానాడు మహోత్సవం... కార్యకర్తల శక్తితో టీడీపీ జైత్రయాత్ర"**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 2026 మహానాడు వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ మహానాడు ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే అసలైన అధినేతలని మరోసారి స్పష్టమైందన్నారు.

పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లలో కార్యకర్తలు భారీగా పాల్గొని మహానాడును విజయవంతం చేశారని మంత్రి పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కనిపించిన



ఉత్సాహం పార్టీ బలాన్ని ప్రతిబింబించిందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా ప్రత్యర్థి పార్టీ కుట్రలు, కుతంత్రాలు ఆపలేదని విమర్శించారు. గతంలో పరదాల మాటున పాలన సాగిందని, కానీ ఇప్పుడు ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి సంక్షేమ పథకాలు అందిస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు. జగన్ పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని, చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వంపై రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక ప్రతిపక్షం అడ్డదారుల్లో అధికారం కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టిస్తూ రాష్ట్ర ప్రగతిని దెబ్బతీయాలని చూస్తోందని విమర్శిస్తూ, అలాంటి శక్తులను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో మహానాడు విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, వైస్ చైర్మన్ దాసరి రత్నం రాజు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజనీ కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెదిరాజు, కర్నేన గౌరు నాయుడు, బోనం నాని , మీసాల రాము , పీతల శ్రీనివాస్, పొట్నూరి శ్రీనివాస్, ఎల్లపు లోకేశ్వరరావు, ముప్పిరి సత్యనారాయణ, పెనుమత్స సత్యనారాయణ రాజు, బోడపాటి వెంకట నారాయణ, సందీప్ కుమార్, మేడిశెట్టి బుజ్జి, కలిదిండి రామచంద్ర రాజు, అందే కోటి వీరభద్రం, రాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పాలిట వరం సీఎంఆర్ఎఫ్ : మంత్రి కందుల దుర్గేష్

## నిడదవోలులో 38 మంది లబ్ధిదారులకు రూ.14.75 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద ప్రజల ఆరోగ్య భద్రతకు ఒక గొప్ప వరమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం నిడదవోలులోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 14,75,129 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మరియు ఎల్‌వోసీ పత్రాలను మంత్రి దుర్గేష్ స్వయంగా అందజేశారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్, ఎల్‌వోసీ, ప్రత్యేక ఆర్థిక సాయం ద్వారా మొత్తం 873 మంది బాధితులకు రూ. 6,07,81,560కు పైగా ఆర్థిక సహాయం అందించి లబ్ధి చేకూర్చామని ఇదొక రికార్డు అని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

**కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు చేరువ చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయం:మంత్రి దుర్గేష్**

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిరుపేదలకు ప్రతి 15 రోజుకొకసారి సీఎంఆర్ఎఫ్ సాయం అందిస్తుండం గొప్ప విషయమన్నారు. ఇది ఒక నిరంతర ప్రక్రియ అని ఆయన స్పష్టం చేశారు. సకాలంలో నిధులు విడుదల చేసి పేదలను ఆదుకుంటున్నందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కు మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో నిరుపేదలకు సైతం అత్యాధునిక కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు, వైద్య సేవలను మెరుగుపరచడంతో పాటు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని స్పష్టం చేశారు. బాధితులు శారీరకంగా, ఆర్థికంగా కుంగిపోకుండా కొండంత అండగా నిలవడమే ఈ చెక్కుల పంపిణీ ముఖ్య ఉద్దేశమన్నారు.

**నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా:మంత్రి దుర్గేష్**

నిడదవోలు నియోజకవర్గం ఆరోగ్యపరంగా సంపూర్ణంగా, పరిపూర్ణంగా వర్ధిల్లాలన్నదే తన ఆకాంక్ష అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం, వారి ఆరోగ్య రక్షణ కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎలాంటి కష్టమొచ్చినా అండగా నిలుస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు భరోసానిచ్చారు.

# జనగణనపై మండలాలవారీగా సమీక్ష నిర్వహించిన జె.సి.వైఖోమ్ నిధియా దేవి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

గత దశాబ్ద కాలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన జనాభా మార్పులు, పట్టణీకరణ, నూతన గృహాల నిర్మాణం వంటి కీలక అంశాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా ఖచ్చితంగా నమోదు చేస్తూ పారదర్శకతతో జనాభా లెక్కల నివేదికలు రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నిదియాదేవి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు తాసిల్దార్లు సూపర్వైజర్లు ఏన్యూమరేటర్లతో సమావేశం నిర్వహించి 2011 నాటి లెక్కలకు నేటి 2027 జనాభా లెక్కలకు మధ్యగల వ్యత్యాసాలపై మండ లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2011 సమాచారంతో పోల్చుకుంటూ ఎక్కడైనా అసాధారణ వ్యత్యాసాలు తరుగుదల లేదా విపరీతమైన పెరుగుదల కనిపిస్తే, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పునః



పరిశీలన చేయాలని స్పష్టం చేశారు. జనగణన ప్రక్రియను పక్కా గా పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన 2027 జనగణన మరియు గృహాల లెక్కింపు ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకంగా, తప్పుల్లేకుండా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నిదియా దేవి అధికారులను ఆదేశించారు. 2011 నాటి జనగణన గణాంకాలకు, ప్రస్తుత 2027 తాజా సర్వే వివరాలకు మధ్యగల వ్యత్యాసాలపై మండలాల వారీగా తహసిల్దారులు, ఎంపీడీవోలు, సూపర్వైజర్లు మరియు ఎన్యూమరేటర్లతో జే.సీ.సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించి నివేదికల రూపకల్పనపై సూచనలు ఆదేశాలు జారీ చేశారు. గత దశాబ్ద కాలంలో జిల్లాలో జరిగిన జనాభా మార్పులు, పట్టణీకరణ, నూతన గృహాల నిర్మాణం వంటి కీలక అంశాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. 2011 సమా చారంతో పోల్చుకుంటూ ఎక్కడైనా అసాధారణ వ్యత్యాసాలు తరుగుదల లేదా విపరీతమైన పెరుగుదల కనిపిస్తే, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పునః పరిశీలన చేయాలని స్పష్టం చేశారు. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి గృహాల వివరాలను, కుటుంబ సభ్యుల సమాచారాన్ని ఆన్‌లైన్ యాప్‌లో పక్కాగా నమోదు చేయాలన్నారు. 2011 నాటి డేటాకు, ప్రస్తుత డేటాకు మధ్య వ్యత్యాసాలపై మండలాల వారీగా తహసిల్దారులు, ఎంపీడీవోలు నిరంతరం నిఘా ఉంచి, సూపర్వైజర్ల ద్వారా డేటాను క్రాస్ వెరిఫై చేయించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణ,మండల స్థాయిల్లో తహసిల్దారులు సమన్వయం చేసుకుంటూ ఈ జాతీయ ప్రాముఖ్యత కలిగిన విధిని ఎటువంటి లోపాలు లేకుండా నిర్వర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో జనగణన మరియు గృహాల లెక్కింపు ప్రక్రియ వంద శాతం పూర్తి కావాలన్నారు. ఈ జాతీయ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు సిపిఓ ఎం. మురళీ కృష్ణ మరియు జిల్లా స్థాయి గణాంక అధికారులు, అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ ఒకటిన తునికి ముఖ్యమంత్రి చంద్రబాబు రాక!

- పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశం
- చామవరంలో "ప్రజా వేదిక" కార్యక్రమం

ప్రజాభూమి బ్యూరో - కాకినాడ

రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్-1 న కాకినాడ జిల్లాలో జరిపే పర్యటనకు అన్ని ఏర్పాట్లను పటిష్ఠంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎమ్. ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన కలెక్టరేటు కోర్టు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో నేరుగాను, మండల, మున్సిపల్ అధికారులుతో వీడియో కాన్ఫరెన్సు ద్వారాను సమన్వయ సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు చేపట్టవలసిన చర్యలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జూన్ 1వ తేదీన తుని నియోజకవర్గంలోని చామవరం గ్రామంలో పేదల సేవలో, ప్రజావేదిక, పెన్షన్ల పంపిణీ, లబ్దిదారులతో ముఖాముఖి, పార్టీ కేడర్‌తో సమావేశం కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయం జారీ చేసిన అధికారిక షెడ్యూల్ ప్రకారం, ఆయన జూన్ 1న ఉదయం 10:00 గంటలకు గుంటూరు జిల్లా ఉండవల్లి నివాసం నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 10:50 గంటలకు కాకినాడ జిల్లా తుని మండలం చామవరం గ్రామం లోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడ నుండి ఉదయం 11:00 గంటలకు "ప్రజా వేదిక" బహిరంగ సభా ప్రాంగణానికి చేరి మధ్యాహ్నం 12:40 గంటల వరకు ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం మధ్యాహ్నం 12:45 గంటల నుండి 02:00 గంటల వరకు హెలిప్యాడ్ సమీపంలోని రిజర్వ్ వెన్యూలో భోజన విరామం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 02:10 గంటల నుండి 02:30 గంటల వరకు చామవరంలోని ఒక లబ్ధిదారుని ఇంటికి వెళ్లి, స్వయంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ పంపిణీ చేసి వారితో ముఖాముఖిగా ముచ్చటి. అనంతరం 2-45 సాయంత్రం 04:10 వరకూ పార్టీ కేడరు సమావేశంలో పాల్గొని, 4:25 గంటలకు చామవరం నుండి హెలికాప్టర్ లో తిరుగు ప్రయాణమై సాయంత్రం 05:15 గంటలకు



ఉండవల్లి నివాసానికి చేరుకుంటారనని తెలిపారు. ఈ పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఓవరాల్ సూపర్‌వైజరీ ఆఫీసర్‌గా పర్యవేక్షిస్తారన్నారు. అలాగే విఐపి భద్రత, కాన్వాయ్, బందోబస్తు, రూట్ మాప్ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలన్నారు. హెలిప్యాడ్, వేదిక ఏర్పాట్లను వర్షం పడకుండా పందల్స్ ఏర్పాటు, రోడ్ల గుంతల పూడ్చే పనులను ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు చేపట్టాలన్నారు. అత్యవసర మందులు, స్పెషలిస్ట్ డాక్టర్లు , అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచడం, సభ ప్రాంగణాల్లో మెడికల్ క్యాంపులను వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమన్వయం సమాచార పౌర సంబంధ శాఖ నిర్వహించాలని, వి.వి.ఐ.పి ఆహార పరీక్షల బాధ్యత అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌కు, సభకు వచ్చే ప్రజలకు మజ్జిగ, తాగునీరు, స్నాక్స్ అందించే బాధ్యతను సివిల్ సప్లైస్ అధికారులకు అప్పగించారు. అలాగే పర్యటన ప్రాంతాలలో పారిశుద్యం, సుందరీకరణ పనులను తుని మున్సిపల్ కమీషనర్, యండిఓలను ఆదేశించారు. ఈపీడీసీఎల్ నిరంతర విద్యుత్ సరఫరాను, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ అవసరమైన చోట ఇంటర్నెట్ సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేదికల వారీగా ఇన్‌ఛార్జ్‌లను నియమించి, పిడి,డిఆర్డిఏ కు హెలిపాడ్, కాకినాడ ఆర్డిఓకు చామవరం ప్రజావేదిక, స్టాళ్లు, పెద్దపురం ఆర్డిఓకు ప్రధాన వేదిక బాధ్యతలను అప్పగించారు. అధికారులందరూ జాయింట్ కలెక్టర్ సూచనలను పాటిస్తూ, ఎటువంటి లోటుపాట్లు లేకుండా అత్యంత జాగ్రత్తతో ఈ విధులను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఏపీఎస్పీ బెటాలియన్‌లో సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ రూరల్

కాకినాడ మూడవ బెటాలియన్ ఏపీఎస్పీ నందు శిక్షణలో ఉన్న పోలీస్ కానిస్టేబుళ్లకు సైబర్ క్రైమ్ మరియు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ నందు శిక్షణ పొందుతున్న 300 మంది శిక్షణా పోలీస్ కానిస్టేబుళ్లకు హెల్మెట్ ఆవశ్యకత మరియు సైబర్ నేరాలు అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వీడియోల ద్వారా ఒక సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని కాకినాడ ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్ నిర్వహించారు. ఈ సదస్సులో మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్




ధరించాలని, కార్లలో ప్రయాణించే వారంతా సీట్ బెల్ట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల తీవ్రతను వివరించారు. అలాగే జీబ్రా లైన్స్ లేని ప్రదేశాలలో రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సైన్స్ ప్రాముఖ్యత, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణించరాదనే నియమాలతో పాటు, రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తేదీ నుండి 7 రోజుల వరకు వర్తించే



రూ. 1,50,000 ఉచిత నగదు రహిత చికిత్స సౌకర్యం గురించి అవగాహన కల్పించారు. మహిళల భద్రత, ఈవ్ టీజింగ్ నివారణా చర్యలపై ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ దండాయన గురించి వివరించారు. ప్రస్తుత సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలైన ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, ఆన్‌లైన్ జాబ్స్ మరియు వర్క్ మోసాలు, డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితులు మరియు ప్రజలు తక్షణ సాయం కోసం, సమాచారం అందించడం కోసం సంప్రదించాల్సిన అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ల ఉద్దేశాలను వివరించారు. శాంతిభద్రతల సమస్యలు మరియు తక్షణ పోలీస్ సాయం కోసం 112 నంబర్‌ను, సైబర్ ఆర్థిక మోసాలకు గురైనప్పుడు వెంటనే ఫిర్యాదు చేసి డబ్బును కాపాడుకోవడానికి 1930 నంబర్‌ను, మరియు సమాజానికి పీడకలగా మారిన గంజాయి రవాణా, విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించడం కోసం 1972 టోల్ ఫ్రీ నంబర్‌ను ఉపయోగించుకోవాలని ట్రైనీ కానిస్టేబుళ్లకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు పట్టణం సమీపంలోని తిమ్మరాజపాలెంలో కొలువై ఉండి అశేష భక్తజనావళి ఇలవేల్పుగా పూజలందుకుంటున్న భక్తరక్షణామూర్తి శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రివర్యులకు ఆలయ అధికారులు, అర్చకస్వాములు మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దుర్గేష్ అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని, కర్పూర హారతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో, చల్లగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అమ్మవారిని వేడుకున్నారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు మంత్రి కందుల దుర్గేష్ కు పవిత్ర వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం కప్పి, పవిత్ర తీర్థప్రసాదాలను అత్యంత గౌరవపూర్వకంగా బహూకరించారు. అమ్మవారి దివ్య దర్శన భాగ్యం కలగడం, వేద పండితుల ఆశీస్సులు అందుకోవడం పట్ల మంత్రి దుర్గేష్ తన భక్తి పూర్వక ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## నేలకొరిగిన అరటి, బొప్పాయి పంటలు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



తాళ్లపూడి మండలంలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు అరటి, బొప్పాయి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. బలమైన గాలుల కారణంగా అనేక చోట్ల పంటలు నేలకొరిగిపోయాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారి లావణ్య మాట్లాడుతూ మండలంలో సుమారు 60 ఎకరాల్లో అరటి, బొప్పా యి పంటలు దెబ్బతిన్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు చెప్పారు. మండలంలోని తుపాకులగూడెం, పెద్దేవం, మలకపల్లి గ్రామాల్లో పంట నష్టం అధికంగా ఉన్నట్లు ఆమె వివరించారు. ప్రభుత్వం రైతులను ఆదుకుని తగిన పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## డంపింగ్ యార్డ్ సమస్యపై మంత్రి కందుల దుర్గేష్ ఆకస్మిక తనిఖీ

**స్థానికుల ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన మంత్రి.. యుద్ధప్రతిపాదికన చర్యలకు ఆదేశం**

**ప్రజారోగ్యానికి, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా మున్సిపల్ కమిషనర్‌కు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ**





ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు పట్టణ సమీపంలోని తిమ్మరాజుపాలెం, ప్రసిద్ధ శ్రీ కోట సత్తెమ్మ ఆలయ పరిసరాల్లో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ తక్షణమే స్పందించారు. డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న దట్టమైన పొగ వల్ల స్థానిక ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, రహదారిపై పొగ అలుముకోవడం వల్ల వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే మంత్రి, దుర్గేష్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమస్య తీవ్రతను గమనించిన మంత్రి కందుల దుర్గేష్.. నిడదవోలు మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సుదీర్ఘంగా చర్చించారు. వేసవి తీవ్రత, అధిక ఉష్ణోగ్రతల (హీట్ వేవ్స్) కారణంగా డంపింగ్ యార్డ్‌లోని వ్యర్థాలలో అంతర్గతంగా మంటలు రేగి, పొగ వ్యాపిస్తోందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పొగను పూర్తిగా అదుపు చేయడానికి నిరంతరం నీటిని చల్లుతూ (తడుపుతూ) ఉండాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత ప్రాతిపదికన కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు, స్థానిక ప్రజలకు మరియు వాహనదారులకు ఎటువంటి ఆరోగ్య, భద్రతా సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ మంత్రి ఆదేశాలపై స్పందిస్తూ.. ఇప్పటికే క్షేత్రస్థాయిలో చర్యలు ప్రారంభించామని, వ్యర్థాలు వేడెక్కకుండా క్రమం తప్పకుండా నీరు చల్లేలా సిబ్బందిని పురమాయించామని వెల్లడించారు. ఇకపై ఇక్కడ పొగ సమస్య తలెత్తకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రికి హామీ ఇచ్చారు. సమస్యను తమ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి, అధికారులను పరుగులు పెట్టించిన మంత్రి కందుల దుర్గేష్ చొరవ పట్ల నిడదవోలు పట్టణ ప్రజలు, శ్రీ కోట సత్తెమ్మ ఆలయ భక్తులు సంపూర్ణ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# మెర్లపాలెంలో జనాభా గణన సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం మండలం పరిధిలోని మెర్లపాలెం గ్రామంలో కొనసాగుతున్న జనాభా గణన సర్వే కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గణన సిబ్బంది నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కుటుంబ సభ్యుల వివరాలు, వృత్తి, విద్య, ఇతర ప్రాథమిక సమాచారం సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఏ ఇంటి సమాచారం కూడా మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

జనాభా గణన ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన మరింత సమర్థవంతంగా జరుగుతాయని గ్రామ ప్రజలకు వివరించారు. ప్రజలు కూడా సరైన సమాచారం అందించి సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెర్లపాలెం పంచాయితీ కార్యదర్శి బి. వెంకట సురేష్, గ్రామ రెవెన్యూ అధికారి పి. శేషగిరి బాబు, జనాభా గణన సూపర్వైజర్, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యం

### -ఎంజీఎం క్రీడా మైదానంలో క్లీన్ స్వీప్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ పారిశుద్ధ్యం సాధ్యమవుతుందని మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. క్లీన్ స్వీప్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా శుక్రవారం ఎంజీఎం ఉన్నత పాఠశాల పరిసరాల్లోని ఓవర్ హెడ్ ట్యాంక్ చుట్టుపక్కల పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. మురికి ప్రాంతాలను పరిశుభ్రపరుస్తూ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "క్లీన్ స్వీప్ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. "క్లీన్ స్వీప్ ఆంధ్రప్రదేశ్ -- క్లీన్ హిందూపురం" కార్యక్రమాన్ని ప్రజలు సానుకూలంగా స్వీకరిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తమ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి వీధిలో మురికి కాలువలను శుభ్రం చేసుకోవడం, రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం అయితేనే "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" లక్ష్య సాధన సాధ్యమవుతుందన్నారు. జూన్ 23 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో హిందూపురాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతి కుమార్, శ్రీకంఠాపురం సాగునీటి సంఘం అధ్యక్షుడు వెంకటేష్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, తెలుగు యువత నాయకులు యుగంధర్, అశోక్, గంగులయ్య, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీల ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానానికి వచ్చే వాకర్స్, క్రీడాకారుల సౌకర్యార్థం చేపట్టిన సిమెంట్ బెంచీల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా 4వ విడత బెంచీల ప్రారంభాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇప్పటికే మైదానంలో 16 బెంచీలను అందుబాటులోకి తీసుకురాగా తాజా మరో 6 బెంచీలను ఏర్పాటు చేశారు. దీబుూఎంజీఎం మైదానంలో ఏర్పాటు చేసిన మొత్తం బెంచీల సంఖ్య 22 కి చేరుకుందని దాతలు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బెంచీలు ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తో పాటు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బెంచీలను అత్యంత దృఢంగా, నాణ్యంగా తయారు చేసిన రూపకర్త ప్రకాష్, అద్భుతమైన కళాకృతులను తీర్చిదిద్దిన చిత్రకారుడు గంగప్పలను అభినందించారు. బెంచీల ఏర్పాటు కోసం విరాళాలు అందించిన దాతలు గౌరీ మంజునాథ్, మణికంఠ బద్రి, విజయ్ కుమార్ రెడ్డి, సింధూరి శ్రీనివాస్, శివకుమార్, నటేష్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు కళ్యాణ్ కుమార్, శ్రీధర్ గౌడ్ లతో పాటు క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం -నలుగురు అరెస్ట్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి శుక్రవారం కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని నలుగురు అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని హిందూపురం గ్రామీణ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలో హెరిటేజ్ కంపెనీ సమీపంలో ఫ్లో కేమ్ ఫ్యాక్టరీ సమీపంలో రైల్వే బ్రిడ్జి వద్ద కర్ణాటక మద్యం ప్యాకెట్స్ కలిగి ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి హైవార్డ్స్ విస్కీ 90 ఎం.ఎల్. టెట్రా ప్యాకెట్స్ కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు చెప్పారు. అలాగే కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా చేస్తూ కేసులు నమోదైన నలుగురు పాత ముద్దాయిలు ఒక్కొక్కరికి ఒక్క సంవత్సరం కాలానికి ఒక లక్ష రూపాయలు పూచి కత్తుపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు పృథ్వీరాజ్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుళ్లు అంజి, రవీంద్ర, కుమార్, రంగధామ, శివ, సుధాకర్ రెడ్డి, విశాలాక్షి తదితరులు పాల్గొనట్లు సిఐ వివరించారు.

## బాలసదన్ నుంచి వెళ్లిపోయిన ఇద్దరు చిన్నారులు

### -గంటల్లోనే గుర్తించిన పోలీసులు

### -సీసీ కెమెరాలతో ఆచూకీ కనిపెట్టిన ప్రత్యేక బృందాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని బాలసదన్‌లో ఆశ్రయం పొందుతున్న ఇద్దరు బాలికలు శుక్రవారం ఉదయం ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోవడంతో కలకలం రేగింది. అయితే పోలీసులు చాకచక్యంగా స్పందించి ప్రత్యేక బృందాల సహాయంతో కొన్ని గంటల్లోనే చిన్నారులను గుర్తించి సురక్షితంగా అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... బాలసదన్‌లో ఉంటున్న కుళ్లాయమ్మ (9), శైలు (8) అనే ఇద్దరు బాలికలు శుక్రవారం ఉదయం అక్కడి సిబ్బందికి తెలియకుండా బయటకు వెళ్లిపోయారు. చిన్నారులు కనిపించకపోవడంతో బాలసదన్ సిబ్బంది పట్టణం వ్యాప్తంగా సుమారు మూడు గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో హిందూపురం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజగోపాల్ నాయుడుకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే సీఐ స్పందించి నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బస్ స్టాండ్ పరిసరాలు, రహదారుల వద్ద ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ చిన్నారుల కదలికలను గుర్తించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో మధ్యాహ్నం సమయానికి సోమందేపల్లి మండలం మాగేచెరువు ప్రాంతంలో చిన్నారులు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సోమందేపల్లి ఎస్ఐకు సమాచారం అందించగా, పోలీసులు అక్కడికి చేరుకుని ఇద్దరు బాలికలను సురక్షితంగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని సోమందేపల్లి ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. ఈ విషయాలను డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పీ మహేష్ వెల్లడించారు. చిన్నారులు ఇంటి వద్ద లేదా ఇతర ప్రాంతాల్లో తప్పిపోయిన వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు, సంరక్షకులు వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తే తప్పిపోయిన చిన్నారులను త్వరగా గుర్తించి కుటుంబ సభ్యులకు చేరవేయడానికి పోలీసులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.

## క్రికెట్ బెట్టింగ్ పై ఉక్కుపాదం -ముగ్గురు బెట్టింగ్ రాయుళ్లు అరెస్ట్

### -రూ.13.20 లక్షల నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం - అదనపు ఎస్పీ కేవీ మహేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్





ఐపీఎల్ సీజన్ కావడంతో క్రికెట్ బెట్టింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నట్లు హిందూపురం అదనపు ఎస్పీ కెవి మహేష్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా హిందూపురం ప్రాంతంలో ముగ్గురు బెట్టింగ్ రాయుళ్లను అరెస్టు చేయడంతో పాటు రూ.13.20 లక్షల నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం ఇందుకు సంబంధించిన వివరాలను అదనపు ఎస్పీ మీడియాకు వివరించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ క్రికెట్ బెట్టింగ్, జూద కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని హిందూపురం రూరల్ యూపీఎస్ ఇన్స్ పెక్టర్ చంద్ర అంజినేయులుకు అందిన విశ్వసనీయ సమాచారం, జిల్లా నిఘా వర్గాల సమాచారంతో హిందూపురం మండలం తూమకుంట పారిశ్రామిక వాడ సమీపంలో జరుగుతున్న అక్రమ క్రికెట్ బెట్టింగ్ పై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారని తెలిపారు. ఈ ఆపరేషన్ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లపై బెట్టింగ్ నిర్వహిస్తున్న సందీప్ కుమార్ రెడ్డి, తిమ్మారెడ్డి, ఎర్రబెల్లి శ్రీనివాస్ రెడ్డిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.13.20 లక్షల నగదు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా క్రికెట్ బెట్టింగ్, ఆన్ లైన్ గ్యాంబ్లింగ్, జూదం, బైక్ రేసింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు యువతను తప్పుదారి పట్టించడమే కాకుండా కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీస్తాయని తెలిపారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఇటువంటి అక్రమ మార్గాలను ఎంచుకోవడం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతోందన్నారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్, మట్కా, ఆన్ లైన్ గ్యాంబ్లింగ్, ఇతర జూద కార్యకలాపాలు నిర్వహించినా, సహకరించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి చర్యలు కార్యకలాపాల్లో నిరంతరం పాల్గొనే వారిపై వ్యవస్థీకృత నేరాల కింద కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు తమ ప్రాంతాల్లో జరుగుతున్న జూదం, బెట్టింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై డయల్-100 లేదా 112 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. విద్యార్థులు, యువత ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అక్రమ మార్గాల వల్ల అప్పుల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, అబ్దుల్ కరీం, జనార్ధన్ పాల్గొన్నారు.

**పోలీసులకు అభినందనలు :** ఈ కేసును విజయవంతంగా ఛేదించిన హిందూపురం రూరల్ యూపీఎస్ ఇన్స్ పెక్టర్ చంద్ర అంజినేయులు, వారి సిబ్బందిని హిందూపురం అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్ అభినందించి తగిన రివార్డులు ప్రకటించారు.

## సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

### - : వరుసగా రెండవ శుక్రవారం రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం

### - నాలుగు సందర్శనలు కార్యక్రమం - పాల్గొన్న ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ, జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం






రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో వరుసగా రెండవ శుక్రవారం ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ వేరువేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను విప్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ వరుసగా రెండవ వారం ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద 74 ఉడేగోళం గ్రామానికి జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా, మండల అధికారులు క్రమం తప్పకుండా ఈ గ్రామానికి రావడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వారికి సహకరించి పరిష్కరించుకోవాలని, ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలన్నారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలతో పాటు మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ 74 ఉడేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం వరుసగా రెండవ వారం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. శుక్రవారం 25 అర్జీలను ప్రజల నుంచి స్వీకరించడం జరిగిందన్నారు. అలాగే గతవారం 36 అర్జీలను స్వీకరించడం జరిగిందని, అందులో రీసర్వేకి సంబంధించి రెండు అర్జీలను పరిష్కరించడం జరిగిందని, అన్ని అర్జీలు పురోగతిలో ఉన్నాయని, నిర్దేశిత సమయంలోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి లైసెన్స్ సీజ్ -ఇప్పటికి రూ.10 వేల జరిమానా

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో డ్రైవర్ లైసెన్సును ప్రాంతీయ రవాణా అధికారులు మూడు నెలల పాటు సీజ్ చేసినట్లు హిందూపురం అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్ తెలిపారు. ఇప్పటికే ఆ వ్యక్తికి న్యాయస్థానం రూ.10 వేల జరిమానా విధించిందని చెప్పారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేష్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, రోడ్డు భద్రతకు విఘాతం కలిగించే విధంగా మద్యం సేవించి వాహనం నడిపే వారిపై పోలీసులు, రవాణా అధికారులు సంయుక్తంగా కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇటీవలే చిలమత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల సమయంలో పట్టుబడిన వ్యక్తికి న్యాయస్థానం ఇప్పటికి రూ.10 వేల జరిమానా విధించగా తాజాగా అతని డ్రైవింగ్ లైసెన్స్ ను మూడు నెలలపాటు సస్పెండ్ చేస్తూ రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, చిలమత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, ఎస్సై తమ సిబ్బందితో కలిసి గత మార్చి 20వ తేదీన నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో అజీత్ కుమార్ పాల్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. ఈ కేసులో అతనికి న్యాయస్థానం రూ. 10 వేల జరిమానా విధించింది. అనంతరం పోలీసులు మోటార్ వెహికిల్స్ యాక్ట్ సెక్షన్ 185 కింద కేసు నమోదు చేసి సంబంధిత నివేదికను ఆర్టీఏ అధికారులకు పంపించారు. విచారణ అనంతరం మోటార్ వెహికిల్స్ యాక్ట్-1988 సక్షన్ 19(1) (ఎ) ఒ (ట) మరియు సెంట్రల్ మోటార్ వెహికిల్స్ చట్టం మేరకు మూడు నెలలపాటు సస్పెండ్ చేస్తూ హిందూపురం ఆర్టీఏ లైసెన్సింగ్ అథారిటీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి వారి వల్ల అమాయక ప్రజలు ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రంకెన్ డ్రైవ్ అనేది కేవలం చట్ట విరుద్ధమే కాకుండా సమాజ భద్రతకు ముప్పుగా మారుతోందన్నారు.

**పోలీసులు - రవాణా శాఖ సంయుక్త కఠిన చర్యలు**

డ్రంకెన్ డ్రైవ్ కు పాల్పడే వ్యక్తులపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా మరింత కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. జరిమానాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, సస్పెన్షన్ వంటి చర్యలు కూడా తప్పవన్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, మద్యం సేవించిన పరిస్థితుల్లో వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా వ్యవస్థ పటిష్టం కోసం ఉద్యమిస్తాం

- బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి
- విద్యార్థులను ఉద్యమ వీరులుగా తీర్చిదిద్దడానికే శిక్షణా తరగతులు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల వల్లరాజు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల వల్లరాజు పేర్కొన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను సామాజిక, రాజకీయ చైతన్యంతో కూడిన ఉద్యమ వీరులుగా తీర్చిదిద్దడానికే రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జులై 1 నుంచి 4 వరకు కర్నూలులో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుజ్జల వల్లరాజు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల చేశామని ప్రభుత్వం చెబుతున్న నిధులు విద్యార్థుల ఖాతాల్లోకి జమ కాలేదని ఆరోపించారు. విద్యార్థులను, తల్లిదండ్రులను కేవలం ప్రకటనలతో మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. పీజీ విద్యార్థులకు భారంగా మారిన జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం దారుణమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, ముఖ్యంగా బాలికల విద్యపై తీవ్ర ప్రభావం పడుతోందని చెప్పారు. మూసివేసిన పాఠశాలలను తిరిగి ప్రారంభించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం వాటిని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చే చర్యలను ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వేగంగా జరుగుతోందని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు తగిన నిధులు కేటాయించకుండా ప్రైవేట్ సంస్థలకు ప్రోత్సాహం ఇస్తోందని ఆరోపించారు. పేద విద్యార్థులకు అందుబాటులో వైద్య విద్య అందించేందుకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. జులై 1 నుంచి 4 వరకు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను విద్యార్థులు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహమూర్తి, మహేంద్ర, చంద్ర, బద్రీ, దినేష్, గౌరీశంకర్, కలందర్, సునీల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2న జిల్లాస్థాయి ఫుట్ బాల్ జట్ల ఎంపిక

### -శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జేవీ అనిల్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జూన్ రెండవ తేదీన శ్రీ సత్యసాయి జిల్లా ఫుట్ బాల్ జట్ల ఎంపిక జరుగుతుందని జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు జేవి అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ సత్య సాయి జిల్లా సబ్ జూనియర్, జూనియర్ బాలికల, సీనియర్ మహిళల ఫుట్ బాల్ జట్ల ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎంజీఎం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జూన్ 2వ తేదీ ఉదయం 10 గంటల నుండి జట్ల ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు కింద ఇచ్చిన సంవత్సరములో జన్మించిన వారు మాత్రమే అర్హులుగా చెప్పారు. సబ్ జూనియర్ కేటగిరీకి 01-01-2013 నుండి 31-12-2014 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. అలాగే జూనియర్స్ కేటగిరీకి 01-01-2011 నుండి 31-12-2012 వరకు జన్మించిన వారు అర్హులని, సీనియర్స్ కేటగిరీకి 31-12-2010 ముందు జన్మించిన క్రీడాకారులు అర్హులని తెలిపారు. ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు తమ ఆధార్ కార్డ్, జనన ధ్రువీకరణ పత్రం, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, తల్లితండ్రుల సమ్మతి పత్రంతో హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఏ ఒక్క పత్రం లేకపోయినా ఎంపికకు అనుమతి ఉండదని వివరించారు.

## లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం -మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం హర్షించదగ్గ విషయం



### - మాజీ చైర్మన్ తూగుట్ల మధు సూదన్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

కూటమి ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షించదగ్గ విషయమని తూగుట్ల సరోజమ్మ, తూగుట్ల గీత కుమారి, తూగుట్ల కరుణ, లీలా, సావిత్రి ,లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్లు బోడబండ్ల పద్మావతి, షాహిదాలు అన్నారు. శుక్రవారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి నివాస ప్రాంగణంలో 150 మంది మహిళలు మంత్రి నారా లోకేష్ చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2029లో రాష్ట్రంలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తా మని మంత్రి లోకేష్ చెప్పడం చాలా సంతోషదగ్గ విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మహిళలకు 33 శాతం బిల్లును ఆమోదించకపో యినప్పటికీ. కానీ మహానాడులో మంత్రి నారా లోకేష్ 2029లో కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని చెప్పడం ఎంతో హర్షించదగ్గ విషయమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు .అంతే కాకుండా రాష్ట్ర హోం శాఖ మంత్రిని మహిళలను నియమించడంతోనే ఆయన మహిళల పట్ల ఎంతో గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అనంతరం తూగుట్ల మధు సూధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి లోకేష్ చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుం టూ వస్తున్నారన్నారు. ఏదైనా ఆయన హామీ ఇస్తే కచ్చితంగా నెరవేరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య, బాబా, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను స్మరించండి

### మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించకండి

### పులివెందుల వైకాపా పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావును స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అదే విధంగానే కూటమి ప్రభు త్వం మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరిం చకుండా విధిగా అమలు చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉందని పులివెందుల వైకాపా పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి అన్నా రు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని తెదేపా శ్రేణులు హైబ్రిడ్ మహా నాడు పేరుతో కార్యక్రమాలు నిర్వహించి మహనీ యుని స్మరించుకోవడం మంచి పరిణామమేనని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం దేనికో వారికే తెలియాలని ఆయన అన్నారు. ఓట్లు వేయించుకొని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేసారని, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారని ఆయన అన్నారు. జాబ్ క్యాలెండర్ విడు దల, నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగా చేశారని, 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు 1500 ఇస్తామని చెప్పిన ఆడబిడ్డ నిధి అమలు కాలేదని ఆయన అన్నారు. హామీలను మరిచే చరిత్రను చంద్రబాబు నాయుడు పునరావృతం చేస్తున్నారని, మహానాడు పేరుతో భారీ వేదికలు వర్చువల్ సమావేశాలు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యలు ఎన్నికల హామీలు అభివృద్ధి అంశాలపై ఒక్క మాట కూడా మాట్లాడక పోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఆర్భాటాలు మాని ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర అభివృద్ధి పై, సంపద సృష్టిపై దృష్టి సారించాలని ఆయన హితువు పలికారు.

## శీతల గంగమ్మ ఆలయంలో మహిళల ప్రత్యేక పూజలు



సిద్ధవటం, ప్రజాభూమి: మాధవరం 1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం శ్రీ శీతల గంగమ్మ అమ్మవారికి శుక్రవారం మహిళలు విశేష పూజలు చేశారు. ఆలయ పూజారి రంగమ్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పసుపు, కుంకుమలతో అలంకరించి, అభిషేకాలు మరియు కుంకుమార్చనలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి శుక్రవారం రాత్రి 7 గంటలకు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతి నక్షత్రం వేళ లక్ష్మీనరసింహుడికి విశేష పూజలు



ప్రజా భూమి తొండూరు : స్థానిక గ్రామంలో శుక్రవారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకం,తులసీ అర్చన,సహస్రనామ పారాయణం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. స్వాతి నక్షత్రం రోజున నరసింహస్వామిని దర్శించుకుంటే సకల దోషాలు తొలగి శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అనంతరం మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. గ్రామ పెద్దలు,యువకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కిశోర వికాసం వేసవి శిబిరం కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు



మహిళాభివఅద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోర వికాసం వేసవి శిబిరం కార్యక్రమం తొట్టంబేడు బీడీకాలనీ నందు శ్రీకాళహస్తి ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి దుర్గ ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గ్రామం నందు విద్యకు దూరమైన మహిళలకు విద్య యొక్క విలువ తెలిసే విధంగా అవగాహన కల్పించారు.. శాంతిదుర్గ చెప్పిన అవగాహన వల్ల అక్కడున్న గ్రామ మహిళలు ఇకపై తాము ఉన్నత విద్యలు చదువుకునే విధంగా కార్యాచరణ చేపడతామని ఐసిడి సిడిపిఓ శాంతి దుర్గకు హామీని ఇచ్చారు..ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఐసిడిఎస్ సిడిపిఓ శాంతిదుర్గ మాట్లాడుతూ ... యుక్త వయసు బాలికలు ఈ వేసవి ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కిషోర్ బాలికలు వేసవి ఎండల్లో బయట తిరగకుండా తమ సమయాన్ని వఅధా చేసుకోకుండా ఈ శిబిరాలలో అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి చర్చా గోష్టులు, వివిధ సంస్కఅతిక కార్యక్రమాల్లో పాల్గనాలని కోరారు.బాలికల భద్రత, హక్కులు, అప్రమత్తతపై విలువైన సూచనలు అందించమని అలాగే సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు,బాలికలకు ఆరోగ్య, భద్రత అంశాలపై అవగాహన కల్పించారు.కిశోర బాలికల సాధికారత అందరి బాధ్యత అని,బాలికలు చిన్ననాటి నుంచే దృఢంగా ఉండాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కిషోర్ బాలికలకు వ్యక్తిగత రుతు స్రావా పరిశుభ్రత లైంగిక వేధింపుల నుండి రక్షణ బాల్యవివాహాలను అరికట్టుట మానవ అక్రమ రవాణా ఆత్మరక్షణ నైపుణ్యం ఉపాధి లింగ వివక్షత గురించి విషయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మారియమ్మ, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న రైతులు

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం ఐదు మంది రైతులకు సంబంధించిన కేబుల్ వైరు దొంగతనం జరగడంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. అసలే నీరు లేక ఇబ్బంది పడుతున్న రైతులకు వరస దొంగతనాలతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో అర కొర వస్తున్న నీటితో పంట లను కాపాడుకోవడం కష్టంగా ఉండడంతోపాటు ఇలా కేబుల్ వైర్లు దొంగతనం చేయడం వల్ల ఖర్చుతోపాటు నీటికి అంతరాయం ఏర్పడడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా పోలీసులు స్పందించి ఇలాంటి దొంగతనాలు జరగకుండా అరికట్టాలని రైతులు కోరుకుంటున్నారు.

## దేగనవారిపల్లెలో డ్రై డే ఫ్రైడేలో పారిశుధ్య చర్యలు



ప్రజాభూమి, సిద్ధవటం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులు దరిచేరవని హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య తెలిపారు. మండలంలోని దేగనవాండ్లపల్లెలో పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అపరిశుభ్ర ప్రాంతాలను గుర్తించి అబిట్, బ్లీచింగ్ పిచికారీ చేసి దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి తొట్లను వారానికి ఒకసారి శుభ్రపరచి కొత్త నీరు నింపాలని సూచించారు. రాత్రి వేళల్లో దోమతెరలు, ఆల్అవుట్ వంటి దోమల నివారణ పరికరాలను వినియోగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ శుభ్రత, పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఉమా, అరుణ, ఆశా వర్కర్ కృష్ణవేణి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కరుణించి కాపాడమ్మా చౌడమ్మ తల్లి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అమ్మవారికి ప్రీతికరమైన అధిక జ్యేష్ఠ మాసము మొదటి శుక్రవారము పురస్కరిం చుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం, కుంకుమార్చన మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు విశేష పూల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతిశుక్ర,పౌర్ణమి, అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర,వడిబియ్యము కుంకుమార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేకించిఆది,మంగళ,శుక్రవారములు,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి 108 పసుపు కొమ్ముల మాల సమర్పించి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయ ని భక్తుల అపారమైనటువంటి నమ్మకముకష్టాలలో ఉన్నపుడు అమ్మను స్మరించిన కష్టాలు తొలగిపో తాయని భక్తుల నమ్మకము.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఈకార్యక్రమంలో ఆలయనిర్వాహకులు, భక్తాదు లందరూ పాల్గొన్నారు

## నేడు వెంకన్న ఆలయంలో పౌర్ణమి విశేష పూజలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణ పరిధిలోని నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకట రమణ స్వామి దేవస్థానంలో శనివారం విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 30.5.26 శనివారం పౌర్ణమి పురస్కరించుకొని రాత్రి 8.30 గంటల కు స్వామివారి ఏకాంత సేవనేతిదీపాలంకారములతో అత్యంత శోభాయ మానంగా స్వామివారి పూజలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. కావున భక్తుల స్వామివారిని దర్శించుకుని ఏకాంత సేవ, ప్రసాద ము(పాలు.పండ్లు.క్షీరాన్నము. )స్వీకరించవలెను.

## చిన్నారుల మధ్య భావన జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి బాలకృష్ణ గౌడ్ కుమార్తె భావన జన్మదిన వేడుకలను బాలసదనం వసతి గృహంలో విద్యార్థినుల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ ని కట్ చేసి అందరికి పంచిపెట్టారు అనంతరం స్వీట్లు, ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భావన తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి వసతి గృహ నిర్వాహకులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శరత్ యాదవ్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న భావన ఉద్యోగరీత్యా హైదరాబాదులో ఉన్న వారి తల్లిదండ్రులు ఆమె జన్మదిన వేడుకలను గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారుల మధ్య సేవా కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆదర్శనీయమని ఆయన తెలిపారు. మీరు కూడా మీ మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న భావన అక్క లాగా బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలను సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి ఉడుత శశిధర్, సభ్యులు, బాలసదన వసతిగృహం వార్డెన్ అరుణ తదితరులు ఉన్నారు.



## కాణిపాకం వరసిద్ధి వినాయకుని దర్శించుకున్న సిద్దవటం నాయకులు

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీకి చెందిన జనసేన, టీడీపీ, పద్మశాలి సంఘం నాయకులు శుక్రవారం కాణిపాకం ఆలయ చైర్మన్ సురేంద్ర బాబు (మణి నాయుడు)ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆలయ వీఆర్వో కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీరాందాసు వెంకట్, యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, సాయి తదితరులు కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదాశీర్వచనాలతో తీర్థప్రసాదాలు అందజేశారు.



## మహానాడు విజయంతో టిడిపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం : గంజి సుబ్బరాయుడు



ప్రజాభూమి, సిద్ధవటం : తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొన్నదని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగపు అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు పేర్కొన్నారు. మండలంలోని మాధవరం-1 ఎస్కే నగర్ గ్రామంలో తన నివాసంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఒరవడిని తీసుకొచ్చిందన్నారు. మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులో నిర్వహించిన మహానాడును విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ రుణపడి ఉంటుందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన క్రియాశీలక కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యం కల్పించాలని పార్టీ నాయకత్వాన్ని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తూ ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. మహానాడు కార్యక్రమం ఘన విజయాన్ని చూసి వైసిపి నాయకత్వానికి కంటి మీద కునుకు లేకుండా పోయిందని విమర్శించారు. మహానాడుపై ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపేందుకు వైసిపి నేతలు విషప్రచారం చేసినప్పటికీ, పార్టీ కార్యకర్తలు దానిని తిప్పికొట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని గంజి సుబ్బరాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## కార్యకర్తల కృషితో మహానాడు విజయవంతం

### - మూడు తీర్మానాలకు ఆమోదం తెలిపిన నాయకులు

ప్రజాభూమి, సిద్ధవటం: తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం కార్యకర్తల కృషి, పట్టుదలతో పండుగ వాతావరణంలో విజయవంతమైందని టిడిపి నేతలు తెలిపారు. శుక్రవారం సిద్ధవటం టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాజశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని రాజా నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో మే 27, 28 తేదీలలో ఉషా గార్డెన్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన మహానాడుకు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేశారని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సేవలు కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహానాడులో సిద్ధవటం మండల అభివృద్ధికి సంబంధించి జ్యోతి-ఖాదర్బంగ్లా పెన్నానదిపై వంతెన నిర్మాణం, ఫారెస్ట్ చెక్పోస్ట్ తొలగింపు, హై లెవెల్ వంతెనపై తాగునీటి పైప్లైన్ ఏర్పాటు వంటి అంశాలపై తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జవహర్ భాష, నాగమునిరెడ్డి, చెంచయ్య నాయుడు, మామిడి సుబ్బారెడ్డి, బండి గంగానందరెడ్డి, నాగభూషణం తదితర టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బోరగామానపల్లె విద్యుత్ సమస్యను పరిష్కరించిన బద్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి రితీష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం సంచర్ల పంచాయతీ బోరగామానపల్లె గ్రామంలో గురువారం రాత్రి గాలివాహనకు విద్యుత్ పోల్స్ కిందపడి విరిగిపోవడంతో గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఆదివారం పోలేరమ్మ తిరుణాల ఉత్సవానికి అంతరాయం కలుగుతుందని గ్రామ ప్రజలు బద్వేల్ ఇంచార్జ్ రితిష్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందించి పోరుమామిళ్ల ఎలక్ట్రికల్ ఏడీ కి ఫోన్ చేసి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోరుమామల ఏడి రవి కుమార్ ఏఇ మహేష్ కాంట్రాక్టర్ ప్రవీణ్ సంచర్ల పంచాయతీ నాగలకుంట వెంకటరెడ్డి, బ్రహ్మయ్య, సోమిరెడ్డి తిరుపతయ్య గ్రామ ప్రజలు హాజరై సమస్యను పరిష్కరించారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శనివారం 30 మే 2026


## వేర్వేరు చోరీ కేసుల్లో నిందితుడు గోవర్ధన్ రెడ్డి అరెస్టు

### 23 గ్రాముల బంగారం,30 గ్రాముల వెండి,ఒకద్విచక్ర వాహనం స్వాధీనం.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కాలమ నాయుడుపేట పంచాయతీ గాంధీపురంలో చోటు చేసుకున్న చోరీతోపాటు,నాగలాపురం మండలం కారని,నాగలాపురం చోరీ కేసులకు సంబంధించి నిందితుడు,యువకుడు గోవర్ధన్ రెడ్డిని(23) స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. సత్యవేడు పోలీస్ స్టేషన్లోనూ,నాగలాపురం పోలీస్ స్టేషన్లో నమోదైన చోరీ కేసుల్లో నిందితుడు గోవర్ధన్ రెడ్డి నుంచి 23 గ్రాముల బంగారం,30 గ్రాముల వెండి,ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయినాథ్ చౌదరి,లావణ్య ఆధ్వర్యంలో నిందితున్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఎస్సై సాయినాథ్ చౌదరి కథనం మేరకు వివరాలు ఇలా..సత్యవేడు మండలం కాలమ నాయుడుపేట పంచాయతీ గాంధీపురంలో నివసిస్తున్న హిమజ వర్మ ఇంటిలో మే 17వ తేదీన పగలు సమయంలోనే చోరీచోటు చేసుకుంది.దీనిపై ఫిర్యాదు అందడంతో మే 18వ తేదీన కేసు నమోదు చేశారు. స్థానిక సిఐ మురళి నాయుడు



సూచన మేరకు దర్యాప్తు ప్రారంభించారు.ఇందులో భాగంగా పట్టణంలోనే చెన్నై మార్గంలో మే 28వ తేదీన వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానతుడ్ని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది.ఈ నేపథ్యంలోనే గాంధీ పురం చోరీకి సంబంధించి నేరం చేసినట్టు విచారణలో తేలడంతో అనుమానుతున్ని అరెస్ట్ చేశారు.మధనంబేడు గ్రామానికి చెందిన మణి కుమారుడు గోవర్ధన్ రెడ్డిగా గుర్తించామన్నారు. ఇదేగాక నాగలాపురం పట్టణంలో ఒక ద్విచక్ర వాహనాన్ని,కారని గ్రామంలో ఇంట్లో చొరబడి మూడు గ్రాముల బంగారు చోరీకి నిందితుడు గోవర్ధన్ రెడ్డి పాల్పడినట్టు విచారణలో తేలింది.ఈ క్రమంలో నిందితుడి నుంచి నాలుగు లక్షల 50 వేల రూపాయలు విలువ చేసే బంగారం,వెండితోపాటు,హీరో హోండా ఫ్యాషన్ మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకున్నారు. గత రెండేళ్లుగా నిందితుడు గోవర్ధన్ రెడ్డి వేర్వేరు ప్రాంతాల్లో చోరీకి పాల్పడ్డారు. ఇప్పటికే తమిళనాడు పాదర్వేడులో,శ్రీసిటీ,మధనంబేడు,విఆర్ కండ్రిగ వంటి ప్రాంతాల్లో చోరీకి సంబంధించి గత ఏడాది నిందితుడు గోవర్ధన్ రెడ్డి జైలుకు వెళ్లి వచ్చారు.ఇప్పటికే గోవర్ధన్ రెడ్డిపై ఐదు చోరీ కేసులు నడుస్తుండగా తాజాగా మరో మూడు కేసులు నమోదు అయ్యాయి.జైలుకు వెళ్లడం, జైలు నుంచి బయటకు రాగానే యధావిధిగా చోరీలకు పాల్పడడం గోవర్ధన్ రెడ్డికి షరా మామూలుగా మామూలుగా మారింది. గంజాయి వినియోగం,మద్యం సేవించడం వంటి దురలవాట్లకు బానిస కావడంతో ఒంటరిగానే చోరీలకు పాల్పడుతున్నట్టు ఈ సందర్భంగా ఎస్ఐ సాయినాథ్ చౌదరి చెప్పారు.ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్లి నిందితుడు గోవర్ధన్ రెడ్డి పై పీడీ యాక్ట్ అమలు చేయడానికి ప్రయత్నిస్తామన్నారు.అయితే ఎవరైనా సరే ఇంటి ఊరుకు వెళ్ళేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దీంతోపాటు ఆర్థిక స్తోమత ఉన్న వారందరూ ఇంటి లోపల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఏదైనా అత్యవసరం అనిపిస్తే 112 కు ఫోన్ చేయాలని ఆయన పేర్కొన్నారు.నిందితుడు గోవర్ధన్ రెడ్డిని చిత్తూరు కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్కు తరలిస్తున్నట్టు ఆయన వివరించారు. వేర్వేరు చోరీ కేసుల్లో నిందితుడు గోవర్ధన్ రెడ్డి నుంచి నాలుగు లక్షల 50 వేల రూపాయలు విలువచేసే బంగారం,వెండి సొత్తుతోపాటు ద్విచక్ర వాహనాన్ని స్థానిక పోలీసు అధికారులు స్వాధీనం చేసుకోవడంపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

## బుచ్చినాయుడుకండ్రిగ చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ.

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం కనమనంబెడు చేరువులో మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. కొందరు జెసిపి లతో మట్టి తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. అని తెలిపారు. అధికారుల అండదండతోనే ఈ అక్రమ మట్టిని రవాణా సాగుతుందని విమర్శించారు. చెరువు మట్టి తరలింపును నిరసిస్తూ గ్రామస్తులు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు...

## మహానాడును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమాన్ని మండలంలోని 3 క్లస్టర్ పరిధిలో ఊహించని రీతిలో, అత్యంత వైభవంగా విజయవంతం చేసిన పార్టీ నాయకులకు, తెలుగు తమ్ముళ్లకు, కార్యకర్తలకు, మరియు అభిమానులకు రేణిగుంట మండల ఉపాధ్యక్షులు సూరి రాయల్ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సూరి రాయల్ మాట్లాడుతూ...మహానాడు విజయవంతం కోసం అహర్నిశలూ శ్రమించిన క్లస్టర్ ఇన్‌చార్జులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తల కష్టం నభూతో నభవిష్యతి. ఎండలను సైతం లెక్కచేయకుండా, పార్టీపై ఉన్న క్రమశిక్షణ, గౌరవంతో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. మండలంలోని కార్యకర్తల ఐక్యమత్యం, క్రమశిక్షణ, నూతన ఉత్సాహం ఈ మహానాడు వేదికగా మరోసారి నిరూపితమైందని ఆయన కొనియాడారు. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో కూడా పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన పోలీసు సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కూడా ఈ సందర్భంగా సూరి రాయల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మలేరియా వ్యతిరేక మాసోత్సవ బ్యానర్ ఆవిష్కరణ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

మలేరియా వ్యతిరేక మాసోత్సవాలను పురస్కరించుకొని ఈ రోజు 29-05-2026 వ తేదీన తిరుపతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్. వారి కార్యాలయము నందు మలేరియా వ్యతిరేక మాసోత్సవ బ్యానర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలన కొరకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలు సచివాలయాలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది మలేరియా వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, ప్రజలందరికీ మలేరియాడెంగ్యూ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి మలేరియావ్యాధి బారిన పడకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్ , డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి,జిల్లా ప్రోగ్రాం అధికారులు ,మలేరియా సబ్ యూనిట్ అధికారులు, ఏం పి హెచ్ ఈ ఓ లు,పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు,( మగ, ఆడ), కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్ వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24ఇ7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదే



శించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, సి డబ్ల్యూ సి గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిష్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట భాగ్యలక్ష్మి, రేణిగుంట తహసిల్దార్ శ్యాం ప్రసాద్ పవన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి వాకాడు



చిన్నారులకు గ్రామస్తులకు హోమియో మందులు పంపిణి. మండల కేంద్రమైన వాకాడులోని బి. సి. కాలనీ లో ఉన్న గిరిజన కాలనీ అంగనవాడి కేంద్రం వద్ద కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారికి బలవర్ధకమైన ఆహారాన్ని ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ పంపిణీ చేశారు. శుక్రవారం వాకాడు బీసీ కాలనీలో ఉన్న గిరిజన కాలనీలో అంగన్వాడీ చిన్నారులకు కిశోర బాలికలకు వేసవిలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వారికి అవసరమైన హోమియో మందులను పంపిణీ చేశారు.

## స్వచ్ఛమైన, నిర్దిష్టమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

### ఇనుమురేషన్ ఫారం లు సమర్పించిన ఓటర్లందరూ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుంది : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

స్వచ్ఛమైన నిర్దిష్టమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలనీ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు డిఆర్ఓ నరసింహులు తో కలిసి జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ను స్వచ్ఛంగా నిర్దిష్టంగా రూపొందించేందుకు అన్ని పార్టీలు సహకరించాలనీ తెలిపారు. . భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ -2026 భాగంగా 2002 ఓటర్ల జాబితాలోని ఓటర్ల జాబితా ప్రస్తుత ఓటర్ల జాబితాకి సంబంధించిన ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ ను బి ఎల్ ఓ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితాలోని తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, మరణించిన లేదా వేరే ప్రాంతాలకు తరలిపోయిన వారి పేర్లను తొలగించడం ఓటరు జాబితా తయారీ అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకమైన జాబితా రూపకల్పనకు పార్టీలు తమ వంతు సహకారం అందించాలని అన్నారు. కార్యక్రమాన్ని ఇంటింటా సర్వే చేసే బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఇళ్ళ సర్వే, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన, అభ్యంతరాల స్వీకరణ మరియు తుది జాబితా ప్రచురణ తేదీల గురించి పార్టీలకు వివరించడం జరిగింది. ఇనుమురేషన్ ఫారం లు సమర్పించిన ఓటర్లందరూ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యం బలోపేతం కోసం ఓటర్ల జాబితాల స్వచ్ఛతను కాపాడడం కోసం ప్రతి పౌరుడి బాధ్యత అని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేద్దాం అన్నారు. అందరి సమన్వయంతో మంచి ఓటర్ల జాబితా కోసం కృషి చేస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు.

## సుప్రీంకోర్టు ఉత్తర్వులను ధిక్కరించి వాకాడు చెరువులో అక్రమ సాగు

### ఆక్రమణల తొలగింపునకు ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్‌కు రైతుల వినతి

### ఆయకట్టు రైతులు, పాడి రైతులకు తీవ్ర నష్టం -- తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్



ప్రజాభూమిప్రతినిధి,వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని వాకాడు ఇరిగేషన్ చెరువులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను ధిక్కరించి జరుగుతున్న అక్రమ సాగును తక్షణమే నిలిపివేసి, చెరువు ఆక్రమణలను తొలగించాలని కోరుతూ గ్రామానికి చెందిన రైతు మామిడిపూడి రమణయ్య శుక్రవారం గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ మరియు తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, వాకాడు ఇరిగేషన్ చెరువులో కొంతమంది వ్యక్తులు చెరువు భూములను ఆక్రమించి అక్రమంగా సాగు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఆక్రమణల కారణంగా చెరువుపై ఆధారపడి జీవించే ఆయకట్టు రైతులు, పాడి రైతులు మరియు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెరువు విస్తీర్ణం తగ్గిపోవడంతో భూగర్భ జలాల మట్టం పడిపోతోందని, పశువులకు అవసరమైన తాగునీరు, మేత మరియు పచ్చగడ్డి కొరత ఏర్పడిందని పేర్కొన్నారు. ఫలితంగా వ్యవసాయం, పాడి పరిశ్రమలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే తహసీల్దార్, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఆర్డీవో మరియు జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. చట్టపరమైన నోటీసులు ఇచ్చినప్పటికీ ఆక్రమణదారులు సాగును కొనసాగిస్తున్నారని తెలిపారు. కావున వాకాడు ఇరిగేషన్ చెరువులో జరుగుతున్న అక్రమ సాగుపై తక్షణ విచారణ చేపట్టి, చెరువు భూములపై ఉన్న అన్ని ఆక్రమణలను తొలగించాలని కోరారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. అలాగే చెరువు సరిహద్దులను అధికారికంగా గుర్తించి, భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామ ప్రజల జీవనాధారమైన వాకాడు ఇరిగేషన్ చెరువును పరిరక్షించి రైతులు, పాడి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కోటప్పకొండలో జూన్ 1 నుండి 5 వరకు జరుగు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులుబిరామకృష్ణ



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి యువజన విద్యా--సాంస్కృతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం దగ్గర శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐవైఎఫ్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 600 మంది యువజనులతో ఈ శిక్షణ తరగతులు కోటప్పకొండలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణ తరగతులు యువతలో రాజకీయ అవగాహన, సామాజిక బాధ్యత, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ముఖ్య వేదికగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ శిక్షణ తరగతుల్లో సినీ ప్రముఖులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు, ప్రముఖ విద్యావేత్తలు, సామాజికవేత్తలు పాల్గొని యువతకు మార్గనిర్దేశనం చేయనున్నారని ఆయన తెలిపారు. అదనంగా, గ్రూప్ డిస్కషన్లు, వర్క్‌షాపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యమ అనుభవాల పంచిక వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని చెప్పారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేకపోయారని, మెగా డీఎస్సీ ద్వారా 23,000 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి తక్కువ పోస్టులతోనే సరిపెట్టారని విమర్శించారు.,శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో యువత ఈ శిక్షణ తరగతులకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో యువజనులను చైతన్యపరచి కోటప్పకొండకు తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. తిరుపతి జిల్లాలో నుండి పెద్ద సంఖ్యలో యువత ఈ శిక్షణ తరగతులకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు,రేణిగుంట (వై ఎఫ్,)నాయకులు కా.భాను,వెంకటేష్, కుప్పయ ,మద్దిలేటి లప్ప ,మనోహర,భాషా, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాను అక్షరాస్యతలో అగ్రస్థానంలో నిలబెట్టుటకు అన్ని శాఖలు కలిసి కట్టుగా కృషి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి పిలుపు




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి కలెక్టరేట్‌లో అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమం జిల్లా సమన్వయ కమిటీ సమావేశము నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న డి ఆర్ ఓ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి సమిష్టి కృషితో జిల్లాలో నిరక్షరాస్యత నిర్మూలించ వచ్చు అన్నారు. తిరుపతి జిల్లాలో ఈ ఏడాది మొత్తం 86,345 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం అని దీనికి డి ఆర్ డి ఏ.ఏం పి ఈ ఏం ఏ , ధ్వమా , జి ఎస్ డబ్ల్యూ ఎస్ , శాఖల సహకారం కావాలి అన్నారు. జిల్లా అభివృద్ధికి నిరక్షరాస్యత ఒక పెద్ద అవరోధంగా మారిందని దానిని అధిగమించే అందుకు వాం+ సంఘాలలో, ఉపాధి హామీ నిరక్షరాస్యులను ప్రతీ మహిళను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జూన్ 30 వరకు నిరక్షరాసులను వాలంటీర్లను గుర్తించి అక్షర ఆంధ్ర యాప్‌లో నమోదు చేస్తారు. జూలైలో తరగతులు ప్రారంభించి మార్చి 2027 వరకు నిర్వహించనున్నారు. వయోజనులకు చదవడం, రాయడంతో పాటు చరవాణి వినియోగం, బ్యాంకు లావాదేవీలు, సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం, డిజిటల్ లావాదేవీలు, చట్టాలు ఆరోగ్యంపై అవగాహనతో పాటు ప్రజాప్రయోజనకర యాప్‌ల పై అవగాహన కల్పించేలా బోధించనున్నారు.

**విజయవంతంగా నిర్వహిస్తాం :** అక్షరాంధ్ర ఉల్లాస్ పథకాన్ని విజయవంతం చేయడం లక్ష్యం అక్షరాంధ్ర యాప్ లో పేర్లు నమోదును ప్రారంభించాం క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందికి అవగాహన సమావేశాలు నిర్వహిస్తాం వాలంటీర్లను ఎంపిక చేసి శిక్షణ ఇస్తాం అని తెలియజేశారు.

## శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామివారి వార్షిక మహోత్సవాల్లో పాల్గొన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి



ప్రజా భూమి ప్రతినిధి కె వి బి పురం.

తిరుపతి జిల్లా, కేవిబి పురం మండలం, శ్రీనివాసపురం (మారప్ప రెడ్డి ఖండ్రిగ) గ్రామం లో జరుగుతున్న శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామివారి వార్షిక మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ తో కలిసి శుక్రవారం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎంపీకి, సమన్వయకర్తకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రత్యేక పూజల్లో పాల్గొని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాలు గ్రామీణ సంస్కృతిని, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు, యువత, మహిళలతో ముచ్చటించిన ఎంపీ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజాభూమి


తిరుపతి,చిత్తూరు 9

శనివారం 30 మే 2026

# స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్య సాధనకు కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల భాగస్వామ్యం కీలకం -- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

## పి 4 కార్యక్రమం కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాకుండా, సమిష్టి భాగస్వామ్యం మరియు సామాజిక బాధ్యత ద్వారా స్వయం సమృద్ధి కలిగిన కుటుంబాలను నిర్మించే ప్రజా ఉద్యమశీ: ఎస్ ఏ పి ఎఫ్ డైరెక్టర్ డా. సాంబశివ రాజు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి,: స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్య సాధనకు కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల భాగస్వామ్యం కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, స్వర్ణ ఆంధ్ర పి 4 ఫౌండేషన్ డైరెక్టర్ డా. వి. సాంబశివ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి చెందిన పి ఏం యూ సభ్యులు హారికానాథ్, ఎం శ్రీనివాస్ లతో కలసి జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమల సంఘాలు మరియు ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో స్వర్ణ ఆంధ్ర పి 4 -- జీరో పావర్టీ కార్యక్రమం అమలు మరియు భాగస్వామ్యాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర 2047" లో భాగంగా "జీరో పావర్టీ -- పి 4" కార్యక్రమానికి వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఏర్పరచడం మరియు అవగాహన కల్పించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా భాగస్వామ్యాల ద్వారా వీరి జీవన స్థితిగతులను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం మరియు ప్రైవేట్ భాగస్వామ్య సంస్థల సమిష్టి కృషి ఎంతో అవసరమని, స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్య సాధనలో ఏ కుటుంబమూ వెనుకబడకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు, ప్రైవేట్ రంగం మరియు సమాజ భాగస్వామ్యం కలిసి పనిచేస్తే పేదరిక నిర్మూలనతో పాటు స్థిరమైన సామాజిక-ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలు మరియు ఫౌండేషన్లు తమ సి ఎస్ ఆర్. కార్యక్రమాలను జిల్లా అభివృద్ధి ప్రాధాన్యంతో అనుసంధానం చేసి ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, మహిళా సాధికారత, శిశు సంక్షేమం, పర్యావరణం మరియు గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. పేదరిక రహిత మరియు అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణ లక్ష్యానికి మద్దతుగా పాల్గొన్న అన్ని సంస్థలు మరియు ప్రతినిధులకు జిల్లా యంత్రాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ ఏ పి ఎఫ్ డైరెక్టర్ డా. సాంబశివ రాజు. మాట్లాడుతూ, పి 4 కార్యక్రమం కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాకుండా, సమిష్టి భాగస్వామ్యం మరియు సామాజిక బాధ్యత ద్వారా స్వయం సమృద్ధి కలిగిన కుటుంబాలను నిర్మించే ప్రజా ఉద్యమమని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిపాలన మరియు ఎస్ ఏ పి ఎఫ్ అధికారులు పి 4 నమూనా యొక్క లక్ష్యం, అమలు విధానం మరియు కార్యాచరణపై సమగ్ర వివరాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంస్థలు జిల్లా పరిపాలన మరియు ఎస్ ఏ పి ఎఫ్ తో కలిసి పి 4 కార్యక్రమం కింద ప్రభావవంతమైన కార్యక్రమాల అమలుకు భాగస్వామ్యంతో తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పి. రాజశేఖర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ మదన్ మోహన్, జిల్లా పరిశ్రమల కేంద్రశీ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, వివిధ కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు చారిటబుల్ ఫౌండేషన్లు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు సేవాభావం కలిగిన వ్యక్తులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో మూడు రోజుల పి ఏం ఏ వై అర్బన్ సెంట్రల్ హౌసింగ్ టీం పర్యటన





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ బి ఎల్ సి హౌసింగ్ స్కీమ్ సెంట్రల్ టీం పర్యటించనున్నట్లు జిల్లా హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్ తెలిపారు. పట్టణ జనాభా యొక్క గృహ అవసరాలను తీర్చడంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ పథకం యొక్క ప్రభావాన్ని మూల్యాంకనం చేయడానికి, పి ఏం ఏ వై అర్బన్ బి ఎల్ ఈ స్కీమును పర్యవేక్షించడానికి ,భారత గృహ నిర్మాణ మరియు పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఐఐటి ఖరగ్‌పూర్‌లోని ఆర్కిటెక్చర్ మరియు రీజినల్ ప్లానింగ్ విభాగం నుంచి పర్యవేక్షణ చేయడానికి ప్రత్యేకంగా ఒక టీం ని ఏర్పాటు చేశారు ఈ టీంలో ప్రొఫెసర్ సుమనా గుప్త, దేబో స్మిత గోష్, భిక్రమ్ ఖాన్ లతో కూడిన ప్రత్యేక బృందం మూడు రోజులపాటు జిల్లాలో వివిధ ప్రాంతాలలో పర్యటించనుంది. అందులో భాగంగా శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గం లోని తొండవాడ హౌసింగ్ లే అవుట్ ను ఈ టీం సందర్శించి పి ఏం ఏ వై అర్బన్ హౌసింగ్ స్కీం ఆధ్వర్యంలో జరుగుతున్న హౌసింగ్ నిర్మాణాలను పరిశీలించారు, అనంతరం లేఅవుట్లో ఉన్న లబ్ధిదారులతో సమావేశమై వివరాలను సేకరించారు అనంతరం ఈ రిపోర్టుని భారత ప్రభుత్వ ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ హౌసింగ్ మంత్రిత్వ శాఖకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, ఈ ఈ శ్రీరాములు రెడ్డి, శేషగిరి, డి ఈ ఈ రమణయ్య, పి ఏం ఏ వై హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజు, మహమ్మద్ అనీఫ్, సరస్వతి, ఏ ఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ, మానసిక ఒత్తిడికి లోనవుతున్న పోలీసు సిబ్బంది కోసం ప్రత్యేక ధ్యాన కార్యక్రమం

- జీవనశైలిలో మెడిటేషన్‌ను భాగం చేసుకోవాలని సూచన. ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ ఎం.దేవదాస్
- ధ్యానం శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.
- మూడురోజుల కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి. డా. తరుణ్ పహ్వా,

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు






చిత్తూరు జిల్లా పోలీసులు నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ మానసిక ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతతతో తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి,ఆదేశాల మేరకు ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ ఎం.దేవదాస్ పోలీస్ అధికారులకు ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా సాయుధదళం లోని పెరేడ్ గ్రౌండ్ నందు సిబ్బంది కోసం "హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్" (ధ్యాన) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ... 24 గంటలు ప్రజల రక్షణ కోసం శ్రమిస్తూ తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న పోలీసులకు ఇటువంటి ధ్యాన మరియు యోగా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ధ్యానాన్ని క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల జీవితంలో ఖచ్చితంగా సానుకూలత (పాజిటివ్‌నెస్) పెరుగుతుందని పేర్కొన్నారు. ఇటీవలి పరిశోధనల ప్రకారం, మెడిటేషన్ ద్వారా మన ఆలోచనా విధానాన్ని కూడా సానుకూలంగా మార్చుకోవచ్చని, దీనివల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని,అందరూ తమ దైనందిన జీవితంలో ధ్యానాన్ని ఒక భాగం చేసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం డా. తరుణ్ పహ్వా, మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం అత్యంత బాధ్యతాయుతమైనదని, నిరంతర విధులు, ప్రజలతో సంబంధాలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణ వంటి అంశాల కారణంగా మానసిక ఒత్తిడి పెరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అలాంటి సమయంలో ధ్యానం మనసుకు ప్రశాంతతను, శరీరానికి ఉత్సాహాన్ని అందించడంతో పాటు ఏకాగ్రతను పెంపొందిస్తుందని చెప్పారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ రోజువారీ జీవనశైలిలో ధ్యానాన్ని ఒక భాగంగా చేసుకొని, ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఇాణూరా జె.వెంకటనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు, ఆర్.ఐ.లు చంద్రశేఖర్, సుధాకర్, వీరేశ్, హార్ట్ ఫుల్ నెస్ సంస్థకు చెందిన యోగా టీచర్లు మరియు చిత్తూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది ధ్యాన ప్రక్రియలను అభ్యసించారు.

# 2002 ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీలకు అందించాలి - వందవాసి నాగరాజు డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

జిల్లాలో ప్రస్తుతం ప్రత్యేక పరిశీలన ప్రక్రియ పేరుతో ఓటర్ల జాబితా సమీక్ష అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షికంగా మరియు ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా నిర్వహించాలని వందవాసి నాగరాజు కోరారు. ఈ సమీక్ష మొత్తం 2002 సంవత్సరం నాటి ఓటర్ల జాబితాను ప్రధాన ఆధారంగా తీసుకుని జరుగుతున్నందున, జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు 2002 సంవత్సరం నాటి మూల ఓటర్ల జాబితాను అధికారికంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ జాబితా అందుబాటులో ఉంటే క్షేత్రస్థాయిలో వాస్తవాలను సులభంగా పరిశీలించడానికి, ఓటర్ల అర్హతలను నిర్ధారించడానికి మరియు పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే ఓటర్ల నమోదు మరియు పరిశీలన ప్రక్రియ మరింత లోపరహితంగా సాగేందుకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా బి.ఎల్.ఓల పనివేళలను ప్రజలకు అనుకూలంగా అమలు చేయాలని కోరారు. సాధారణంగా ఉదయం వేళల్లోనే ఎక్కువ మంది ఓటర్లు ఇళ్ల వద్ద అందుబాటులో ఉంటారని, అందువల్ల ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచే బి.ఎల్.ఓలు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని సూచించారు. ఇలా చేస్తే రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ సమర్థవంతంగా సహకరించగలరని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన దళితులు, గిరిజనులు మరియు మైనారిటీల వర్గాలకు చెందిన ఓటర్ల పేర్లను ఎలాంటి సరైన కారణాలు లేకుండా లేదా ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఓటర్ల జాబితా నుండి తొలగించవద్దని ఆయన గట్టిగా కోరారు. సాధారణ గుర్తింపు కార్డులను ఆధారంగా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరి కొత్త ఓటరు నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య సూత్రాలను మరియు భారత ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పై అంశాలపై ఎన్నికల అధికారులు సానుకూలంగా స్పందించి, తక్షణమే తగిన ఆదేశాలు జారీ చేయాలని వందవాసి నాగరాజు కోరారు.

# ప్రతి నియోజకవర్గంలో క్రిస్టియన్ కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



నెల్లూరు జిల్లా, తిరుపతి పార్లమెంట్ పరిధి లోని గూడూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు లో గూడూరు మాజీ కౌన్సిలర్, గూడూరు 4వ క్లస్టర్, 15వ యూనిట్ ఇంచార్జ్ మరియు తిరుపతి పార్లమెంట్ టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ క్రిస్తవుల పక్షాన మాట్లాడుతూ, ప్రతి నియోజకవర్గానికి ఒక క్రిస్టియన్ కమ్యూనిటీ భవనం, జిల్లా కి ఒక బైబిల్ ట్రైనింగ్ కాలేజీ, జిల్లా, రాష్ట్ర స్థాయి లో పార్టీ లో చురుకుగా పనిచేసే క్రైస్తవ సోదరులకు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పదవులలో మరియు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో వారి దామాషా ప్రకారం పదవులు ఇవ్వాలని తీర్మాణాన్ని ప్రవేశపెట్టడం, ఆ తీర్మానాన్ని గూడూరు 7వ యూనిట్ ఇంచార్జ్ తక్కెళ్ళ పాటి చంద్రమౌళి బలపరచడం, ఆ తీర్మానాన్ని స్థానిక శాసంసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ బలపరచి పార్టీ అధిష్టానానికి పంపడం జరిగింది. ఈ తీర్మానం పట్ల క్రైస్తవ సోదరులు దేవుని నామమున హర్షం వ్యక్తం చేస్తూ గూడూరు ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి, తిరుపతి పార్లమెంట్ టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ కు, గూడూరు 07వ యూనిట్ ఇంచార్జ్ తక్కెళ్లపాటి చంద్రమౌళికి ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.

# ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం

**జలధార -- జలహారతి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి ఎంపీడీవో వెంకటరత్నమ్మ**

ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామపంచాయతీలలో చేపడుతున్న మొక్కల పెంపకం కార్యక్రమాలు, ప్లాంటేషన్ యాక్షన్ ప్లాన్, జలధార - జలహారతి పనుల పురోగతిపై అధికారులు సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరత్నమ్మ మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో మొక్కలు నాటేందుకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా ప్లాంటేషన్ యాక్షన్ ప్లాన్ రూపొందించి, మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అలాగే జలధార మరియు జలహారతి పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. కాలువల శుభ్రత, నీటి నిల్వ సామర్థ్య పెంపు, చెరువుల అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం లేకుండా పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రతి పని పారదర్శకంగా, నాణ్యతతో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ సిబ్బంది, దేవరీ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారస్తులుగా ఉన్న పూలు వ్యాపారస్తులను ఆదుకోండి, పూలు వ్యాపారం చేసుకునే వారి సమస్యలను పరిష్కరించాలి

ప్రజా భూమి ప్రతినిధి నగిరి.



నగిరి లో ఉన్న వీధి విక్రయదారుల సమస్యల పరిష్కారం కోసం వెండి0గ్ కమిటీ సమావేశం జరపాలి. ఎఐటియుసి. జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ. నగిరి పట్టణంలో గత 30 సంవత్సరాలుగా పూలు అమ్ముకొని జీవించే వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈరోజు నగర్ మున్సిపల్ కమిషనర్.కి సిపిఐ పార్టీ



పట్టణ కార్యదర్శ వేలన్ అధ్యక్షతన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పూలు వ్యాపారమే జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న సుమారు 30 కుటుంబాల మహిళా కార్మికులను ఆదుకోవాలని కోరారు. 2014 వీధి విక్రయ దారుల చట్టం ప్రకారం వీరికి వ్యాపారం చేసుకునేందుకు ఇబ్బందులు లేకుండా అధికారులు సహాయం చేయమని కోరారు. వీళ్ళకి గుర్తింపు కార్డులు ఇప్పించాలి ఈరోజు కొంతమంది నగరి పట్టణంలో తక్కువ ధరలతో పూలు వ్యాపారం చేస్తున్నారు అడిగితే మేము రైతులు అంటున్నారు రైతుల ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది రైతులు గతంలో వారి చానల్లో వచ్చే పువ్వులను వీధుల పైన తిరిగి అమ్ముకునే వాళ్ళు దాని వలన ఎవరికి ఇబ్బంది లేదు కానీ ఈరోజు అలా కాకుండా కొంతమంది తక్కువ రేటుకు అమ్ముతుంటారు.దాని వలన పట్టణంలో రెగ్యులర్గా వ్యాపారం చేసుకునేవాళ్లు నష్టపోతున్నారు వీరికి ప్రభుత్వం నుంచి వీధి విక్రయ దారూల్ గుర్తింపు కార్డులు ఉన్నాయి నెలకు సుమారు 2000 రూపాయలు గేటు వసూలు చేస్తున్నారు చిరు వ్యాపారస్థులుకు కేంద్ర ప్రభుత్వం ముద్ర లోన్ కింద లోన్లు ఇవ్వడం జరిగింది వీరి వలన మున్సిపాలిటీకి ఆదాయం కలుగుతున్నది కానీ ఈరోజు వాళ్ళు కుటుంబ పోషణ భారంగా మారుతున్నది కావున రైతులకు నష్టం జరగకుండా ఇటు పూలు వ్యాపారస్తులున్న ఆదుకోవాలని ఏఐటీయూసీ కోరుతున్నది. అనంతరం నగిరి మున్సిపల్ కమిషనర్.కి నగరి. పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అందరితో చర్చించి అందరితో మాట్లాడి వ్యాపారస్తులకు నష్టం లేకుండా మా పరిధిలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ నాయకులు రవి పూల వ్యాపారస్తుల సంఘం నాయకులు సౌజన్య శ్యామల కాంచన త్రివేణి జయంతి తేన్మోలి పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి లో శక్తి మల్టీస్టేట్ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆఫీస్ ప్రారంభం......

**నిరుద్యోగ యువతకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించడం ఈ సంస్థ ప్రధాన ధ్యేయం..... జి లక్ష్మి వెంకట ముని**

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



మినిస్ట్రీ ఆఫ్ కోపరేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నడిచే శక్తి మల్టీస్టేట్ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కార్యాలయమును శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజీ బాలు (చైర్మన్), డాక్టర్ ఆర్ రాజేష్ కుమార్ ( సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్, సుప్రీంకోర్టు అడ్వకేట్ ), శంకర్ గణేష్ ( జిఎం) హాజరై ప్రారంభించారు. ప్రముఖులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఈ సంస్థకు జి లక్ష్మి వెంకట ముని డైరెక్టర్ గా నియమితులయ్యారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో ఈ సంస్థను ప్రారంభించడంచాలా సంతోషంగా ఉందని, ఈ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించటం ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని కాంట్రాక్ట్ ద్వారా బ్యాంకు, సెక్యూరిటీ గార్డు, ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రధాన ఉద్దేశం అని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంస్థ ప్రభుత్వ ఆమోదంతో నడపబడే సంస్థ అని ఇక్కడ ఎటువంటి మోసాలు ఉండవని తెలియజేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అనంతరము ప్రముఖులను శక్తి మల్టీస్టేట్ లేబర్ కాంట్రాక్ట్ కోపరేటివ్ సొసైటీ సభ్యులు ప్రముఖులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి అశోక్ కుమార్ (ఉపాధ్యక్షులు ) జి జగదీష్ కుమార్ (వైస్ డైరెక్టర్) తదితరులు పాల్గొన్నారు.

# "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమం నిర్వహణ

**- జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు**

ప్రజా భూమి ప్రతినిధి,వాకాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని శుక్రవారం తిరుపతి జిల్లా, సూళ్ళురుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని వాకాడు తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ మరియు తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సూళ్ళూరుపేట ఆర్డీఓ దేవేందర్ రెడ్డి, వాకాడు మరియు చిట్టమూరు తహసిల్దార్లు, మండల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వాకాడు మండలానికి సంబంధించిన రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. మొత్తం 40 అర్జీలు నమోదైనట్లు అధికారులు తెలిపారు.



విభాగాల వారీగా వచ్చిన అర్జీలు ఈ విధంగా ఉన్నాయి: రెవెన్యూ శాఖ -- 26



సర్వే శాఖ -- 07

పంచాయతీరాజ్ శాఖ -- 04

ఇరిగేషన్ శాఖ -- 03

అలాగే గత వారం నిర్వహించిన "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో వాకాడు మండలానికి సంబంధించి మొత్తం 14 అర్జీలు అందగా, వాటిలో 2 అర్జీలు పరిష్కరించినట్లు వెల్లడించారు.

ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 30 మే 2026

# డీఎస్సీ పేరిట ఉద్యోగాలు అమ్మేశారు..! -రూ.20 లక్షలు చెల్లిస్తేనే పోస్టులు ఇచ్చారు

## ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం చేశారు -అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలి

## మంత్రి నారా లోకేష్‌పై వైఎస్సార్‌సీపీ సంచలన ఆరోపణలు








ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగులు ఆశగా ఎదురుచూసిన డీఎస్సీ--2025 నియామకాలు ఇప్పుడు భారీ అవినీతి ఆరోపణలతో రచ్చకెక్కాయి. ఉద్యోగాల కోసం రాత్రింబవళ్లు చదివిన అభ్యర్థులకు న్యాయం జరగలేదని, డబ్బులు చెల్లించిన వారికే పోస్టులు కట్టబెట్టారంటూ వైఎస్సార్‌సీపీ నేతలు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ప్రధాన గేటు వద్ద రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఒక్కో ఉద్యోగాన్ని రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అమ్ముకున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. "ఇది డీఎస్సీ కాదు.. డబ్బున్న వారి సెలక్షన్ ప్రక్రియ" అంటూ మండిపడ్డారు. అర్హత, మెరిట్, రిజర్వేషన్ నిబంధనలను పక్కనబెట్టి తమకు అనుకూలమైన వారిని ఎంపిక చేశారని ఆరోపించారు. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల విషయంలో పెద్ద ఎత్తున అన్యాయం జరిగిందని విమర్శించారు. ఓపెన్ కేటగిరీలో ఎంపిక కావాల్సిన ప్రతిభావంతులను ఉద్దేశపూర్వకంగా రిజర్వేషన్‌కే పరిమితం చేసి వందలాది పోస్టులను అమ్ముకున్నారన్నారు. ఉద్యోగాల కోసం చదివిన పేద విద్యార్థుల ఆశలను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా తుంచేసిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీపై తొలి సంతకం పెట్టి నిరుద్యోగుల్లో ఆశలు నింపిందని, కానీ అదే నియామక ప్రక్రియను కోట్ల రూపాయల దందాగా మార్చుకున్నారని విమర్శించారు. మహానాడులో వైఎస్సార్‌సీపీపై విమర్శలు చేయడం కంటే డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా పారదర్శకంగా డీఎస్సీ ఎంపికలు జరిగి ఉంటే వెంటనే సీబీఐ విచారణకు అంగీకరించాలని సవాల్ విసిరారు. స్పోర్ట్స్ కోటాలోనూ భారీ అక్రమాలు జరిగాయని, అసలు కోటాలో లేని క్రీడలను చేర్చి అర్హత లేని వారికి పోస్టులు ఇచ్చారని, ఇందుకోసం ఒక్కో అభ్యర్థి నుంచి రూ.20 లక్షల వరకు వసూలు చేశారన్నారు. డీఎస్సీలో 3.5 లక్షల మంది పరీక్షలు రాసినా ముందే నిర్ణయించుకున్న వారినే ఎంపిక చేసేలా వ్యవస్థను నడిపించారన్నారు. వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ పోస్టులను మార్కెట్‌లో కూరగాయల్లా అమ్మేశారని, ఇంత దారుణంగా నియామకాలు చేసిన ప్రభుత్వం తాను ఎన్నడూ చూడలేదంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కట్‌ఆఫ్ మార్కులు ఎలా నిర్ణయించారు, రిజర్వేషన్లు ఎలా అమలు చేశారన్న విషయాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా విద్యార్థులను మోసం చేయడం తప్ప ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. విద్యాశాఖకు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ పరిపాలన చేతకాక విద్యారంగాన్ని పూర్తిగా దెబ్బతీశారన్నారు. నిజమైన అర్హత కలిగిన డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నేతలు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# హాకీ టోర్నమెంట్ ప్రారంభించిన గూడూరు మున్సిపల్ కమీషనర్...






ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు లోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో జరుగుతున్న ఎమ్మెల్యే కప్ 2026 లో భాగంగా ముఖ్య అతిథిగా వచ్చిన కమీషనర్ అన్నవరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే స్నేహితుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎమ్మెల్యే కప్ 2026 ను మొదటి రోజు మన జాతీయ క్రీడ హాకీ తో ప్రారంభించడం మంచి పరిణామమని ఎమ్మెల్యే స్టేడియంలో చేసిన అభివృద్ధికి కృతజ్ఞతగా వారి స్నేహితు లందరూ ఐదు రోజులపాటు క్రీడా పోటీలు నిర్వహించడం ఒక ప్రత్యేకమైనదని ఎమ్మెల్యే మీద వారికున్న అభిమానాన్ని, గౌరవాన్ని తెలుపుతుందని చెప్పారు. అదేవిధంగా క్రీడాకారులందరూ క్రమశిక్షణతో ఆడాలని ఎమ్మెల్యే గారు మనందరి కోసం అభివృద్ధి చేసిన ఈ స్టేడియాన్ని అందరం కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మన అందరి మీద ఉందని తెలిపారు. స్నేహితులు జరిపే కార్యక్రమంలో నన్ను కూడా భాగస్వామిని చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, రజనీకాంత్, శనగ మస్తాన్, ఇబ్రహీం, సుమన్ రెడ్డి ,విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, అరుణ్ కుమార్, హాకీ కోచ్ దీపక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సైదాపురంలో పర్యటించిన నెల్లూరు జిల్లా కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు

సైదాపురంలి మండలం కొమ్మి పాడు కు శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల రానుండటం తో అధికారుల్లోగడబిడమొదలైంది.గురువారం అధికారులు అంతా కొమ్మిపాడు లో అంతా కౌంట్ డౌన్ అంటూ సిద్ధం అయ్యి పోయారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వినూత్నంగా చేపట్టిన "పల్లె వీక్షణ" కార్యక్రమం కొమ్మిపాడు గ్రామపంచాయతీ పరిధిలోజలధార--జలహారతి కార్యక్రమంలో భాగంగా అటవీ ప్రాంతం నుంచి రమణయ్య గార్డెన్ వరకు చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులను కలెక్టర్ పరిశీలించనున్నారు. అలాగే పీఆర్ సీసీ రోడ్డు పనులు, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను సందర్శించనున్నారు.గ్రామంలో చెత్త సేకరణ, తడి--పొడి వ్యర్థాల వేరు చేసే విధానంపై ఇంటింటికి వెళ్లి ప్రజలతో కలెక్టర్ మాట్లాడనున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అందుతున్న సేవలను సమీక్షించనున్నారు. రైతు సేవా కేంద్రంలో ఛాంపియన్ రైతులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించనున్నారు. రైతులకు పీఎండీఎస్ కిట్ల పంపిణీతో పాటు సహజ వ్యవసాయ వనరుల ప్రదర్శనను పరిశీలించనున్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనుండగా, పశుసంవర్ధక రంగంలో ముందున్న రైతులతో కూడా కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడనున్నారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామ ప్రజలతో కలెక్టర్ నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు. దీంతో అధికారులు ఎటు వైపు నుండి తమకు ఇబ్బందులు వస్తాయోనని అన్ని శాఖల అధికారుల కు టెన్షన్ వాతావరణం నెలకొంది. ఉపాధి పనుల్లో అవకతవకలు ఏమయినా బయటకు వస్తాయేమోనని ఉపాధి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. తహశీల్దార్ కార్యాలయం లోను అత్యవసర డిజిటల్ సర్టిఫికేట్ లు కీ జాప్యం జరుగుతుండటం ఒక వైపు కొత్తగా పింఛన్ దరఖాస్తు లబ్ధిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చూడాలి జిల్లా కలెక్టర్ ఏ శాఖ పై గట్టి గా మందలింపులు చేస్తారో.

# నెల్లూరు జిల్లా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకన్న...


## సిపిఎం సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు జిల్లా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకన్న ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా గూడూరు సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ జక్కా వెంకన్న భూస్వామి కుటుంబంలో జన్మించి పేదల హక్కుల కోసం జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన గొప్ప మార్క్స్ట్ నాయకుడని 1930 నవంబర్ మూడున నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా దామరమడుగు గ్రామంలో జక్కా రమణారెడ్డి,శంకరమ్మ దంపతులకు జన్మించారని ప్రాథమిక విద్య దామరమడుగులో ఉన్నత విద్య బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరులో కొనసాగిందని దక్షిణ కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య పెద్దమ్మ మనవడు కావడం వల్ల చిన్నతనం నుంచే ఆయన భావజాలంతో ప్రభావితులయ్యారని సుందరయ్య స్ఫూర్తితో తన పేరులోని కుల చిహ్నమైన రెడ్డిని తొలగించుకొని చట్టబద్ధంగా వెంకయ్యగా మార్చుకున్నారని అంతేకాకుండా తనకు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని సైతం పేదలకు పార్టీకి అంకితం చేశారని, జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక కార్యదర్శిగా 1967 లో బాధ్యతలు చేపట్టి నిరుపేదలకు వేలాది ఎకరాల భూములు దక్కేలా భూపోరాటాలను నడిపారని, ప్రజా ప్రతినిధిగా 1985 మరియు 1994 లలో నెల్లూరు జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభ కు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సమస్యలపై శాసనసభలో గళం వినిపించారని ఆయన చివరి శ్వాస విడిచేంతవరకు మార్క్స్ట్ సిద్ధాంతాలకు కట్టుబడి సామాన్య జీవితం గడిపారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఎం పార్టీ కార్యదర్శి జోగి శివకుమార్ నాయకులు పామంజి మణి, బి.వి.రమణయ్య అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, పి.శ్రీనివాసులు,ఎస్.డి. రఫీ, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

# అమ్మవారి జాతర సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి వారి గురువారెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

శుక్రవారం ఏర్పేడు మండలం నాగంపల్లి లో జరిగి జాతర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డిని గ్రామ పెద్దలు సుబ్బరామిరెడ్డి తదితరులు అమ్మవారి శాలువా పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్య నిర్వాహ కార్యదర్శి కృష్ణవేణి ఏర్పేడు మండల ప్రధాన కార్యదర్శి మునిరెడ్డి పార్టీ నాయకులు మురళీ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎం సి పి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు సకాలంలో మంజూరు చేయాలి : జిల్లా జాయింట్ కలెక్టర్



## విద్యా రుణాలను ప్రాధాన్యతగా తీసుకొని బ్యాంకర్లు రుణాలను సకాలంలో మంజూరు చేయాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎం సి పి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం చైర్మన్ హోదాలో జిల్లా జాయింట్ , ఆర్బిఐ ఎల్డీఓ రవీంద్ర బాబు ,నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం గుంటూరు రవి కుమార్, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ సామంచి శర్మ , వివిధ బ్యాంకు అధికారులుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ...వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎం సి పి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. తిరుపతి జిల్లాలో పలు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, విద్యకు సంబంధించిన రుణాల విషయంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. అన్ని విద్యాలయాల్లో విద్యా రుణాలకు సంబంధించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని. రుణాల మంజూరు శాతం పెంచాలన్నారు. పి ఎం ఈ జి పి పథకం రుణాలు మంజూరైన యూనిట్లు అన్ని గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు రుణాల మంజూరు విషయంలో వెనకబడి ఉన్నాయని ఎలాంటి జాప్యం చేయకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్లందరూ రుణాల మంజూరు లో నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చు కోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్టీఆర్ భరోసా పథకమును ప్రాధాన్యతగా తీసుకుంటుందని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కి సంబంధించి బ్యాంకర్లు ఎలాంటి అలసత్వం లేకుండా నగదు సకాలంలో అందేలా చూడాలన్నారు. జిల్లాలో ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ లావాదేవీల పై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు చిత్తూరు పోలీసుల కఠిన కార్యాచరణ

## 'ఆపరేషన్ దండాయన'తో నేరస్థులపై ఉక్కుపాదం






ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, వారిపై జరిగే నేరాలకు పాల్పడే వారికి త్వరితగతిన శిక్షలు పడేలా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా "ఆపరేషన్ దండాయన" కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళా మరియు శిశు భద్రత విభాగం ఐజీపీ బి. రాజకుమారి, ఐపీఎస్ పర్యవేక్షణలో రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "స్పీడ్ ట్రయల్ మానిటరింగ్" విధానాన్ని జిల్లాలో క్షేత్రస్థాయిలో వేగవంతం చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో మహిళలపై జరిగే అత్యాచారాలు, గృహ హింస, పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల్లో నేరస్థులపై కఠిన నిఘా ఉంచేందుకు, నేరాల నియంత్రణకు "శక్తి" కార్యక్రమాల్లో భాగంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళా భద్రతకు సంబంధించిన గణాంకాలను వెల్లడిస్తూ, జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు మహిళలపై నేరాలలో 16 కేసుల్లో నిందితులకు కోర్టుల ద్వారా శిక్షలు పడేలా పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో జిల్లా పోలీస్ యంత్రాంగం "జీరో టాలరెన్స్" విధానం అవలంబిస్తోందని, నిందితులు ఎంతటి ప్రభావశీలురైనా చట్టం ముందు తప్పించుకోలేరని హెచ్చరించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ఈ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని, మహిళల రక్షణ కోసం ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. "స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్" ద్వారా విచారణలో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నేరస్థులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంచలనాత్మక కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. జిల్లాలో పదే పదే నేరాలకు పాల్పడే పునరావృత నేరస్థులు, అనుమానితులపై నిఘా కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా "సెక్సువల్ అఫెండర్ షీట్లు" తెరిచామని, జియో ట్యాగింగ్, "నైబర్ హుడ్ వాచ్" పద్ధతుల ద్వారా వారి కదలికలను నిరంతరం గమనిస్తున్నట్లు వెల్లడించారు. బాధితులకు తగిన రక్షణ కల్పిస్తూ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కౌన్సెలింగ్, ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని వివరించారు. కేవలం శిక్షించడమే కాకుండా నేరస్థుల్లో మార్పు తీసుకువచ్చేందుకు సామాజిక కార్యకర్తల భాగస్వామ్యంతో జిల్లావ్యాప్తంగా "పరివర్తన సదస్సులు" నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మహిళలపై జరిగిన నేరాల్లో కోర్టులు విధించిన కఠిన తీర్పుల వివరాలను జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా ప్రచారం చేసి యువతలో చట్టాలపై అవగాహన పెంపొందించాలని పోలీస్ అధికారులను ఎస్పీ తుషార్ దూడి, ఐపీఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ డాక్టర్ తరుణ్ పహ్వా, ఐపీఎస్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ మురళీమోహన్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మనోహర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల ఆరోగ్య భద్రతకు చిత్తూరు పోలీసుల ప్రత్యేక చర్యలు

## ఉచిత కంటి, దంత వైద్య శిబిరంతో సిబ్బందికి వైద్య సేవలు






ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత కంటి మరియు దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్‌లో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్, తిరుపతి మరియు డాక్టర్ అరుల్స్ డెంటల్ కేర్ వైద్య బృందాలు పాల్గొని పోలీసు సిబ్బందికి వైద్య సేవలు అందించాయి. ఈ కార్యక్రమాన్ని నాన్ కేడర్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎం. దేవదాస్ సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నాన్ కేడర్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా ఎండ, దుమ్ము, కాలుష్యం, ఒత్తిడి వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్న పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు.జిల్లా పోలీసు శాఖ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి వైద్య శిబిరాలు వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స పొందేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కంటి మరియు దంత ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎం. దేవదాస్ మాట్లాడుతూ ఈ శిబిరంలో వైద్య నిపుణులు పోలీసు అధికారులు, సిబ్బందికి కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారని తెలిపారు. అలాగే ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అవగాహన కూడా కల్పించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ సుధాకర్, ఆర్.ఐ వెల్ఫేర్ చంద్రశేఖర్, డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ మరియు డాక్టర్ అరుల్స్ డెంటల్ కేర్ వైద్య బృంద సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే టిడిపి ధ్యేయం

## - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాల నుండి ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున మహానాడు నిర్వహిస్తున్నామని, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా విపత్తు సమయంలో కూడా మహానాడు ను జూమ్ యాప్ ద్వారా నిర్వహించామన్నారు. ప్రస్తుతం యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇందున పొదుపు చేయాలని ఉద్దేశంతో, 1875 కస్టర్ల కు సంబంధించి వాళ్ల వాళ్ల ముఖ్య నాయకులతో 27 28 తేదీలలో మహానాడు ను ఆన్లైన్ ద్వారా, ఆఫ్లైన్ ద్వారా, ఘనంగా నిర్వహించామని, భారీ ఎత్తున సక్సెస్ అయిందని తెలిపారు. మహానాడు ఎప్పుడు నిర్వహించిన ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, వారి కోరిక అనుగుణంగా తీర్మానాలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఈ మహానాడు నూతనంగా టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో జరగడం ప్రాధాన్యతను సంతరించుకున్నదని పేర్కొన్నారు. 17 లక్షల పైన కార్యకర్తలు నాయకులు కస్టర్ల సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. గతంలో ఎన్టీఆర్ మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారని, ఆస్తిలో సమాన హక్కును కల్పించాలని, ఇప్పుడు నారా లోకేష్ పార్లమెంటు,అసెంబ్లీ, స్థానాలకు మహిళలకు భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టిడిపి 33% మహిళా రిజర్వేషన్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నదని మహానాడు వేదికగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వ్యవస్థలను నాశనం చేశారని, నీ వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా లూటీ చేసి, దోపిడీ రాజ్యంలో వాళ్ళ జేబులు నింపుకున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారని అన్నారు. కోటమీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ బిల్లులు పెంచబోమని చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామని మహా వేదికగా మా నాయకులు చెప్పారన్నారు. బీసీ నాయకుల అందరితో సమావేశమై, చర్చించి, ఆదరణ త్రీ కింద అందరికీ పథకాలు అందేలా చేస్తామని తెలిపారు. సభ్యత్వం ఉన్న టిడిపి కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కోసం 160 కోట్ల ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని మహానాడు సందర్భంగా తెలిపారు అన్నారు. ఆంధ్రప్రదేశ్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 నెలలలో సాధించామన్నారు. 23 లక్షల ఉద్యోగాల రోకల్పన చేసి, ప్రతి సంవత్సరం జనవరి నెలలో డీఎస్సీ ని నిర్వహిస్తున్నామని టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తెలిపారు అన్నారు. రాజారెడ్డి కుటుంబ పాలనలో ఎవరైతే నష్టపోయిన బాధితులు వాళ్ల బాధలు చెప్పుకుంటున్నారని, వాళ్లు చేసినా అరాచకాలు ప్రజలకు తెలియజేస్తున్నారని చెప్పారు. ప్రజల సంక్షేమ అనుగుణంగానే పథకాలు రూపొందుతున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్, ఈ నాయకులు కృషి చేస్తున్నారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రపంచ ఋతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మహిళలు, బాలికలకు ఆరోగ్య అవగాహన

### పరిశుభ్రత పాటిస్తేనే ఇన్ఫెక్షన్లకు దూరం - హెల్త్ సూపర్వైజర్ కామరాజు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు ఆరోగ్య సిబ్బందితో కలిసి రేణిగుంటలోని వేణుగోపాలపురంలో మహిళలు మరియు యుక్తవయస్సు బాలికలకు "ప్రపంచ ఋతు పరిశుభ్రత దినోత్సవం" సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ కామరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 28న ప్రపంచ ఋతు పరిశుభ్రత దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఋతుస్రావం అనేది యుక్తవయస్సు బాలికల నుంచి మహిళల వరకు సహజంగా జరిగే శరీర ధర్మమని, ఈ సమయంలో పరిశుభ్రత పాటించడం ప్రతి మహిళ ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని వివరించారు. ప్రతి 28 రోజులకు ఒకసారి మహిళలలో జరిగే ఈ ఋతుచక్ర సమయంలో ఇన్ఫెక్షన్లు, అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ఎంతో అవసరమని తెలిపారు. ఋతుచక్ర సమయంలో శానిటరీ ప్యాడ్లు లేదా మెన్స్ట్రువల్ కప్పులను కనీసం ఆరు గంటలకొకసారి మార్చాలని, ఎక్కువసేపు ఒకే ప్యాడ్ వాడటం వల్ల ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుందని చెప్పారు. రోజుకు కనీసం రెండుసార్లు గోరువెచ్చని నీటితో జననేంద్రియ ప్రాంతాన్ని శుభ్రం చేసుకోవాలని సూచించారు. మల విసర్జన అనంతరం పరిశుభ్రతను సరైన విధంగా పాటించడం ద్వారా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లను నివారించవచ్చని తెలిపారు. సువాసన గల సబ్బులు లేదా రసాయన ఉత్పత్తులను ప్రైవేట్ భాగాల పరిశుభ్రత కోసం ఉపయోగించరాదని, అవి చికాకులు, ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయని హెచ్చరించారు. పీరియడ్స్ సమయంలో గాలి బాగా ఆడే కాటన్ లోదుస్తులు ధరించడం మంచిదని, తేమ ఎక్కువగా ఉండటం వల్ల బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఉందని వివరించారు. వాడిన ప్యాడ్లను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పేపర్‌లో చుట్టి డస్ట్‌బిన్‌లో వేయాలని, టాయిలెట్లలో వేయరాదని సూచించారు. ఋతుచక్ర సమయంలో పోషకాహారం తీసుకోవడం, సరిపడ నిద్రపోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలు, బాలికలు, కళాశాల విద్యార్థినుల్లో ఋతుచక్ర పరిశుభ్రతపై అవగాహన పెంచడం, అపోహలు మరియు సామాజిక కళంకాన్ని తొలగించడం కోసమే ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. భారత ప్రభుత్వం మరియు వైద్య ఆరోగ్య శాఖలు గ్రామీణ ప్రాంతాల్లో శానిటరీ నాప్‌కిన్ల లభ్యత పెంచడం, వాటి సురక్షిత పారవేత కోసం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ప్రతి మహిళ ఎలాంటి వివక్ష లేకుండా సురక్షితంగా, గౌరవప్రదంగా తమ ఋతుచక్రాన్ని నిర్వహించుకునే వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లోహిత, ఆశా కార్యకర్తలు లక్ష్మీప్రసన్న, శశిరేఖ, మహిళలు మరియు యుక్తవయస్సు బాలికలు పాల్గొన్నారు.

# హాలాహలాన్ని నిలిపిన దివ్యక్షేత్రం

### శ్రీకాళహస్తిలో భక్తులను కట్టిపడేస్తున్న శ్రీ మణికర్ణికేశ్వరస్వామి మహిమ

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి స్పెషల్ స్టోరీ



ఆధ్యాత్మిక వైభవానికి నిలయమైన శ్రీకాళహస్తిలో ప్రసిద్ధ శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానానికి ఉప దేవాలయంగా వెలసిన శ్రీ మణికర్ణికేశ్వరస్వామి ఆలయం అపారమైన చారిత్రక, పౌరాణిక విశిష్టతను కలిగి ఉంది. శైవ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన ఈ ఆలయం, శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రధాన ఆలయ నిర్మాణానికి పూర్వమే నిర్మించబడిన ప్రాచీన దేవాలయంగా భావించబడుతోంది. శతాబ్దాల చరిత్రను సాక్ష్యంగా నిలబెట్టుకున్న ఈ ఆలయానికి 2015 మరియు 2016 సంవత్సరాల్లో పునర్నిర్మాణ పనులు చేపట్టి వైభవంగా కుంభాభిషేకం నిర్వహించారు. పురాణాల ప్రకారం సముద్ర మథనం సమయంలో వెలువడిన హాలాహల విషాన్ని సృష్టి రక్షణ కోసం పరమశివుడు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆ మహా విషం శివుని శరీరమంతా వ్యాపించకుండా అమ్మవారు తన హస్తముతో శివుని కంఠ భాగాన్ని ఆపి నిలిపారని పురాణాలు చెబుతున్నాయి. "మణి" అంటే కంఠ భాగంలోని దివ్య కాంతి, "కర్ణిక" అంటే కంఠ ప్రాంతం అనే అర్థాలతో స్వామివారు "మణికర్ణికేశ్వరుడు"గా, అమ్మవారు "మణికర్ణికాదేవి"గా భక్తుల ఆరాధన పొందుతున్నారు. ఇదే కారణంగా పరమశివుడు నీలకంఠుడిగా ప్రసిద్ధి చెందినట్లు శైవ ఆగమాలు వివరిస్తాయి. ఈ ఆలయంలో నిర్వహించే ప్రదోషకాల అభిషేకాలు అత్యంత విశిష్టమైనవిగా భావించబడుతున్నాయి. ప్రతి ప్రదోష సమయంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, అభిషేకాలను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ప్రదోషకాలంలో స్వామివారిని దర్శిస్తే పాప విమోచనం కలుగుతుందని, ఆరోగ్య సమస్యలు తొలగి కుటుంబంలో శాంతి, ఐశ్వర్యాలు నెలకొంటాయని భక్తుల విశ్వాసం. ఈ దేవాలయంలోని మరో ప్రత్యేకత "మణికర్ణికా తీర్థం"గా ప్రసిద్ధి చెందిన పవిత్ర బావి. ఈ తీర్థ జలాలకు ప్రత్యేక ఔషధ గుణాలు ఉన్నాయని స్థానిక భక్తులు విశ్వసిస్తున్నారు. శరీరంలోని విష పదార్థాలను తొలగించి ఆరోగ్యాన్ని కాపాడే దివ్యశక్తి ఈ తీర్థానికి ఉందని పురాతన కాలం నుంచి ప్రచారం కొనసాగుతోంది. అందువల్ల భక్తులు ఈ తీర్థ జలాన్ని పవిత్రంగా భావించి సేవిస్తున్నారు. శ్రీకాళహస్తి క్షేత్రానికి వచ్చే భక్తులు ప్రధాన ఆలయ దర్శనంతో పాటు శ్రీ మణికర్ణికేశ్వరస్వామి ఆలయాన్ని కూడా తప్పనిసరిగా దర్శించుకుంటారు. చరిత్ర, పురాణం, ఆధ్యాత్మికత కలిసిన ఈ పవిత్ర క్షేత్రం భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తోంది. ప్రశాంత వాతావరణం, పురాతన శిల్పకళ, దైవ చైతన్యం ఈ ఆలయాన్ని మరింత విశిష్టంగా నిలబెడుతున్నాయి. ఆరోగ్యం, ఆధ్యాత్మిక శాంతి, దైవ అనుగ్రహం కోసం భక్తులు అధిక సంఖ్యలో ఈ క్షేత్రాన్ని సందర్శిస్తూ స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు.

# సూర్యతేజస్సులో దివ్య దర్శనం ఇచ్చిన గోవిందరాజస్వామి

### సూర్యప్రభ వాహనసేవలో భక్తుల ఆధ్యాత్మిక పరవశం 30న వైభవంగా రథోత్సవం.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి





తిరుపతిలోని గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శుక్రవారం ఉదయం గోవిందరాజస్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చి అనుగ్రహించారు. సూర్యభగవానుని తేజస్సును ప్రతిబింబించే ఈ వాహనసేవ భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు స్వామివారు తిరుపతి నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, కేరళ కళాకారుల డ్రమ్స్, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ అంగరంగ వైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ గోవింద నామస్మరణతో వీధులను మార్మోగించారు. సూర్యుడు తేజోమయుడు, సకల రోగ నివారకుడు, జగత్తుకు చైతన్యప్రదాతగా పురాణాలు వర్ణిస్తున్నాయి. వర్షాలు, పంటలు, ఓషధులు, జీవజాలం అన్నీ సూర్యుని కరుణాకటాక్షంతోనే అభివృద్ధి చెందుతాయని వేదాలు తెలియజేస్తున్నాయి. అటువంటి సూర్యతేజస్సు స్వరూపుడైన శ్రీమన్నారాయణుడు సూర్యప్రభ వాహనంపై దర్శనమివ్వడం విశేష ఆధ్యాత్మిక సందేశాన్ని అందించింది. అనంతరం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారికి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, వివిధ రకాల పండ్ల రసాలతో స్వామివారికి అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ వైభవంగా జరుగనుంది. అనంతరం స్వామివారు కల్యాణకట్ట మండపానికి వేంచేసి, అక్కడ తేరుచూపు అనంతరం తిరిగి వాహన మండపానికి చేరుకుంటారు. రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవోపేతమైన రథోత్సవం మే 30వ తేదీ శనివారం ఉదయం 5.40 గంటలకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈఓ నారాయణ చౌదరి, ఏవీఎస్వో శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు చిరంజీవి, శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు ధనుంజయ, రంజిత్ తదితర అధికారులు, ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాకాలలో ఉచిత యోగ క్లాసులు ప్రారంభం,వినియోగం చేసుకోండి....యోగ మాస్టర్ ప్రకాష్

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పంచాయతీ రామకృష్ణ మందిరం వద్ద ఆదివారం మే 31వ తేదీ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ఉచిత యోగ క్లాసులు నిర్వహించబడునని యోగ మాస్టర్ ప్రకాష్ తెలిపారు.యోగ గురువు నిర్మలానంద స్వామి శిష్యులచే జూన్ 21వ తేదీ వరకు క్లాసులు నిర్వహించబడునని చెప్పారు.యోగ ఒత్తిడిని తగ్గించి బీపీ,షుగర్,థైరాయిడ్,గ్యాస్,మలబద్ధకం వంటి సమస్యలు దూరం అవుతాయని చెప్పారు.యోగా క్లాసులకు హాజరయ్యే వారు యోగ మాట్ లేదా బెడ్ షీట్,వాటర్ బాటిల్ తీసుకురావలెనని చెప్పారు.శారీరక ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు యోగా ఉత్తమ మార్గమని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని యోగ మాస్టర్స్ సురేంద్రబాబు,బాలాజీ,చిట్టి,తదితరులు పేర్కొన్నారు.

## శివయ్య సేవలో రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్యే రాజమండ్రి కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసి యున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గుర్రప్ప శెట్టి, అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి రాహు కేతు పూజలు, అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. సదరు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బిక్ వెంకటేశులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గుర్రప్ప శెట్ట, ఆలయ ఏ ఈ ఓ విద్యా సాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీ పి ఆర్ ఓ రవి, జమేదార్ దామోదర్ పాల్గొన్నారు.



## తిరుపతి నియోజకవర్గం బి.ఎల్.ఎలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి నియోజకవర్గం బి.ఎల్.ఎలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుపతి--చిత్తూరు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యుడు గురుమూర్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి దీూాలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే పరిస్థితులు, ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీలు, డ్రాఫ్ట్ జాబితా పరిశీలన, క్లెయిమ్స్ ఉ అభ్యంతరాల ప్రక్రియ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. ప్రతి నిజమైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బీఎల్ ఏ లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





## "పరీక్ష చేద్దాం -- మత్తును వదిలిద్దాం"

### తిరుపతి జిల్లా పోలీసుల డ్రగ్స్‌పై దండయాత్ర--2.0లో విస్తృత అవగాహన కార్యక్రమాలు


ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి




తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "డ్రగ్స్‌పై దండయాత్ర--2.0" కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ సూచనలతో, అదనపు ఎస్పీ (క్రైమ్స్) ఆర్ల శ్రీనివాసరావు నేతృత్వంలో, రేణిగుంట సబ్ డివిజన్ పోలీసు అధికారి వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రైల్వేకోడూరు పట్టణంలోని మామిడికాయల మార్కెట్ వద్ద, ఓబులవారిపల్లి మండలంలోని ఏపీఎండీసీ ప్రాంతం, మంగంపేట వద్ద ప్రత్యేక డ్రగ్ అవగాహన మరియు పరీక్షా కార్యక్రమం నిర్వహించారు.

## సమస్యలకు పరిష్కారం చూపినందున పదిపుట్లబైలు రైతులు హర్షం..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి :



చంద్రగిరి నియోజకవర్గం,పాకాల మండలంలో సగటున ఒక గ్రామంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు 'ఒక నెల,ఒక గ్రామం,నాలుగు దఫాలుగా గ్రామ సందర్శనలో భాగంగా పదిపుట్ల బైలు పంచాయతీ రైతు సేవా కేంద్రంలో గ్రామ రైతులు తో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పాకాల తహశీల్దార్ ఎ.శివరాం సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ నాలుగో సందర్శనలో భాగంగా సదరు గ్రామ సభలో ఇదివరకే మూడు దపాలలో సదరు కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలకు సంబంధించి పరిష్కారం చూపడం జరిగినదని తెలిపారు. ప్రజలు తమ సమస్య లకు సంబంధించి పరిష్కారం లభించినందున సదరు రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఒక నెల,ఒక గ్రామం కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ అధికారులు తహశీల్దార్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్,మండల సర్వేయర్, ఎంపీడీఓ, జలవనరులు, పంచాయతీరాజ్, గ్రామీణభివృద్ధి శాఖలఇంజనీర్లు, అటవీ,దేవదాయ శాఖల అధికారులు బృందంలో సభ్యులుగా ఉండి,ఒక నెలలో నాలుగు దఫాలుగా అధికారుల బృందం మండలంలో ఓ గ్రామానికి వెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారు.ఈకార్యక్రమంలో ఆర్.ఐ వినోద్ రాయ్, వి.ఆర్.ఓ వి.వెంకట రాజేష్,సర్వేయర్ డి.దామోదర్, రైతులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బి.ఎల్.ఏలు, పార్టీ ముఖ్యనేతలకు ముఖ్య విజ్ఞప్తి...

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.



కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజక వర్గంలో అతి త్వరలో చేపట్టున్న ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున నియమితులైన బి.ఎల్.ఏలకు సమగ్ర అవగాహన కల్పించేందుకు వీలుగా ప్రత్యేక అవగాహనా సదస్సును నిర్వహించడం జరుగుతోంది. ఈ సదస్సుకు రాష్ట్ర, జిల్లా పార్టీకి చెందిన అతిరథ మహారథులు అందరూ హాజరవుతారు. చంద్రగిరి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సదస్సుకు ప్రతి ఒక్క బి.ఎల్.ఏ తప్పక హాజరు కాగలరని మనవి. పంచాయతీ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా పార్టీకి చెందిన ముఖ్యనేతలు బాధ్యత తీసుకుని బి.ఎల్.ఏలను తమ వెంట తప్పక తీసుకుని రాగలరని కోరుతున్నాము.

## ఈ-కేవైసీ పూర్తి చేయకపోతే రేషన్ యూనిట్ల తొలగింపు

### -చౌక దుకాణాల డీలర్ల సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ హారతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రేషన్ కార్డు వినియోగదారులు ఈ కేవైసీ చేయించుకోకపోతే కార్డులకు సంబంధించిన యూనిట్లను తొలగించడం జరుగుతుందని సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ హారతి పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో పౌరసర ఫరాల శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న చౌక దుకాణాల డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, మండల పరిధిలో ఇంకా అనేక రేషన్ కార్డు యూనిట్ల ఈ-కేవైసీ ప్రక్రియ పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అర్బన్ పరిధిలో 6,239 ఈ-కేవైసీ యూనిట్లు, రూరల్ పరిధిలో 2,412 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఈ-కేవైసీ ప్రక్రియను జూన్ 2వ తేదీలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని డీలర్లకు సూచించారు. నిర్ణీత గడువులోపు ఈ-కేవైసీ పూర్తి చేయని యూనిట్లను తొలగించే అవకాశం ఉందని హెచ్చరించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఈ-కేవైసీ పూర్తి చేసుకునేలా డీలర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్న చౌక దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్

శనివారం, మే 30, 2026

12

# మూడో రోజూ ప్రశాంతంగా సప్లమెంటరీ, ఓపెన్ స్కూల్ పరీక్షలు

## మచిలీపట్నంలోని పలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



జిల్లాలో మూడవరోజు పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ (గణితం) పరీక్షలు, ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత సజావుగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు మచిలీపట్నం పట్టణ పరిధిలోని పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.పరీక్షా కేంద్రాల పరిశీలనజిల్లా విద్యాశాఖాధికారి పట్ట ణంలోని ప్రధాన కేంద్రాలైన బాలాజీ విద్యాలయం, జైహింద్ హై స్కూల్, నిర్మల హై స్కూల్ మరి యు మున్సిపల్ హై స్కూల్ పార్క్ లలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న పదో తరగతి సప్లమెంటరీ, ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ తీరును ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు.నిబంధనల ప్రకారం నిర్వహణపరీక్షలు ఎక్క డా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో, ప్రభుత్వ నిబం ధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించబడుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు పక్కాగా అమలు చేశామని ఆయన పేర్కొన్నారు.

# లాయర్ ముసుగులో మడ అడవుల వేట

**పెదపట్నంలో 450 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా?**

**ప్రైవేట్ సైన్యం, పెంపుడు కుక్కలతో దాడులు..**


**సహా న్యాయవాది జీవీ రమణ సంచలన ఆరోపణలురంగంలోకి దిగిన ఆర్డీవో..**

**విచారణకు కలెక్టర్ ఆదేశం**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

న్యాయాన్ని రక్షించాల్సిన నల్లకోటు వెనుక నల్లటి అక్రమాల సామ్రాజ్యం నడుస్తోందా? చట్టాన్ని కాపాడాల్సిన చేతులే.. సముద్ర తీరప్రాంతాన్ని మింగేస్తున్నాయా? అంటే అవుననే సమాధానం ఇస్తున్నారు సహా న్యాయవాది జీవీ రమణ. మచిలీపట్నం నార్త్ మండలం పెదపట్నం గ్రామ శివారు గొల్లగూడెం పరిసరాల్లో లాయర్ ముసుగులో జరుగుతున్న ఒక భారీ భూ కుంభకోణాన్ని ఆయన ఆధారాలతో సహా బట్టబయలు చేశారు. ప్రకృతి ప్రసాదించిన మడ అడవులను నరికివేస్తూ, సుమారు 450 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక లాయర్ అనధికారికంగా ఆక్రమించారంటూ చేసిన ఆరోపణలు ఇప్పుడు జిల్లావ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి.అధికారులు, రాజకీయ నాయకుల అండదండలుఎలాంటి అనుమతి పత్రాలు లేకుండానే, ప్రభుత్వ సర్వే నెంబర్లలోని వందలాది ఎకరాల భూములను రాత్రికి రాత్రే రొయ్యల చెరువులుగా మార్చేశారని జీవీ రమణ మండిపడ్డారు. ఈ భారీ కబ్జా పర్వానికి కొందరు జిల్లా స్థాయి అధికారులు, రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. నాలుగు నెలల పాటు క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి, పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాతే తాను మీడియా ముందుకు వచ్చానని ఆయన స్పష్టం చేశారు.భయభ్రాంతుల్లో స్థానికులు.. ప్రశ్నిస్తే ప్రైవేట్ సైన్యంతో దాడులులాయర్ ముసుగులో నేరాలకు పాల్పడుతున్న సదరు వ్యక్తి (అంగర రంగనాథ్) అక్రమాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై ప్రైవేట్ సైన్యంతో పాటు, పెంపుడు కుక్కలను ఉసిగొల్పి దాడులు చేయిస్తున్నారు. అంతటితో ఆగకుండా బాధితులపైనే అక్రమ కేసులు బనాయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అని జీవీ రమణ ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే విచారణ జరగాలిఒకవైపు పర్యావరణానికి గుండెకాయ లాంటి మడ అడవులు అంతరించిపోతుంటే.. మరోవైపు మూగజీవాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. లాయర్ ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్న సదరు వ్యక్తిపై న్యాయశాఖ పూర్తిస్థాయిలో విచారణ జరిపి, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాది రమణ డిమాండ్ చేశారు.ప్రజాభూమి డిమాండ్: ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం నిద్ర మేల్కొంటుందా?కోట్ల విలువైన భూమిని కాపాడాలి కోట్ల రూపాయల విలువైన 450 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాకోరుల నుండి తక్షణమే స్వాధీనం చేసుకోవాలి.మడ అడవులను రక్షించాలి




ధ్వంసమవుతున్న మడ అడవులను, వన్యప్రాణులను రక్షించడానికి అటవీ, రెవెన్యూ శాఖలు తక్షణమే ఉమ్మడిగా రంగంలోకి దిగాలి.ఉన్నత స్థాయి కమిటీ వేయాలి ఈ వ్యవహారంపై ఒక ఉన్నత స్థాయి కమిటీతో సమగ్ర దర్యాప్తు జరిపించి, నిజానిజాలు వెలికితీసి బాధ్యులను కటకటాల్లోకి నెట్టాలి.కలెక్టర్‌కు ఫిర్యాదు.. ఆర్డీవో ఎంక్వైరీకి ఆదేశంఈ సున్నితమైన మరియు భారీ భూ కుంభకోణం వ్యవహారంపై న్యాయవాది జీవీ రమణ జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నివేదిక సమర్పించాలని ఆర్డీవోను ఆదేశించారు. లాయర్ ముసుగులో సాగుతున్న ఈ అక్రమ రొయ్యల చెరువుల సామ్రాజ్యంపై రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోబోతుందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

# గ్రామీణ తపాలా జీవిత బీమా క్లెయిమ్ చెక్కు పంపిణీ

**రూ. 2,09,600/- లబ్ధిదారురాలికి అందజేసిన**

**పోస్టల్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం తపాలా విభాగం పరిధిలోని పామర్రు మండలం, ఇనంపూడి గ్రామానికి చెందిన దివంగత నంబూ రి కామాక్షి రావు తీసుకున్న గ్రామీణ తపాలా జీవిత బీమా (RPLI) పాలసీకి సంబంధించిన డెత్ క్లెయిమ్ మొత్తాన్ని తపాలా శాఖ లబ్ధిదారులకు అందజేసింది. రూ. 2,09, 600/- విలువైన చెక్కును ఆయన నామినీ, భార్య అయిన నంబూరి ప్రసన్న కుమారికి మచిలీపట్నం తపాలా విభాగ సూపరింటెండెంట్ బి. శ్రీనివాస రావు గారు శుక్రవారం చేతుల మీదుగా అందజేశారు.తక్కువ ప్రీమియం – అధిక భద్రత: సూపరింటెండెంట్ఈ సందర్భంగా పోస్టల్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాస రావు మాట్లాడుతూ... తపాలా శాఖ అందిస్తున్న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (PLI), గ్రామీణ తపాలా జీవిత బీమా (RPLI) మరియు వివిధ పొదుపు పథకాలు ప్రజలకు అత్యంత భద్రతతో కూడుకున్నవని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు తక్కువ ప్రీమియంతో అధిక భద్రతను కల్పించే RPLI పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. తపాలా శాఖ అందిస్తున్న సేవలు ప్రజల ఆర్థిక భద్రతకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఆపత్కాలంలో మరియు అవసర సమయాల్లో ఇవి కుటుంబాలకు బలమైన ఆర్థిక అండగా నిలుస్తాయి. బి. శ్రీనివాస రావు, పోస్టల్ సూపరింటెండెంట్ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో సంబంధిత తపాలా అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దోష రహిత ఓటర్ల జాబితా ధ్యేయంగా సర్..

- **ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకం**
- **అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం..ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం సర్ ప్రక్రియ ప్రాథమిక ఉద్దేశం**
- **క్షేత్రస్థాయిలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్ల పాత్ర ముఖ్యం**
- **సర్ స్ఫూర్తికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది నిబద్ధతతో సేవలందించాలి**
- **ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) కార్యదర్శులు సంతోష్ కుమార్ దూబే, నవీన్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకమని, దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రణాళికాయుత కృషి జరుగుతోందని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) కార్యదర్శులు సంతోష్ కుమార్ దూబే, నవీన్ కుమార్ అన్నారు. సర్ ప్రక్రియ సన్నద్ధత, సమీక్షా సమావేశం శుక్రవారం నగరంలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఈసీఐ కార్యదర్శులు సంతోష్ కుమార్ దూబే, నవీన్ కుమార్, అండర్ సెక్రటరీ శిష్ రామ్, రాష్ట్ర సీఈవో కార్యాలయ అడిషనల్ సీఈవో ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో పాటు ఎన్‌టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఈఆర వో, ఏఈఆర్‌వోలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై ఈసీఐ సెక్రటరీలు దిశానిర్దేశం చేశారు.సర్ ప్రక్రియకు సన్నద్ధత, అధికారులు, సిబ్బందికి శిక్షణ, రాజకీయ పార్టీలతో సమావేశాలు, ఎన్యూమ రేషన్ ఫారాల (ఈఎఫ్) జనరేషన్, ప్రింటింగ్, ఈఎఫ్‌ల అందజేత, బీఎల్‌వో కిట్లు తదితరాల గురించి వివరించారు.

పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, ఓటర్ల మ్యాపింగ్ ప్రతి విషయం గురించి తెలియజేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి జూన్ 5 నుంచి 14వ తేదీ వరకు సన్నద్ధత కార్యకలాపాలు జరుగుతాయని.. ఆపై జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్ వోల ద్వారా ఇంటింటి సర్వే జరుగుతుందని వివరించారు. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అబ్జెక్షన్ల స్వీకరణ ఉం టుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచు రించ డం జరుగుతుందని వివరించారు.ఈసీఐ సెక్రటరీ సంతోష్ కుమార్ దూబే మాట్లాడుతూ అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్య కరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా సర్ ప్రక్రియ చేపట్టడం జరిగింద న్నారు. ఇందుకు సం బంధించి పార దర్శ కతకు పెద్దపీట వేయడం జరుగుతుంద న్నారు. రాజకీ య పార్టీలు, భాగస్వామ్య పక్షాల సహకారంతో ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యూ మరేషన్ ఫారా లను పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే స మ య ంలో బీఎల్‌వోలు తమ వద్ద తగినన్ని ఫారం-6, 7, 8 తదితరాలను అందు బాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం గరిష్టంగా 1200 మంది ఓటర్లకు మాత్రమే పరిమితం కావాలని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై నిబంధనల ప్రకారం హేతుబద్ధీకరణ జరగా లన్నారు. ఈ సమగ్ర సవరణ ప్రక్రియను గడువు లోగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.ఈసీఐ సెక్రటరీ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలను లోపరహితంగా, పారదర్శకంగా తీర్చిదిద్దడమే సర్ ప్రక్రియ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ప్రక్రియను పరిమితమైన కాలవ్యవధితో పూర్తిచేయాల్సి ఉన్నందున అధికా రులు, సిబ్బంది పూర్తి సమర్థ తతో, బాధ్యతాయుతంగా పనిచేసి నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి చిన్న పొరపాట్లకు (Errors) తావు లేకుండా, అత్యంత కచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలన్నారు. రాష్ట్ర సీఈవో కార్యాలయ అదనపు సీఈవో ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



కొత్త జిల్లాల ఏర్పాటు దృష్ట్యా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల హేతుబ ద్ధీకరణకు చొరవ చూపుతున్నట్లు తెలిపారు. తుది ప్రతిపాదనలను త్వరలోనే ఎన్ని కల సంఘం ఆమోదానికి పంపడం జరుగుతుందన్నారు. సర్ ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ముమ్మరంగా జరుగుతోం దన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం కోసం నియమితులైన ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు ఇప్పటికే సమగ్ర మైన శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు. బీఎల్ వోలకు ఐడీ కార్డుల పంపిణీ పూర్తయిందన్నారు. సర్ ప్రక్రియపై ఇప్పటికే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, వారి సహకారాన్ని కోరడం జరిగిందన్నారు.

పౌరులం దరూ, రాజకీయ పార్టీలు ఈ సర్ - 2026 ప్రక్రి య జయప్రదం కావడానికి సహకరించాలని, ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ నంబర్ 1950 ని సంప్రదించాలని కోరామ న్నారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడు తూ.. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సర్వసన్నద్ధంగా ఉన్నట్లు తెలి పారు. ఇది చాలా కీలకమైన ప్రక్రియ అని, ఈసీఐ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, సమగ్రమైన రీతిలో ఈ కార్యక్ర మాన్ని చేపట్టిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై దీని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో భాగస్వామ్యులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

# మహిళా రిజర్వేషన్లపై టీడీపీ సరికొత్త చరిత్ర

## లోకేష్ ప్రకటన చారిత్రాత్మకం..

**పార్లమెంట్ బిల్లుతో సంబంధం లేకుండానే 33%సీట్లు మహిళలకే.. ఎన్టీఆర్,**

**చంద్రబాబుల హయాం నుంచే మహిళా సాధికారతకు పెద్దపీట గత ప్రభుత్వంలో అరాచకాలు.. కూటమి పాలనలో ఆడబిడ్డలకు లభించిన పూర్తి భరోసా**

**ప్రెస్ మీట్‌లో ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మహిళా సాధికారతకు కట్టుబడి పనిచేస్తోందని, రాబోయే రోజుల్లో మహిళలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా మంత్రి నారా లోకేష్ మహానాడులో చేసిన 33 శాతం మహిళా రిజర్వే షన్ ప్రకటన అత్యంత చారిత్రాత్మకమైనదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ కొనియాడారు.పార్లమెంట్‌లో మహిళా రిజర్వేష న్ బిల్లు అమలుతో ఏమాత్రం సంబంధం లేకుండా, తెలుగుదేశం పార్టీ తరఫున మహిళ లకు స్వచ్ఛందంగా 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని లోకేష్ గారు ప్రకటించడం మహిళా శక్తికి ఇచ్చిన అద్భుత గౌరవమని ఆమె అభివర్ణించారు. మహిళలు నాయకత్వ స్థానాల్లో నిలవడానికి టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.చారిత్రక వారసత్వం.. టీడీపీదేఎన్టీఆర్ కాలం నుంచి నేటి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వరకు మహిళల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని అనూరాధ గుర్తుచేశారు. మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం దగ్గర నుం చి.. నేడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్న స్వయం సహాయక సంఘాల (DWACRA) బలోపేతం వరకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న ఘనత కేవలం తెలుగుదేశం పార్టీదే— పం చుమర్తి




అనూరాధ, ప్రభుత్వ విప్‌గత పాలకుల హయాంలో అరాచకాలు.. నేడు మారిన పరిస్థితులుగత జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మహిళలపై దాడులు, అరాచకాలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఆడబిడ్డలకు కనీస రక్షణ లేని పరిస్థితులు సృష్టించి, వారిని భయాందోళనలకు గురిచేశారని మండిపడ్డారు.అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారాయని ఆమె పేర్కొన్నారు.కఠిన వైఖరి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కఠిన నిర్ణయాల వల్ల మహిళల భద్రతకు భంగం కలిగించే వారు వణికి పోతున్నారు.శాంతిభద్రతలు అరాచకాలకు పాల్పడే వారు ఇప్పుడు చట్టానికి భయపడే పరిస్థితి వచ్చింది.మహిళా రక్షణ కూటమి ప్రభుత్వం మహిళల రక్షణ, గౌరవం, సాధికారతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తోంది.ఘనంగా ప్రెస్ మీట్ మహిళా నేతల సంఘీభావంమహిళా సాధికారతకు సరికొత్త బాటలు వేస్తూ లోకేష్ తీసు కున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి పంచు మర్తి అనూరాధ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభు త్వ విప్‌తో పాటు పలువురు ప్రముఖ మహి ళా నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటిం చారు.పాల్గొన్న ముఖ్య నాయకులుపమూల్పురి సాయి కళ్యాణి రాష్ట్ర కార్యదర్శి, టీడీపీబోలెం నాగమణి డైరెక్టర్, రాష్ట్ర స్వచంద్ర కార్పొరేషన్కృష్ణ కుమారి డైరెక్టర్, రాష్ట్ర SC కార్పొరేషన్నైడిపాముల స్వప్న డైరెక్టర్, రాష్ట్ర నాటక అకాడమీకనకదుర్గ మాజీ జడ్పీటీసీవసంత కుమారి జిల్లా కార్యదర్శి, టీడీపీఇతర ప్రతినిధులుఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు మైనేని ఇందిరా, యార్లగడ్డ సుధారాణి, పాలపర్తి పద్మజ, లంకిశెట్టి నీరజ, రమ్య, మరకాని సమత కీర్తి, అన్నం సుధారాణి, టౌన్ ప్రెసిడెంట్ శ్రీదేవి, పాపయమ్మ తదితర పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం .. కృష్ణా జిల్లాలో ఆపరేషన్ దండాయన అద్భుత ఫలితాలు

**మహిళలపై నేరాలు 58 శాతం తగ్గుముఖం**

**45 కేసుల్లో నిందితులకు కోర్టుల ద్వారా శిక్షలు**

**నేరగాళ్లపై కఠిన నిఘాకు 'లైంగిక నేరస్థుల నిఘా' (SOS) పత్రాలు**

**రాష్ట్రంలోనే కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ప్రథమ స్థానం**

మచిలీపట్నం/క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి

మహిళలు, బాలల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కృష్ణా జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆపరేషన్ దండాయన కార్యక్రమం జిల్లాలో విశేష ఫలితాలను ఇస్తోందని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) వి. విద్యాసాగర్ నాయుడు తెలిపారు. మహిళలపై నేరాల నియంత్రణలో రాష్ట్రంలోనే కృష్ణా జిల్లా పోలీస్ శాఖ మొదటి స్థానం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గణనీయంగా తగ్గిన నేరాల రేటుగత కాలంతో పోలిస్తే జిల్లాలో మహిళలు, బాలలపై నమోదయ్యే నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఎస్పీ వెల్లడించారు.గతంలో (15.09. 2024 నుండి 30.04.2025 వరకు): 633 కేసులు నమోదు కాగా..ప్రస్తుతం (15.09.2025 నుండి 30.04.2026 వరకు): ఆ సంఖ్య 400కు తగ్గింది.మొత్తంగా 233 కేసులు తగ్గి, జిల్లాలో మహిళలపై నేరాల రేటు 58 శాతం మేర తగ్గడం విశేషం. ఇది జిల్లా పోలీస్ శాఖ నిరంతర కృషికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.45 కేసుల్లో కఠిన శిక్షలుమహిళలు, బాలలపై జరిగిన నేరాలకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 45 కేసుల్లో నిందితులకు కోర్టుల ద్వారా శిక్షలు పడేలా పోలీస్ శాఖ సమర్థవంతంగా చర్యలు తీసుకుంది. ముఖ్యంగా అత్యాచారం, పోక్సో (బాలల లైంగిక దాడుల నిరోధక చట్టం) కేసుల్లో కఠిన శిక్షలు పడేలా ప్రత్యేక దృష్టి సారించారు. వాటిలో 6 ప్రధాన అత్యాచారం మరియు పోక్సో కేసుల్లో నిందితులకు కోర్టులు కఠిన శిక్షలు విధించాయి.కీలక తీర్పులుప్రస్తుత ఎస్పీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత కేవలం కొద్ది కాలంలోనే 17 కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నారు.పమిడిముక్కల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కేసులో (FIR నెం.39/2025) నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధించింది.గన్నవరం ఉప్పలూరు (UPS) పోలీస్ స్టేషన్ పరిధిలోని మరో కేసులో (FIR నెం.338/2024) నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడింది.లైంగిక నేరస్థులపై ప్రత్యేక నిఘా (SOS)ఇలాంటి ఘోర నేరాలకు పాల్పడిన నిందితులు భవిష్యత్తులో జైలు నుండి విడుదలైన తర్వాత కూడా సమాజానికి ముప్పు గా మారకుండా




ఉండేందుకు వారిపై లైంగిక నేరస్థుల నిఘా పత్రాలను తెరిచి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. కేవలం శిక్షపడిన వారిపైనే కాకుండా, మహిళలు, బాలలపై నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న అలవాటు పడిన నేరస్తులు, అనుమానితులపై కూడా ప్రత్యేక నిఘా ఉంచాలని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులను ఆదేశించారు.ఆధునిక సాంకేతికతతో పర్యవేక్షణ జిల్లాలోని ప్రతి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (SHO) తమ పరిధిలో ఉన్న ఇటువంటి వ్యక్తులను గుర్తించి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ నిఘా పత్రాల ద్వారాసామాజిక నిఘా (కమ్యూనిటీ వాచ్)డిజిటల్ పర్యవేక్షణభౌగోళిక గుర్తింపు (జియో ట్యాగింగ్)ముఖ గుర్తింపు సాంకేతికత (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్)వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరాలను ముందుగానే అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు.పరివర్తన సదస్సుతో మార్పుఅదేవిధంగా ప్రతి శనివారం పరివర్తన సదస్సు పేరుతో నిందితులకు మానసిక నిపుణుల (సైకాలజిస్టుల) ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నారు. మహిళలు, బాలలపై చేయి వేయాలని చూసినా లేదా వేధింపులకు గురిచేసినా ఎవరినీ వదిలిపెట్టబోమని, చట్టం ప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకుని శిక్షలు పడేలా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు స్పష్టం చేశారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# మిస్సింగ్ కేసుగా నమోదై సదరు కేసు ఘోర హత్యగా తేలింది

## వివాహిత హత్య కేసు మిస్టరీని ఛేదించిన ఏలూరు 3 టౌన్ పోలీసులు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ మిస్సింగ్ గా నమోదైన కేసు దర్యాప్తులో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. అప్పుగా ఇచ్చిన డబ్బుల వివాదం, వివాహేతర సంబంధంలో తలెత్తిన అనుమానాలతో ఒక మహిళను అత్యంత కిరాతకంగా చంపి, గుంత తవ్వి పూడ్చి పెట్టిన ఘోర ఉదంతాన్ని ఏలూరు పోలీసులు ఛేదించారు. ఈ దారుణ హత్యకు సంబంధించిన వివరాలను ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పాత్రికేయుల సమావేశంలో మీడియాకు వెల్లడించారు.

**కేసు వివరాలు నేపథ్యం**

ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని సౌరిపురం గ్రామానికి చెందిన మల్లవల్లి విశాలి 36 సం" అనే మహిళ గత నెల 18 వ తేదీన గుడివాడలోని బంధు వుల ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇల్లు వదిలి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె మొబైల్ ఫోన్ కూడా స్విచ్చాఫ్ రావడంతో, భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు త్రీ టౌన్ పోలీసులు మహిళ మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. త్రీ టౌన్ సీఐ వి. కోటేశ్వరరావు, ఎస్సై పి. రాంబాబుల బృందం మృతురాలి కదలికలపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అదే గ్రామానికి చెందిన దర్శన్ ఫ్రాన్సిస్ శౌరి 36 సం" అనే పాల వ్యాపారి తో ఆమె నిరంతరం మాట్లాడినట్లు గుర్తించారు. విచారణ సమయంలో ఫ్రాన్సిస్ కూడా గ్రామంలో కనిపించకపోవడంతో పోలీసులకు అనుమానం బలపడింది. సదరు ఫ్రాన్సిస్ మృతురాలి కుటుంబానికి రూ. 2,00,000 అప్పుగా వడ్డీకి ఇచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది. ఈ క్రమంలో వారిద్దరి మధ్య అనైతిక సంబంధం ఏర్పడింది. అయితే, విశాలి ఇతరులతో కూడా ఫోన్‌లో మాట్లాడుతుందనే అనుమానం పెంచుకున్న ఫ్రాన్సిస్, ఎలాగైనా ఆమెను వదిలించుకోవాలని హత్య చేయాలని పథకం వేశాడు. పథకం ప్రకారం పిలిపించి 18 న డబ్బులు ఇస్తానని నమ్మించి విశాలిని హనుమాన్ జంక్షన్ వద్దకు పిలిపించు కున్నాడు. అక్కడి నుండి




ఆమెను బైక్‌పై నూజివీడు మండల పరిధిలోని పల్లెర్ల మూడీ, పోలవరం కాలువ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, చున్నీతో గొంతు బిగించి ఊపిరాడ కుండా చేశాడు. ఆపై పెద్ద రాయితో ఛాతిపై బలంగా కొట్టి ప్రాణాలు తీసి శవాన్ని పొదల్లో పడేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వివరాల లభ్యమయ్యాయి. హత్య చేసిన 5 రోజుల తర్వాత మళ్లీ ఘటనా స్థలానికి వెళ్లి శవాన్ని లోతుగా గుంత తవ్వి పూడ్చి పెట్టాడు. ఆమె బట్టలు, వస్తువు లను కాల్చివేశాడు. పోలీసులు, కుటుంబ సభ్యులను తప్పుదోవ పట్టించడానికి.. ఆమె బతికే ఉందనే భ్రమ కల్పించడానికి వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ ఆమె ఫోన్ నుండి భర్తకు వాట్సాప్ చాటింగ్ చేయడం, కొన్నిసార్లు ఫోన్ ఎత్తి మాట్లాడకుండా ఉండటం లాంటి నాటకాలు ఆడాడు. చివరగా ఆమె ఫోన్‌ను పగలగొట్టి చెరువులో పడేశాడు.

నమ్మదగిన సమాచారంతో ఏలూరు త్రీ టౌన్ పోలీసులు, 28 తేదీన హౌసింగ్ బోర్డ్ కాలనీ సమీపంలో నిందితుడు ఫ్రాన్సిస్‌ను మోటార్ సైకిల్‌తో సహా అదుపు లోకి తీసుకుని విచారించగా నేరాన్ని పూర్తిగా అంగీకరించాడు. నిందితుడు చూపిన సమాధి ప్రదేశానికి పోలీసులు వెళ్లి, నూజివీడు తహసీల్దార్ సమక్షంలో విశాలి శవాన్ని బయటకు వెలికతీశారు. అక్కడే ఇన్వెస్ట్ పంచనామా నిర్వహించి, వైద్య బృందం సమక్షంలో పోస్టుమార్టం పూర్తి చేశారు. ఈ ఘోర ఉదంతం వెలుగులోకి రావడంతో ఈ కేసును కేవలం మిస్సింగ్ కేసు నుండి హత్య ఆధారాల నిర్మూలన సెక్షన్ల ప్రకారం హత్య కేసుగా మార్పు చేశారు. బంధువుల అదనపు స్టేట్‌మెంట్లను రికార్డు చేసి, నేర స్థలంలో సేకరించిన పక్కా సాక్ష్యాధారాల ఆధారంగా ముద్దాయిని అరెస్టు చేసి కోర్టు నందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు గా డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ వెల్లడించారు. సకాలంలో స్పందించి సాంకేతిక పరిజ్ఞానంతో కేసును ఛేదించిన త్రీ టౌన్ సీఐ వి. కోటేశ్వరరావు, ఎస్సై పి. రాంబాబు, సిబ్బందిని ఎస్పీ, డీఎస్పీ అభినందించారు.

## పాలకొల్లు లోని మంచినీటి చెరువులో నీటి నిల్వల పరిమాణం పరిశీలించిన మంత్రి నిమ్మల



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు లోని మంచినీటి చెరువులో నీటి నిల్వల పరిమాణం ను మరియు గట్టు వెంబడి జరుగుతున్న సుందరీకరణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించటం జరిగింది. అయన వెంట కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## యువతిని వేధించిన కేసులో ఏడాది జైలు శిక్ష

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామానికి చెందిన యువతిని వేధించిన కేసులో నిందితుడు కాకాని వెంకటేశ్వరరావుకు తిరువూరు జేఎఫ్‌సీఎం కోర్టు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.10 వేల నష్టపరిహారం విధించింది. 2021 నవంబర్ 29న కూరగాయల దుకాణంలో ఒంటరిగా ఉన్న యువతిని మద్యం మత్తులో వేధించి అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేయగా, అప్పటి చాట్రాయి పోలీసులు ఐపీసీ 354 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం కేసును కోర్టులో ప్రవేశపెట్టగా, ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాలు, నూజివీడు డీఎస్పీ, రూరల్ సీఐ పర్యవేక్షణలో చాట్రాయి ఎస్సై డి.రామకృష్ణ, కోర్టు కానిస్టేబుల్ నిరోషా సాక్షులను సమయానికి కోర్టులో హాజరు పరచి విచారణ పూర్తి చేశారు. సాక్ష్యాధారాలు, వాదనలు పరిశీలించిన కోర్టు నిందితుడిపై నేరం రుజువైందని తేల్చి శిక్ష విధించింది.

# జీవవాయు పరిశ్రమపై గ్రామస్తులకు అవగాహన

## స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారుల వివరణ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో ప్రతి పాదిత 20 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న సంపీడిత జీవవాయు పరిశ్రమకు సంబంధించి గ్రామ ప్రజల్లో నెలకొన్న సందేహాల నివృత్తి కోసం శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ అధినేత నితిన్ కృష్ణ, మండల రెవెన్యూ అధికారి పి.ఎన్.వి ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి భవాని, ఫ్యాక్టరీల విభాగం ఉప ప్రధాన పరిశీలకుడు కృష్ణమూర్తి, జిల్లా పరిశ్రమల శాఖ ప్రధాన అధికారి వెంకట్రావు, కాలుష్య నియంత్రణ మండలి అధికారి మూర్తి, పశుసంవర్ధక శాఖ అధికారి హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిశ్రమ వల్ల ఎటువంటి కాలుష్యం, వ్యర్థ జలాలు లేదా



చెత్తాచెదారాలు ఏర్పడవని స్పష్టం చేశారు. జీవవాయువు ద్వారా వంటగ్యాస్, విద్యుత్, గృహాల వెలుగుదీపాల అవసరాలను తక్కువ వ్యయంతో వినియోగించుకోవచ్చని తెలిపారు. పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 500 మందికి, పరోక్షంగా మరో 500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. జీవవాయు తయారీ అనంతరం మిగిలే పదార్థాలు సేంద్రీయ ఎరువులుగా రైతులకు ఉపయోగపడతాయని, సమీప ప్రాంత రైతులు తమ పొలాల్లో ఏనుగు గడ్డి సాగు చేసి పరిశ్రమకు విక్రయిస్తే



అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. తోటపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ తమ ప్రాంతంలో యువతకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయని, ఈ పరిశ్రమ ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు పశువుల మేతపై ఆందోళన వ్యక్తం చేయగా అధికారులు స్పందిస్తూ మొత్తం 600 ఎకరాల గట్టులో కేవలం 45 ఎకరాల్లో మాత్రమే పరిశ్రమ నిర్మాణం జరుగుతుందని, మిగిలిన ప్రాంతంలో పశువులు లేపుకోవడానికి ఎటువంటి ఇబ్బంది ఉండదని వివరించారు.

# ద్రాక్షారామంలో మన్ బాత్ పోస్టర్ విడుదల చేసిన బిజెపి శ్రేణులు

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం ద్రాక్షారామ పంచాయితీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి కృష్ణ ఆధ్వర్యంలో మన్ కీ బాత్ పోస్టర్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మన్ కీ బాత్ కన్వీనర్, కిసాన్ మోర్ఛ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి, మండల ఓ బి సి అధ్యక్షుడు ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకులు పాల్గొని మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ ప్రతి నెల ఆఖరి ఆదివారం ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న "మన్ కీ బాత్" కార్యక్రమం ప్రతీ ఒక్కరూ వీక్షించాలని కోరారు.




ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం దేశ ప్రజలతో నేరుగా సంభాషించడం, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక సాన్నిహిత్యాన్ని ఏర్పరచడం లక్ష్యంగా ప్రధాని పెట్టుకున్నారని తెలియజేశారు. "మన్ కీ బాత్" కార్యక్రమం 2014 అక్టోబర్ 3న ప్రారంభమైందని, ఇది ప్రతి నెల చివరి ఆదివారం ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ప్రసారం అవుతుందని, ఇందులో రాజకీయాల కంటే ఎక్కువగా సామాజిక సేవ, యువత ప్రేరణ, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్, మహిళా సాధికారత, రైతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా వంటి అంశాలపై చర్చ జరుగుతుందని స్థానికులకు బిజెపి శ్రేణులు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పూర్తికి కాల పరిమితిని నిర్దేశించండి

- ఆర్టీసీ ఆస్తుల సద్వినియోగంతో సంస్థ బలోపేతానికి ప్రణాళికలు
- ఐ అండ్ ఐ, ఆర్టీసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

రాష్ట్రంలోని పోర్టులు, ఎయిర్ పోర్టుల నిర్మాణాలను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇన్ఫ్రా ప్రాజెక్టుల పూర్తికి కాలపరిమితిని నిర్దేశించుకుని పని చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయల కల్పన, ఆర్టీసీపై ముఖ్యమంత్రి సమీక్షించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం పురోగతిపై సమావేశంలో చర్చించారు. మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టుల నిర్మాణాలపై



సీఎం సమీక్షించారు. అలాగే జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్షించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం ఎయిర్ పోర్టుల నిర్మాణం, భూ సేకరణ, నిధుల సమీకరణ, కేంద్రం నుంచి అనుమతులు వంటి అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈవీ బస్సుల కొనుగోళ్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి ప్రారంభోత్సవాల తేదీని ప్రకటించేశాం. రాష్ట్రంలో పెట్టే పెద్దపెద్ద పరిశ్రమలను కూడా 18 నెలల్లో గ్రౌండ్ చేసి ఉత్పత్తి మొదలు పెట్టాలని చెబుతున్నాం. ఇదే తరహాలో ఇన్ఫ్రా ప్రాజెక్టులనూ పూర్తి చేయాలి. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. అనుమతులు, సాంకేతిక అంశాలు, టెండర్ ప్రక్రియ, నిర్మాణాలన్నింటికీ టైమ్ బౌండ్ పెట్టుకని పని చేయాలి. దశాబ్దాల తరబడి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా... జాప్యం చేస్తూ ఉండడం సరైన విధానం కాదు. ఇక ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణపైనా ప్రధానంగా ఫోకస్ పెట్టాలి. ఆర్టీసీ ఆస్తులను సద్వినియోగం చేసుకుని.. ఆ సంస్థను మరింత బలోపేతం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రోడ్లన్నీ మురుగుమయమే.. పట్టించుకోని అధికారులు

## తొండూరు మండల కేంద్రంలో మురుగు కష్టాలకు ఎప్పుడు విముక్తి..?

ప్రజాభూమి ప్రతినిధి-తొండూరు

తొండూరు మండల కేంద్రంలో మురుగు నీటి సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ప్రధాన వీధులు, కాలనీల్లో డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలకు నరకయాతన కలిగిస్తోంది. ఎక్కడ చూసినా మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలన్నా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు పూడిపోవడం, మురుగు నీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. పాదచారులు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు మురుగు నీటిలో నడవాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో మురుగు నీరు కనిపించక ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. మురుగు నీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగాయి. దీంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది జ్వరాలతో బాధపడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపలేదని ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించి, మురుగు నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచి ప్రజలను ఈ సమస్య నుంచి గట్టెక్కించాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు. పీవీఎల్ తొండూరు మండల కేంద్రంలోని వీధుల్లో రోడ్లపై నిలిచిపోయిన మురుగు నీరు.

## ఊబలంక పీహెచ్‌సీలో హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమం పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం మండలం ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం 14 సంవత్సరాల బాలికలకు అందజేస్తున్న హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని స్టేట్ యు డబల్యు ఐ ఎన్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ శృతి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను సమీక్షించడంతో పాటు వాక్సిన్ రూమ్‌లో ఉన్న ఐఎల్‌ఆర్ (ఐస్ లైండ్ రిఫ్రిజిరేటర్) పనితీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శృతి మాట్లాడుతూ, 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించవచ్చని తెలిపారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని, ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ షేక్ హసీనా, డాక్టర్ కె. శ్రీకాంత్, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతి నక్షత్రం సందర్భంగా విశేష పూజలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం అధిక జ్యేష్ఠ మాసం స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ శోభనాచల గట్టుపై వెలసియున్న స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి వారికి, అలాగే ఎగువ సన్నిధిలోని స్వయంభు శ్రీ వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వారికి పంచామృత ఫలరసాభిషేకాలు, చందనోత్సవం, స్నపనాలంకరణ, పుష్పా ర్చన, సహస్రనామార్చనలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వరాహ పుష్కరిణి సమీపంలోని స్వయంభు కనకదుర్గమ్మ వారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు, కుంకుమార్చన, సహస్ర నామార్చనలు అనంతరం ఆలయ అర్చకులచే భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## మెయిన్ బజార్‌లో వన్‌టౌన్ పోలీసుల ఫుట్ పెట్రోలింగ్.

రోడ్డు ఆక్రమణలపై కఠిన హెచ్చరికలు.

ట్రాఫిక్ సుగమానికి చర్యలు.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన మెయిన్ బజార్‌లో వన్‌టౌన్ పోలీసులు విస్తృత ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యల నివారణ, పాదచారుల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు.

**వ్యాపారస్తులకు అవగాహన**

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, డీఎస్పీ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ, ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో కలిసి మెయిన్ బజార్‌లో కాలినడక గస్తీ నిర్వహించారు. రోడ్డుపైకి సామాగ్రి, బోర్డులు విస్తరించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న దుకాణదారులకు పోలీసులు అవగాహన కల్పించారు.

**ఆక్రమణలు తొలగించకపోతే జరిమానాలు**

దుకాణాల పరిమితుల్లోనే వ్యాపార సామాగ్రిని ఉంచాలని, రోడ్లను ఆక్రమిస్తే సామాగ్రి జప్తుతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ హెచ్చరించారు.

**పోలీసుల చర్యలకు ప్రజల హర్షం**

పోలీసుల సూచనలతో వ్యాపారస్తులు వెంటనే రోడ్డుపై ఉన్న సామాగ్రిని తొలగించారు. దీంతో ట్రాఫిక్ సాఫీగా మారడంతో ప్రజలు, వాహనదారులు వన్‌టౌన్ పోలీసుల చర్యలను అభినందించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వన్‌టౌన్ పోలీసులు స్పష్టం చేశారు.

## సాగు నీరు విడుదలకు తూర్పు డెల్టా ప్రాజెక్టు చైర్మన్ మొరాలశెట్టి ఆహ్వానం.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

ఖరీఫ్ పంటకి గోదావరి తూర్పు డెల్టా పరిధిలో ఉన్న 3 జిల్లాలకు సాగునీరు విడుదల చేసే సందర్భంగా కార్యక్రమాకి రావాలని గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు చైర్మన్ మొరాలశెట్టి సునీల్ కుమార్ ఆహ్వానించారు. ఈమేరకు కాజులూరు మండలం కోలంక గ్రామంలో చైర్మన్ మొరాలశెట్టి సునీల్ కుమార్ విచ్చేసి పలువురుకి ఆహ్వాన పత్రికలు అందజేశారు. మే 31, ఆదివారం ఉదయం 10.30 గంటకు సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ దగ్గర గల దవిలే శ్వరం గ్రామంలో జరుగనున్న ఈకార్యక్రమాని అందరూ రావాలి అని ఆయన ఆహ్వానం పలికి నట్లు కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండా వెంకన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహా నాయుడు, డి సి లకాని కృష్ణ చైతన్య, జనసైనికులు శిరిగినీడి చంద్రబాబు నాయుడు, బొండా ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవకు టిడిపి పునరంకితం!

– తెలుగుదేశం పార్టీ,శ్రీకాళహస్తి నియోజకవర్గం



ప్రజాభూమి ప్రతినిధి–శ్రీకాళహస్తి టౌన్

పేదల ఆకలి తీర్చడమే ప్రధాన ధ్యేయంగా సేవ చేయాలన్న రాజకీయం అనే సూత్రం ఆధారంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతుల మీదుగా పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ ప్రతీ మహానాడు నుండి నూతనోత్తేజంతో పేదల సేవకు పునరంకితం అవుతోందని తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు కొనియాడారు.అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో నెల్లూరులో జరగాల్సిన మహానాడు 2026ను అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చుకొని ఘనంగా నిర్వహించుకున్న ఘనత తెలుగుదేశం పార్టీకే సాధ్యమైందని తెలిపారు.తెలుగుదేశం పార్టీ అనేది ఒక రాజకీయ పాఠశాల అని, దాని గురువు చంద్రబాబు సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకొని ముందుకు వెళ్ళడం ప్రతీ కార్యకర్తకు నేర్పారని,ఆ నేర్పును ఇంటర్నేషనల్ క్రైసిస్‌లో కూడా ఎవరూ ఊహించని విధంగా నేడు హైబ్రిడ్ మహానాడును ఒక అవకాశంగా తీసుకుని విజయవంతం చేసుకోవడం గర్వంగా ఉందని కొనియాడారు.గతంలో మాదిరి ఒక ఎంపిక చేసిన నిర్దిష్ట ప్రదేశంలో జరిగే మహానాడుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర ప్రాంతాలకు టీడీపీ కుటుంబసభ్యులు కూడా లక్షలాదిగా తరలివచ్చేవారు. తెలుగుదేశం– నా బాధ్యత అంటూ ఇప్పుడు ప్రతీ పల్లె, ప్రతీ ఇల్లూ మహానాడుకు వేదికైంది. పసుపు జెండాలతో రెపరెపలాడింది. కార్యకర్తలే అధినేతలై, నేతలే మార్గదర్శులై రాష్ట్ర వ్యాప్తంగా 1875 క్లస్టర్ల బాధ్యతలను తామే తీసుకుని మహానాడు 2026ను కనివినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతీ ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడికి ప్రత్యేకంగా అభినందిస్తూ, సహకరించిన వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.స్త్రీ శక్తి థీమ్‌కు అసలైన అర్థం చెప్పేలా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన తీర్మానానికి అందరి ఆమోదం లభించడం, దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడం ఈ మహానాడు సాధించిన మరో గొప్ప విజయం. కార్యకర్తలే అధినేత నినాదాన్ని జాతీయ అధినేత అమలు చేసిన ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు గంగనపల్లి రమేష్, సులేమాన్,కృష్ణమూర్తి,మురళీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే టిడిపి ధ్యేయం.

–టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్.


ప్రజా భూమి ప్రతినిధి–తిరుపతి



తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాల నుండి ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున మహానాడు నిర్వహిస్తున్నామని, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. కరోనా విపత్తు సమయంలో కూడా మహానాడు ను జూమ్ యాప్ ద్వారా నిర్వహించామ న్నారు. ప్రస్తుతం యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇందున పొదుపు చేయాలని ఉద్దేశంతో, 1875 కస్టర్ల కు సంబంధించి వాళ్ల వాళ్ల ముఖ్య నాయకులతో 27 28 తేదీలలో మహానాడు ను ఆన్లైన్ ద్వారా, ఆఫ్లైన్ ద్వారా, ఘనంగా నిర్వహించామని, భారీ ఎత్తున సక్సెస్ అయిందని తెలిపారు. మహానాడు ఎప్పుడు నిర్వహించిన ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, వారి కోరిక అనుగుణంగా తీర్మానాలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఈ మహా నాడు నూతనంగా టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో జరగడం ప్రాధాన్యతను సంతరించుకున్నదని పేర్కొన్నారు. 17 లక్షల పైన కార్యకర్తలు నాయకులు కస్టర్ల సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. గతంలో ఎన్టీఆర్ మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారని, ఆస్తిలో సమాన హక్కును కల్పించాలని, ఇప్పుడు నారా లోకేష్ పార్లమెంటు,అసెంబ్లీ, స్థానాలకు మహిళలకు భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టిడిపి 33% మహిళా రిజర్వేషన్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నదని మహానాడు వేదికగా తీర్మానం చేయడం జరిగిం దన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వ్యవస్థలను నాశనం చేశారని, నీ వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా లూటీ చేసి, దోపిడీ రాజ్యంలో వాళ్ళ జేబులు నింపుకున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారని అన్నారు. కోటమీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ బిల్లులు పెంచబోమని చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామని మహా వేదికగా మా నాయకులు చెప్పారన్నారు. బీసీ నాయకుల అందరితో సమావేశమై, చర్చించి, ఆదరణ త్రీ కింద అందరికీ పథకాలు అందేలా చేస్తామని తెలిపారు. సభ్యత్వం ఉన్న టిడిపి కార్యకర్తలు ప్రమాద వశాత్తు మరణిస్తే వారి కోసం 160 కోట్ల ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని మహానాడు సందర్భంగా తెలిపారు అన్నారు. ఆంధ్రప్రదేశ్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 నెలలలో సాధించామన్నారు. 23 లక్షల ఉద్యోగాల రోకల్పన చేసి, ప్రతి సంవత్సరం జనవరి నెలలో డీఎస్సీ ని నిర్వహిస్తున్నామని టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తెలిపారు అన్నారు. రాజారెడ్డి కుటుంబ పాలనలో ఎవరైతే నష్టపోయిన బాధితులు వాళ్ల బాధలు చెప్పుకుం టున్నారని, వాళ్లు చేసినా అరాచకాలు ప్రజలకు తెలియజేస్తున్నారని చెప్పారు. ప్రజల సంక్షేమ అనుగుణంగానే పథకాలు రూపొందుతున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్, ఈ నాయకులు కృషి చేస్తున్నారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రపంచ ఋతు పరిశుభ్రత దినోత్సవంపై మహిళలకు అవగాహన


ప్రజా భూమి ప్రతినిధి–రేణిగుంట



రేణిగుంట మండలంలోని వేణుగోపాలపురంలో శుక్రవారం ప్రపంచ ఋతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మహిళలు, యుక్తవయస్సు బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు ఆరోగ్య సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఋతుచక్ర సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, శానిటరీ ప్యాడ్లు సకాలంలో మార్చడం, ఇన్ఫెక్షన్ల నివారణ, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మహిళలు అపోహలు విడిచిపెట్టి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం లోహిత, ఆశా కార్యకర్తలు లక్ష్మీప్రసన్న, శశిరేఖతో పాటు మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల అడ్డుకట్టకు "ఏపీ సైబర్ గార్డ్"

- 6 పిల్లర్స్ రెస్పాన్స్ టీమ్స్‌తో నేరాలకు అడ్డుకట్ట
- ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి...సైబర్ పెట్రోలింగ్ జరగాలి
- సైబర్ మోసాలపై ఫిర్యాదు అందిన మరుక్షణమే వార్ రూంలో జీరో ఎఫ్ఐఆర్
- ఏపీలో సైబర్ నేరానికి పాల్పడితే... తప్పించుకోలేమనే భయం క్రిమినల్స్‌కు కలగాలి
- ప్రజలు నష్టపోకుండా బ్యాంకులు సహకరించాలి
- సైబర్ నేరాల అడ్డుకట్టకు పోలీసు శాఖ కార్యాచరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

రాష్ట్రంలో సైబర్ నేరాల అడ్డుకట్టకు జీరో ఎఫ్ఐఆర్ విధానం అమల్లోకి తేవాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బాధితులు సైబర్ వార్ రూమ్‌కు ఫోన్ చేసిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా బ్యాంకులను అప్రమత్తం చేసి గోల్డెన్ అవర్ టైంను వినియోగించుకుని అకౌంట్ల నుంచి డబ్బులు బదిలీ కాకుండా చూడాలని సూచించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు బ్యాంకులూ సహరించాలన్నారు. సైబర్ నేరాలపై అన్ని వర్గాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలని, అవగాహనా కార్యక్రమాలు పెంచాలని సీఎం సూచించారు. పోలీస్ పెట్రోలింగ్ తరహాలోనే సైబర్ పెట్రోలింగ్ జరగాలని, ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా చూడాలని సీఎం సూచించారు. నేరం జరిగిన తరువాత ఫిర్యాదు రావడం, పోలీసులు విచారణ జరపడం కంటే...అసలు నేరమే జరిగే అవకాశం లేకుండా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. రిటైర్డ్ ఉద్యోగులను టార్గెట్ గా చేసుకుని జరుగుతున్న నేరాల పట్ల వారికి అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు తీసుకుంటున్న చర్యలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. 6 పిల్లర్ రెస్పాన్స్ టీమ్స్‌తో వివిధ రకాల సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు తాము సిద్ధం చేస్తున్న ప్రణాళికలను ముఖ్యమంత్రికి డీజీపీ వివరించారు.

**28 జిల్లాల్లో సైబర్ యూనిట్లు... 4 రీజనల్ హబ్‌లు : డీజీపీ**

ప్రజెంటేషన్‌పై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ..."సైబర్ నేరాలను అరికట్టేందుకు సిక్స్ పిల్లర్ వ్యవస్థలతో ఏపీ సైబర్ గార్డ్ అనే సమగ్ర సైబర్ భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. 6 పిల్లర్ సైబర్ భద్రతా వ్యవస్థలో సైబర్ వార్ రూం, 1930 కాల్ సెంటర్ డాష్ బోర్డ్, టెక్నాలజీఏఐ, కెపాసిటీ బిల్డింగ్, 3–టైర్ ఆర్కిటెక్చర్, ప్రజా చైతన్యం వంటి కార్యక్రమాలు చేపడతాం. 6 పిల్లర్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఒక సైబర్ వార్ రూంను ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం మంగళగిరిలోని 'ప్రభల టెక్ పార్క్'లో ఇప్పటికే భవనాన్ని ఎంపిక చేశాం. ఈ సైబర్ వార్ రూంలో ఎమర్జెన్సీ రెస్పాన్స్, సైబర్ థ్రెట్ ఇంటలిజెన్స్ అండ్ ఎనలటిక్స్, సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్స్, సైబర్ ట్రైనింగ్ అండ్ అవేర్నెస్ రీసెర్చ్, లీగల్, పాలసీ అండ్ కంప్లైంట్స్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ వంటి మొత్తం 11 విభాగాలు పనిచేస్తాయి. రానున్న 30 రోజుల్లో ఆధునిక సదుపాయాలతో ఈ వార్ రూం అందుబాటులోకి వస్తుంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న 1930 హెల్ప్ లైన్ కాల్ సెంటర్‌ను మరింత బలోపేతం చేస్తాం. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ (ఛీజ్రా), 1930 హెల్ప్‌లైన్‌తో సమగ్ర డ్యాష్‌బోర్డ్ తీసుకువస్తున్నాం. ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో బ్యాంకును సంప్రదించి నిందితుని అకౌంట్లో డబ్బులు ఫ్రీజ్ చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. సైబర్ నేరాలపై టెక్నాలజీ ఢ ఏఐ ఉపయోగించుకునేందుకు ఆర్బీఐ, ప్రముఖ బ్యాంకులతో కలిసి వీబశ్రీవఎబత్‌వతీ.ూా× అమలు దిశగా చర్యలు తీసుకువస్తున్నాం. కెపాసిటీ బిల్డింగ్‌లో భాగంగా ఏడాది కాలంలో 500 మంది పోలీసు అధికారులకు సైబర్ క్రైంపై ట్రైనింగ్ ఇస్తాం. 3 టైర్ ఆర్కిటెక్చర్ ద్వారా 28 జిల్లాల్లో సైబర్ యూనిట్లతో పాటు 4 చోట్ల రీజనల్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. వీటితో పాటు ప్రజలు సైబర్ క్రైం బారిన పడకుండా పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఏడాదిలో 3 వేల కార్యక్రమాలు వివిధ స్థాయిల్లో, వివిధ రూపాల్లో చేపడతాం. ఏపీ సీఐడీ, ఏపీటీఎస్ బృందం న్యూఢిల్లీలోని ఇండియన్ సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వ్యవస్థలను అధ్యయనం చేసింది. అక్కడ అవలంభిస్తున్న పాలసీల ఆధారంగా రాష్ట్ర రూపకల్పన చేపడుతున్నాం. టాప్ బ్యాంక్‌ల నోడల్ అధికారుల నియామకం, 30 నిమిషాల ఎస్–ఎల్‌ఏ కోసం బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుంటాం. సీసీఎస్ పోలీస్ స్టేషన్లను ప్రత్యేక దర్యాప్తు యూనిట్లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాము. ఈ విధంగా అన్ని చర్యలను తీసుకుని సైబర్ మోసాలకు, నేరాలకు అడ్డుకట్ట వేస్తాం" అని ముఖ్యమంత్రికి డీజీపీ వివరించారు.

**డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్లు అరెస్టవ్వాలి : సీఎం**

అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...."రాష్ట్రాన్ని సైబర్ నేరాల రహిత రాష్ట్రంగా మార్చాలి. దీని కోసం అన్ని బ్యాంకర్లు, పోలీసు విభాగం, ఏపీటీఎస్, ఆర్థిక శాఖలు సమన్వయంతో పనిచేయాలి. నేరస్తులు కొత్త కొత్త పద్దతుల్లో నేరాలకు పాల్పడుతున్నందున దానికి అనుగుణంగా పోలీసుల కౌంటర్ ప్లాన్ ఉండాలి. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు విషయంలో విద్యావంతులు సైతం మోసపోతున్నారని... డిజిటల్ అరెస్టు లేదనే విషయాన్ని ప్రజల్లో నాటకుపోయేలా చేయాలి. డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్లు అరెస్టై తీరాలి. ఆ తరహాలో కఠిన చర్యలు ఉండాలి. ఏళ్ల తరబడి కష్టపడి ప్రజలు దాచుకున్న సొమ్ములను సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టుల పేరుతో దోచుకుంటున్నారు. దీని వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తోంది. ఏపీ సైబర్ నేరాల నియంత్రణకు తీసుకునే చర్యలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలి. సైబర్ నేరగాళ్ల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలి. ఏపీ ప్రజలను మోసం చేస్తే....తప్పించుకోలేం అనే హెచ్చరిక క్రిమినల్స్‌కు చేరాలి. ఆ స్థాయిలో భయం కల్పించేలా పోలీసు దర్యాప్తు, యాక్షన్ ఉండాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో జరిగిన సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ, స్పెషల్ సెక్రటరీ విజయ్ కుమార్ పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమరావతిలో ఇప్పటివరకూ 114 సంస్థలకు భూములు కేటాయింపు

- రాజధాని నిర్మాణ పనులకు డీజిల్ కొరత లేదు
- అమరావతి నిర్మాణానికి ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకెళ్తన్నాం
- అమరావతిలో భూముల కోసం ముంబైకి చెందిన కొంతమంది సినీ పరిశ్రమ వాళ్లు వచ్చారు
- భూములు కేటాయించాలంటే ఫైనాన్సియల్ షీట్,బ్యాలెన్స్ షీట్ అడుగుతున్నాం
- మంత్రి నారాయణ

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

అమరావతిలో ఇప్పటివరకూ మొత్తం 114 సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు..వీటిలో చాలా సంస్థలు తమ నిర్మాణాలను ప్రారంభించాయని చెప్పారు..రాజధానిలో భూముల కేటాయింపునకు సంబంధించిన మంత్ర వర్గ ఉపసంఘం ఆన్ లైన్ లో సమావేశమైంది.ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్,టీజీ భరత్,కందుల దుర్గేశ్,కొల్లు రవీంద్ర,సంధ్యా రాణి తో పాటు సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు హాజరయ్యారు. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి నారాయణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు.అమరావతిలో ఇప్పటివరకూ 114 సంస్థలకు 1269 ఎకరాలు కేటాయించాం.వీటిలో 70 ప్రభుత్వ సంస్థలు,44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయి.భూములు కేటాయించిన వాటిలో

బ్యాంకులు 16,ఉద్యోగుల ఇళ్ల కోసం 8 బ్యాంకులకు,విద్యాసంస్థలు 22,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు 13,కేంద్రప్రభుత్వ సంస్థలు 17,వైద్య సంస్థలు 7,హోటల్స్ 14,క్రీడా సంస్థలు 2,ఇతర సంస్థలు 5 ఉన్నాయి.ఇక నిర్మాణాల దశను చూస్తే 20 సంస్థలు నిర్మాణం కొనసాగుతుండగా,9 సంస్థలు నిర్మాణం పూర్తయ్యాయి. 18 సంస్థలు నగదు చెల్లించే దశలో,25 సంస్థలు అగ్రిమెంట్ దశలో,మరో 38 సంస్థలు డిజైన్ల దశలో ఉన్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.భూములు కేటాయించిన 114 సంస్థల్లో 3 సంస్థలు వేర్వేరు కారణాలతో రద్దు చేసుకున్నాయి.వీటిలో జీఆర్టీ హోటల్స్,స్పెండర్,(ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్) సంస్థలున్నాయి. ఐఆర్సీటీసీ కొత్తగా ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదని తీసుకున్న పాలసీ నిర్ణయంలో భాగంగా కేటాయింపును రద్దు చేసుకున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.ఇక భూముల కేటాయింపు కోసం 16 సంస్థలు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు..ఆయా సంస్థలకు కేటాయింపులపై ఆసక్తి వ్యక్తీకరణ లేదా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ ద్వారా ముందుకు వెళ్తామన్నారు.శుక్రవారం జరిగిన సబ్ కమిటీ సమావేశంలో జీవీ ఎస్టేట్స్ హెటల్స్ కు గతంలో కేటాయించిన స్థలానికి బదులు వేరే ప్రాంతంలో కేటాయించామని,హైదరాబాద్ ఎడ్యుకేషనల్ అకాడమీకి బ్రాండ్ మార్పునకు ఆమోదం తెలిపినట్లు మంత్రి చెప్పారు..,ఏపీ పబ్లిక్ లైబ్రరీస్,తెలుగు కల్చరల్ సెంటర్,సబ్సిడరీ ఇంటిలిజెన్స్ బ్యూరో సంస్థలకు గతంలో కేటాయించిన విస్తీర్ణంలో మార్పులు చేయడంతో పాటు స్థలం కూడా మార్పు చేసినట్లు మంత్రి చెప్పారు..

**డీజిల్ ఎఫెక్ట్ రాజధానిపై లేదు..**

ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులతో రాజధాని నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది లేదని మంత్రి నారాయణ స్పష్టం చేసారు..రాజధాని పనుల్లో ఉపయోగిస్తున్న మెషినరీకి డీజిల్ కొరత లేకుండా ఆయా కాంట్రాక్ట్ సంస్థలు చర్యలు తీసుకున్నాయని మంత్రి చెప్పారు.

**అమరావతి నిర్మాణాలకు ఆటంకం లేదు**

దేశంలో భారీ నిర్మాణాలకు కొంత విరామం ఇవ్వాలని మంత్రి నారాయణ అందరికీ సూచించారు..అయితే అమరావతి రాజధాని కాబట్టి కొనసాగిస్తున్నామన్నారు.ఇప్పటికే ఇక్కడ నిర్మాణాల్లో కొన్ని చాలా వరకూ పూర్తి కాగా....మరికొన్ని మధ్యలో ఉన్నాయన్నారు..రాజధాని కోసం 29 వేల మంది రైతులు ఎంతో ఆశతో ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చారని,గత ఐదేళ్లలో అమరావతి ఆగిపోయిందని,ప్రస్తుతం ఎంతో వేగంతో నిర్మాణం కొనసాగుతుందన్నారు..

**అమరావతిలో భూముల కోసం ముంబై సినీ ప్రముఖులు వినతి**

అమరావతిలో తమకు భూకేటాయింపులు చేయాలని ముంబై నుంచి సంజయ్ దత్ లాంటి వారు కోరారని మంత్రి చెప్పారు. అయితే ఎవరికి భూములు కేటాయించాలన్నా ముందుగా డీపీఆర్ తో పాటు వారి ఆర్థిక పరిస్థితి అనగా బ్యాలెన్స్ షీట్,ఫైనాన్సియల్ షీట్ చూసిన తర్వాత నిర్ణయం తీసుకుంటున్నామన్నారు..ఒకసారి భూకేటాయింపులు చేసిన తర్వాత ఆర్థిక ఇబ్బందులతో నిలిపివేస్తే ఇబ్బందులు వస్తాయని మంత్రి చెప్పారు.

# నున్నలో పేద విద్యార్థుల కోసం ఆశాదీపం

- భారీ హాస్టల్ భవన నిర్మాణానికి ముమ్మర సన్నాహాలు
- అనుమతుల కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేస్తా
- ఎంపీ సానా సతీష్ బాబు హామీ
- పేద విద్యార్థుల కష్టాలను గమనించాం.. నాణ్యమైన వసతి కల్పనలో వెనక్కి తగ్గేదే లేదు:
- మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ
- విద్యార్థుల వసతి సమస్యలకు చెక్: రాయల్ సర్వీస్ ట్రస్ట్ సేవలపై వెల్లువెత్తిన ప్రశంసలు



ప్రజా భూమి ప్రతినిధి – అమరావతి

గ్రామీణ ప్రాంతాల నుంచి విజయవాడ వంటి నగరా లకు ఉన్నత చదువుల కోసం వచ్చే పేద, మధ్య తరగతి విద్యార్థుల వసతి సమస్యలను తీర్చేందుకు 'రాయల్ సర్వీస్ ట్రస్ట్' ఒక బృహత్తర ప్రాజెక్టును చేపట్టింది. ఎన్టీఆర్ జిల్లా నున్న గ్రామ పరిధిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్రతిష్టాత్మక హాస్టల్ భవనాన్ని నిర్మించేందుకు ఈ ట్రస్ట్ నడుం బిగించింది. ఈ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ, ట్రస్ట్ ప్రతినిధులు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కీలక ప్రతిపాదన వెనుక మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ మార్గదర్శకత్వం ఎంతో ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ, "చదువుకోవాలనే తపన ఉన్నా, వసతి లేక ఎంతోమంది ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. వారిని ప్రోత్సహించడం కోసం అన్ని రకాల భద్రతా ప్రమా ణాలతో కూడిన వసతిని కల్పిస్తూ ఈ హాస్టల్‌ను నిర్మిస్తున్నాం. ప్రభుత్వం నుంచి వచ్చే అనుమతులు సకాలంలో అందేలా ఎంపీకి విన్నవించాము.ట్రస్ట్ ప్రతినిధుల విన్నపాన్ని సానుకూలంగా పరిశీలించిన ఎంపీ సానా సతీష్ బాబు, విద్యా రంగంలో ట్రస్ట్ చేస్తున్న ఈ కృషిని అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎప్పుడూ ముందుం టుందని, హాస్టల్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత శాఖలకు సిఫార్సు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల



కోసం ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాన్ని చేపట్టిన రాయల్ సర్వీస్ ట్రస్ట్ సభ్యులను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, "గ్రామీణ విద్యార్థులకు కేవలం వసతి మాత్రమే కాకుండా, నాణ్యమైన భోజనం, చదువుకోవడానికి ప్రశాంతమైన వాతావరణం, భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించాం. దీనివల్ల వందలాది మంది పేద విద్యార్థులకు భరోసా కలుగుతుంది," అని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెటేటి పుల్లయ్య, సీతాళం రాంబాబు, పెడన మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు. త్వరలోనే ఈ హాస్టల్ నిర్మాణం కార్యరూపం దాల్చి, విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. రాయల్ సర్వీస్ ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లాలో విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి విశేష ఆదరణ పొందుతోంది. విద్యాభివృద్ధికి ఈ హాస్టల్ ఒక ఆశాదీపంగా మారుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.